www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609

శుక్రవారం

# వెలుతురు

రంగారెడ్డి। 2, ఫిబ్రవరి 2024

తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 254, పేజీలు: 12, వెల: రూ.5/-



## నిరాశజనకంగా మోడీ బడ్జెట్

### విపక్షాల విమర్శల తూటాలు

### ఉద్యోగాల కల్పన, ద్రవ్యోల్బణంపై రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(వెలుతురు): మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశాజనకంగా ఉందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మోదీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. వారి 'మిత్ర కాల్'బడ్జెట్లో ఉద్యోగాలను సృష్టించే ఆలోచన లేదని,

మిగతా.. 2లో





## ప్రజల సంక్షేమమే

# బడ్జెట్ లక్ష్యం

## 2024-25

## మధ్యంతర బడ్జెట్ అంచనా రూ.47.66 లక్షల కోట్లు

రుణాలు మినహా రాబడి : రూ.30.80 లక్షల కోట్లు

రెవెన్యూ రాబడి : 26.02 లక్షల కోట్లు

ప్రణాళిక వ్యయం : రూ.11.11 లక్షల కోట్లు

అప్పులు : రూ.11.75 లక్షల కోట్లు

మార్కెట్ నుంచి నిధుల సమీకరణ : రూ. 14.13 లక్షల కోట్లు

సవరించిన రెవెన్యూ వ్యయం : రూ. 44.90 లక్షల కోట్లు

భారత దేశ అభివృద్ధికి రాబోయే ఐదేళ్ల కాలం స్వర్ణయుగం కానుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. గడిచిన పదేళ్ల ఎన్డీయే పాలనలో దేశంలో పేదరిక నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేశామన్నారు. తమ సర్కారు కృషితో పదేళ్లలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కలిగిందని చెప్పారు. పేదరిక నిర్మూలనకు రాబోయే రోజుల్లోనూ కృషి చేస్తామని, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామని చెప్పారు. వారి సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం సాయం చేస్తుందని వివరించారు. స్వయం సహాయక బృందాల ద్వారా కోటి మంది మహిళలు లక్షాధికారులు అయ్యారని తెలిపారు. ప్రస్తుతం లక్ పతీ దీదీ టార్గెట్ ను రెండు కోట్ల నుంచి మూడు కోట్లకు పెంచుతున్నట్లు మంత్రి నిర్మల చెప్పారు. పరిశోధన, సృజనాత్మకతకు రూ.లక్ష కోట్ల నిధిని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. గురువారం మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు.

### వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి

### 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

### దేశ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసే సత్తా

### వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం

### పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం

### 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్‌తో లబ్ది

### పీఎం స్వానిధి ద్వారా 78 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు

### జన్ ధన్ ఖాతాలకు రూ.34 లక్షల కోట్లు బదిలీ

### ఏటా 11.8 కోట్ల రైతులకు కిసాన్ సమ్మాన్ యోజన

### యధాతథంగా పన్నుల చెల్లింపు విధానం

### లోక్‌సభలో మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1 (వెలుతురు): వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా ఆర్థిక విధానాలు ఉండబోతున్నాయని తెలిపారు. భారత్‌కు మాత్రమే ప్రత్యేకమైన 'డెమొక్రసీ, డెమొగ్రఫీ, డైవర్సిటీ' త్రయానికి దేశ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసే సత్తా ఉందన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. గతంలో సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేది. కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించింది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం. గురువారం లోక్‌సభలో తాత్కాలిక బడ్జెట్ 2024ను ప్రవేశపెడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. 'గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయి. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తున్నాయి. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నాం. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారు. రైతులకు కనీస మద్దతు ధరను

మిగతా.. 2లో




## ఇది వృద్ధిరేటు ఆధారిత బడ్జెట్

- నిర్మలమ్మకు ప్రధాని మోడీ కితాబు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(వెలుతురు): కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌కు సమర్పించిన మధ్యంతర బడ్జెట్ 2024-25పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఇది సమగ్రమైనదని, వినూత్నమైనదని వ్యాఖ్యానించారు. అభివృద్ధి కొనసాగుతుందనే విశ్వాసాన్ని కల్పిస్తోందని అన్నారు. వికసిత్ భారతానికి 4 స్తంభాలైన యువత, పేదలు, మహిళలు, రైతులను ఈ మధ్యంతర బ్జడెట్ శక్తివంతం

మిగతా.. 2లో



## పర్యాటకంగా లక్షద్వీప్ అభివృద్ధి

- ఆధ్యాత్మిక టూరిజాన్ని ప్రోత్సహిస్తాం
- టూరిజం ప్రోత్సాహానికి వడ్డీలేని రుణాలు
- బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ వెల్లడి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(వెలుతురు): దేశంలో టూరిజాన్ని ప్రమోట్ చేసేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టిందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పార్లమెంట్‌లో గురువారం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ 2024-25పై మంత్రి ప్రసంగించారు. దేశంలో ఆధ్యాత్మిక టూరిజాన్ని

మిగతా.. 2లో



## వృద్ధిని పెంచడానికి ఆర్థిక సంస్కరణలు అమలు


- రక్షణశాఖకు రూ.6.2లక్షల కోట్లు
- రైల్వే శాఖకు రూ.2.55లక్షల కోట్లు
- హోంశాఖకు రూ.2.03లక్షల కోట్లు
- వ్యవసాయం, రైతుల సంక్షేమానికి రూ.1.27లక్షల కోట్లు
- గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.1.77లక్షల కోట్లు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(వెలుతురు): భారతదేశ వృద్ధిని పెంచడానికి ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా

మిగతా.. 2లో

## ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణస్వీకారం

- ప్రమాణం చేయించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- హాజరైన శ్రీధర్ బాబు, తదితర బిఆర్ఎస్ నేతలు



హైదరాబాద్, ఫిబ్రవరి1 (వెలుతురు): బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం మధ్యాహ్నం 12:45 గంటలకు ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణం చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఛాంబర్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. కేసీఆర్ చేత స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారానికి అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. గత ఎన్నికల్లో గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల్లో కేసీఆర్ పోటీ చేశారు. అయితే కామారెడ్డిలో ఓడిపోయిన కేసీఆర్... గజ్వేల్‌లో విజయం సాధించారు.

మిగతా.. 2లో

## ఇంద్రవెల్లిలో కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం

- నేడు ఆదిలాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ పర్యటన
- నాగోబాను దర్శించుకోబోతున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి
- సిఎం రేవంత్ రాకతో భారీగా ఏర్పాట్లు
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- స్వయంగా పర్యవేక్షిస్తున్న మంత్రి సీతక్క



ఆదిలాబాద్,ఫిబ్రవరి1(వెలుతురు): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా నుంచి పార్లమెంట్ ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. ఇందుకోసం జిల్లాలో పర్యటించనున్నారు. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా జిల్లాలో పర్యటించనున్నారు. ముందుగా కేస్లాపూర్‌లో

మిగతా.. 2లో



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 01:** గురువారం రోజున రాష్ట్ర అసెంబ్లీలో గజ్వేల్ శాసన సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన భారత రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుగారిని, భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొనుపునూరి శ్రీకాంత్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# తెలుగు రాష్ట్రాల ఊసేలేని బడ్జెట్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(వెలుతురు):** తెలంగాణలోని పెండింగ్ అంశాల గురించి కూడా ఆమె పట్టించుకోనేలేదు. పారిశ్రామిక పార్కుల కేటాయింపు, సింగరేణి ఐఐటీ హైదరాబాద్, మణుగూరు ప్లాంట్లకు నిధుల కేటాయింపు గురించిన ప్రస్తావన లేనేలేకపోయింది.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పెట్టిన బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలు దీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్న ఏ అంశం గురించీ ప్రస్తావనకు రాలేదు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీకీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనైనా ఏపీకి కొన్ని ఊరట కలిగించే నిర్ణయాలు ప్రకటిస్తాయని భావించిన వారికి మరోసారి నిరాశే ఎదురైంది.ముఖ్యంగా ఏపీకి జీవనాడిగా చెబుతున్న పోలవరం గురించి ఒక్కమాటైనా మాట్లాడలేదు. నిర్వాసితులకు రూ.32 వేల కోట్ల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం తేల్చినా.. నేటి బడ్జెట్‌లో ఆ ఊసే లేదు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పెండింగ్ పనులు, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కొవ్వూరు–భద్రాచలం, కోటిపల్లి–నరసాపురం వంటి పలు రైల్వేలైన్ల ముచ్చట లేనేలేదు. విశాఖ ఉక్కు కర్మాగారానికి రూ.683 కోట్లు కేటాయించాలనీ, సంస్థను ప్రైవేట్ పరం చేయొద్దనీ కోరుతున్న ఏపీ ప్రజల ఆకాంక్షలను అనుగుణంగా నేటి బడ్జెట్‌లో ఎలాంటి హామీ లభించలేదు. రాజధాని లేని రాష్ట్రంగా చెప్పబడుతున్న ఏపీకి కనీసం.. మౌలిక సదుపాయాల కల్పన కోసమైనా ఏదైనా ప్రకటిస్తారనే ఆశ కూడా అడియాశగానే మిగిలింది. అతిపెద్ద తీరప్రాంతం ఉన్న ఏపీకి ఓడరేవుల అభివృద్ధికి గానీ, పెండింగ్‌లో ఉన్న భోగాపురం విమానాశ్రయ నిర్మాణానికి నిధుల జాడ గానీ బడ్జెట్‌లో కనిపించనే లేదు. ఆంధ్రప్రదేశ్‌లో సెంట్రల్ యూనివర్శిటీ, పెట్రోలియం యూనివర్శిటీలకు నిధుల కేటాయింపులు, ఆక్వా సాగుకు ప్రోత్సాహకాల వంటి అంశాలనూ నిర్మలమ్మ పద్దు మూలన పారేసింది. అటు తెలంగాణలోని పెండింగ్ అంశాల గురించి కూడా ఆమె పట్టించుకోనేలేదు. పారిశ్రామిక పార్కుల కేటాయింపు, సింగరేణి ఐఐటీ హైదరాబాద్, మణుగూరు ప్లాంట్లకు నిధుల కేటాయింపు గురించిన ప్రస్తావన లేనేలేకపోయింది.

# గవర్నర్‌ను కలిసిన ఉపాసన

**హైదరాబాద్,ఫిబ్రవరి1(వెలుతురు):** మెగా కోడలు ఉపాసన కొణిదెల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకపక్క మెగా కోడలిగా ఇంటి బాధ్యతలు చూసుకొంటూనే ఇంకోపక్క అపోలో బాధ్యతలు చూసుకుంటుంది. ఇక గత ఏడాది క్లింకార రాకతో తల్లిగా కొత్త బాధ్యతలు తీసుకుంది. అయినా కూడా సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్ గా ఉంటుంది. అపోలో ఆస్పత్రిలో వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే బి పాజిటివ్ అనే మ్యాగజైన్‌కు ఎడిటర్ ఇన్ చీఫ్‌గా వ్యవహరిస్తోంది. కుటుంబ ఆరోగ్య బీమాకు సంబంధించిన




టీపీఏ కంపెనీకి మేనేజింగ్ డైరెక్టర్‌గానూ ఉంది. వ్యాపారాన్ని సమర్థవంతంగా చూసుకునే ఆమె స్వచ్ఛంద కార్యక్రమాల్లోనూ ముందు వరుసలో ఉంటుంది. మహిళలకు మేలు చేసే ఎన్నో మంచి పనులను ఉపాసన తన అపోలో హాస్పిటల్స్ లో చేపట్టింది. ఇక తాజాగా ఉపాసన.. తెలంగాణ గవర్నర్ సౌందర్య రాజన్ ను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ విషయాన్నీ ఆమె తన సోషల్ మీడియా ద్వారా తెలిపింది. గౌరవనీయులైన తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ గారిని కలిశారు. గిరిజన సంక్షేమం కోసం ఆమె చేస్తున్న పనుల గురించి లోతైన అవగాహన పొందడం నిజంగా నా హృదయాన్ని తాకింది.మేడమ్, మీ అద్భుతమైన పనికి మీకు వందనాలు’ అని రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. ఈ ఫోటోలు చూసిన మెగా అభిమానులు సూపర్ మేడమ్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు.

# ఎన్నికల కోసమే ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్

## సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్,ఫిబ్రవరి1(వెలుతురు):** ఎన్నికల కోసమే ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ అని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు.



అందమైన భాషతో అందమైన అబద్ధాలు నిర్మలా సీతారామన్ చెప్పారని ఆయన అన్నారు. రాముడిని అడ్డం పెట్టుకుని బ్లాక్ మెయిల్ రాజకీయాలకు బీజేపీ నేతలు పాల్పడుతున్నారని మండిపడ్డారు. త్వరలో ఎన్నికలు జరిగే కేరళ రాష్ట్రంలో గవర్నర్ ఆర్ఎస్ఎస్ కార్యకర్త కన్నా హీనంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపించారు. దేశంలో అభివృద్ధి జరగలేదు కాబట్టి శ్రీరాముడిని అడ్డం పెట్టుకుని ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని విమర్శలు గుప్పించారు.ఆంధ్రులకు అన్యాయం జరుగుతుంటే జగన్ కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని ఆయన ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డిని విమర్శిస్తే తమపై కులం అంటగట్టారని.. సొంత చెల్లెలు షర్మిల విమర్శలపై జగన్మోహన్ రెడ్డి ఎందుకు సమాధానం చెప్పడం లేదని ఆయన ప్రశ్నలు గుప్పించారు. చంద్రబాబు వదిలిన బాణం షర్మిల అని వైసీపీ నేతలు చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఏపీలో ప్రతికూలమైన పరిస్థితులు కనిపిస్తుండడంతో జగన్ మోడీ జపం చేస్తున్నారని ఆరోపణలు చేశారు.

# స్మార్ట్ సిటీపై రవీందర్ సింగ్ చేసిన ఆరోపణలన్నీ అర్థ రహితం ..అవాస్తవం...

- ఎంపీ బండి సంజయ్ కుమార్ పై బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారు..
- రాబోయే ఎన్నికల్లో ఎంపీ బండి సంజయ్ కుమార్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారు.
- బిఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ... ఆ పార్టీకి ఓటు వేస్తే వృధా అనే భావనలో ప్రజలు...
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్ వ్యాఖ్యలు...





**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 01:** కరీంనగర్ స్మార్ట్ సిటీపై రవీందర్ సింగ్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితం, అవాస్తవమని, బిఆర్ఎస్ నేతలు ఎంపీ బండి సంజయ్ కుమార్ పై బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారని, ఆ పార్టీ నేతలు బండి సంజయ్ కుమార్ పైఎన్ని ఆరోపణలు చేసినా , అవాస్తవాల్ని ప్రచారం చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో బండి సంజయ్ కుమార్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని, బిఆర్ఎస్కు డిపాజిట్ కూడా గల్లంతే పరిస్థితి ఉందని కెసిఆర్ చేయించిన స్వంత సర్వే లోనే విషయం తెలిసిందని, బిఆర్ఎస్కు ఓటు వేస్తే వృధా అనే భావనలో ప్రజలు ఉన్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మేయర్ గుగ్గిల రమేష్ అన్నారు. గురువారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు . రవీందర్ సింగ్ స్మార్ట్ సిటీ అడ్వైజరి బోర్డులో ఎవరు ఉంటారో తెలుసుకొని మాట్లాడితే మంచిదన్నారు. అడ్వకేట్ గా, మాజీ మేయర్ గా రవీందర్ సింగ్ కనీస విషయ పరిజ్ఞానం లేకుండా సోయి తప్పి మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. బండి సంజయ్ కుమార్ అడ్వైజరి బోర్డులో కేవలం సభ్యుడు మాత్రమేనని, ఎ లాంటి అధికారం ఉండని పదవి అదని, ఈ విషయంలో బండి సంజయ్ కుమార్ పై అవాస్తవాలు మాట్లాడడానికి రవీందర్ సింగ్ కు సిగ్గుండా లన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కరీంనగర్ విషయంలో సవా లక్ష దొంగ హామీలు ఇచ్చారన్నారు. ముఖ్యంగా కెసిఆర్ కరీంనగర్ మార్కెట్ కోసం 33 కోట్లు కేటాయించారని రవీందర్ సింగ్ వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందని , ఆయనకు దమ్ముంటే ఆ నిధుల వివరాలు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. కరీంనగర్ మార్కెట్ను 300 కోట్లకు బండి సంజయ్ కుమార్ అమ్మే కుట్ర చేస్తున్నారని రవీందర్ సింగ్ మతిభ్రమించి పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. రవీందర్ సింగ్ ఓ రాజకీయ నిరుద్యోగి, ఉన్న కార్పొరేషన్ పదవి పోయింది, ఇక్కడి వాళ్ల పార్టీ ఎమ్మెల్యే పట్టించుకోడు, కార్యకర్తలు పట్టించుకోరు, పొద్దు పోక ఏది పడితే అది మాట్లాడడం నేర్చుకొని, బండి సంజయ్‌పై అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. రవీందర్ సింగ్ అవినీతిపరుడు, అక్రమార్కుడు, చెత్త ఊడ్చే సానిటేషన్ సిబ్బంది దగ్గర కూడ కమిషన్లు తీసుకొనే నీచ గుణ వ్యక్తిత్వం, చిల్లర వ్యవహారాలు ఆయన సొంత మన్నారు.


దేశం కోసం ధర్మం కోసం పార్టీ కోసం కష్టపడి పని చేస్తూ, పార్లమెంటు సమగ్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బండి సంజయ్ కుమార్‌పై అనవసర విమర్శలు, అసత్య ప్రచారాలు చేస్తే ఆకాశం మీద ఉమ్ము వేసినట్టేననే విషయం రవీందర్ సింగ్ గుర్తుంచుకొని ఇకపై మాట్లాడితే మంచిదన్నారు.

# యువతకు ఆదర్శంగా ఈ ముగ్గురు


- నర్సింగ్ ఆఫీసర్‌లుగా సత్తా చాటిన ఆత్మకూర్ మండల యువకులు......
- ఇద్దరు నెమ్మికల్లు గ్రామ వాసులు
- ఒకరు ఆత్మకూర్ మండల కేంద్ర వాసి
- నర్సింగ్ ఆఫీసర్‌లుగా ఉద్యోగం పొంది ఔరా అనిపించారు....
- కృషి... పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది లేదని మరోసారి నిరూపించిన యువకులు.
- ఈ యువకులకు పలువురి అభినందనల వెల్లువ



బొడ్డు నాగార్జున



బొల్లెపాక జగన్



చెరుకుపల్లి లక్ష్మణ్

**ఆత్మకూర్ ఫిబ్రవరి 01( వెలుతురు):** ఆత్మకూరు మండల యువకులు సత్తా చాటారు.. మొత్తం మండలానికి మంచి గుర్తింపు తెచ్చారు. ఏకంగా ముగ్గురు యువకులు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోవడం పలువురిని సంబరమాచార్యులకు గురిచేసింది. పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదు అని ఈ యువకులు నిరూపించారు. ఆత్మకూరు మండలానికి చెందిన ఒక యువకుడు.... మండల పరిధిలోని నెమికల్లు గ్రామానికి చెందిన మరో ఇద్దరు యువకులు ఈ విజయాన్ని సాధించారు. వీటితోపాటు మండలంలోని ప్రతి ఒక్కరూ ఈ విజయానికి ఎంతో గర్వపడుతూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. పట్టుదలకు పేదరికం ఏది అడ్డు రాదని మరోసారి రుజువు అయింది.... వీరిని చూసి ఎంతోమంది ఆదర్శంగా తీసుకొని అదే బాటలో పయనిస్తున్నట్టు సమాచారం. కృషితో నాస్తి దుర్భిక్షం అనే నానుడి కరెక్టుగా సరిపోయే విధంగా ఈ యువకులు నిరూపించారు....

### బొల్లెపాక జగన్ నర్సింగ్ ఆఫీసర్

మరెందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. వివరాల్లోకి వెళితే......ఆత్మకూర్ మండల పరిధిలోని నిమ్మికల్లు గ్రామానికి చెందిన బొల్లెపాక జగన్ ఇటీవల నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగ ఫలితాలలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బొల్లెపాక జగన్ ను పలువురు బంధుమిత్రులు గ్రామస్తులు వారిని అభినందించారు. నా కృషి కి సంతోషానికి మూలా కారణం మా అక్కయ్య న్నారు. స్వర్గస్తులైన తల్లి తండ్రుల దీవెనలు కోరుకున్నారు.

### నర్సింగ్ ఆఫీసర్‌గా బొడ్డు నాగార్జున

ఆత్మకూర్ మండల కేంద్రానికి చెందిన బొడ్డు నాగార్జున ఇటీవల నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగ ఫలితాలలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాగార్జున ను అమ్మ, అన్నవదినలు,అక్క బావాలు పలువురు బంధుమిత్రులు గ్రామస్తులు నాగార్జునని అభినందించారు.స్వర్గస్తులైన తండ్రి వెంకటయ్య దీవెనలతో నే విజయం సాదించానన్నారు .

### నెమ్మికల్లు గ్రామ వాసి చెరుకుపల్లి లక్ష్మణ్‌కి నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగం

ఆత్మకూర్ మండల పరిధిలోని నిమ్మికల్లు గ్రామానికి చెందిన మరో యువకుడు చెరుకుపల్లి లక్ష్మణ్ ఇటీవల నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగ ఫలితాలలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి లక్ష్మణ్ ను తండ్రి గురువయ్య తల్లి నాగమ్మతో పాటు మా అక్క మా అన్న నా విజయంలో తోడ్పాటు అందించారన్నారు....పలువురు బంధుమిత్రులు గ్రామస్తులు లక్ష్మణ్ ని అభినందించారు.

# అసెంబ్లీలో సందడి వాతావరణం

## కెసిఆర్‌కు ఘనంగా స్వాగతం పలికిన బిఆర్ఎస్ శ్రేణులు

**హైదరాబాద్,ఫిబ్రవరి1(వెలుతురు):** అసెంబ్లీకి కేసీఆర్ వస్తున్నారన్న వార్త నేపథ్యంలో బీఆర్ఎస్, కేసీఆర్ అభిమానులు భారీ సంఖ్యలో అసెంబ్లీకి చేరుకున్నారు. దీంతో, అసెంబ్లీ వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కేసీఆర్ అసెంబ్లీ లో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపడతారా లేదా అన్న అంశంపై బీఆర్ఎస్ వర్గాల్లో రకరకాల ప్రచారం జరిగింది. ఆయన మెదక్ ఎంపీ సీటుకు పోటీ చేస్తారని అనుకున్నారు. రేవంత్ రెడ్డి సభా నాయకుడిగా ఉంటే ప్రతిపక్ష నేతగా ఉండటానికి కేసీఆర్ ఇష్టపడరని అనుకున్నారు. కానీ ఇటీవలి కాలంలో కేసీఆర్ కుమారుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ .. కేసీఆర్ అసెంబ్లీకి వస్తారని ప్రకటించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ వస్తారని కాంగ్రెస్ సంగతి తేలుస్తారని అన్నారు. ఫిబ్రవరిలో పులి బయటకు వస్తుందని కేటీఆర్ తెలిపారు. ఆయన చెప్పినట్టుగానే.. ఫిబ్రవరి ఒకటో తేదీనే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. తర్వాత కేటీఆర్ చెప్పినట్లుగా రాజకీయం మారుతుందా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

బాత్ రూంలో జారి పడటంతో తుంటికి గాయమైన కేసీఆర్ స్టిక్ సాయంతో మెల్లగా నడుస్తున్నారు. కొత్త బెంజ్ కారులో వచ్చిన ఆయనకు అసెంబ్లీ వద్ద పార్టీ నేతలు స్వాగతం పలికారు. కెసీఆర్ వెంట బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, పల్లా రాజేశ్వరరెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదనాచారి, మల్లారెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు ఉన్నారు. కేసీఆర్ తన చాంబర్ లో ప్రత్యేక పూజల అనంతరం స్పీకర్ కార్యాలయంకు వెళ్లి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం



చేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఆ వెంటనే ప్రమాదవ శాత్తూ కేసీఆర్ గాయపడటంతో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయలేదు. తుంటి ఎముక మార్పిడి శస్త్రచికిత్స అనంతరం ఆరు నుంచి ఎనిమిది వారాలు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. దీంతో ఆయన రెండు నెలలుపాటు గజ్వేల్ వ్యవసాయ క్షేత్రంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇప్పుడిప్పుడు కర్ర సాయంతో వైద్యుల పర్యవేక్షణలో నెమ్మదిగా నడుస్తున్నారు. దీంతో ఎమ్మెల్యేగా ప్రమాణం చేయాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో కేసీఆర్ అసెంబ్లీకి చేరుకొని, శాసనసభాపక్ష నేతగా ఆయనకు కేటాయించిన చాంబర్ లో కేసీఆర్ ముందుగా పూజలు చేశారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ ఛాంబర్ కు చేరుకొని మధ్యాహ్నం 12.40 గంటలకు కేసీఆర్ శాసన సభ్యుడిగా ప్రమాణ స్వీకారం పూర్తి చేశారు.

# సంపాదకీయం..

**బలిపశువుగా హేమంత్ సోరేన్!**

రాజకీయాల్లో నిజాయితీ ఉండాల్సిందే. నీతిమాలిన పనులు చేయకుండా చూసుకోవాలి. అవినీతికి పాల్పడే నేతలను దునుమాడాల్సిందే. అందుకు ఎవరు కూడా మినహాయింపు కారాదు. కానీ జరుగుతున్న తంతు చూస్తుంటే..అందుకు భిన్నంగా ఉంది. రామరాజ్యం పేరుతో..ప్రవచనాలు పలికిన ప్రధాని మోడీ తీసుకుం టున్న నిర్ణయాలు మాత్రం పూర్తి పక్షపాతంగా ఉంటున్నాయి. జార్ఖండ్ సిఎం హేమంత్ సోరేన్‌ను వేటాడి వెంటాడి ఇడి వేధించిన తీరు కళ్లకు కనబడుతున్న వేధింపు చర్యగానే చూడాలి. గిరిజన నేత కావడంతో దిక్కులేని పక్షిలా ఉన్నాడు. అదే ఎన్‌డిఎ గూటికి చేరివుంటే సోరేన్‌కు ఈ కష్టాలు తప్పేవి. తెలుగు రాష్ట్రాల్లో అవినీతి ముఖ్యమంత్రులను మాత్రం ఏమీ చేయలేకపోయారు. ఇక్కడ వీరిని ట్రంప్ కార్డుల్లా వాడుకుంటున్నారు. రేపు ఏ అవసరం వస్తుందో అన్న భయంలో కాపాడుకుంటూ వచ్చారు. అయితే అవినీతి, అహంకారానికి పాల్పడిన కెసిఆర్ కుటుంబంపై రంకెలు వేసిన ప్రధాని మోడీ ఆయనపైనా, కూతురు కవితపైనా ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదు. అందుకే ప్రజలు తీర్పు ఇచ్చి వారిని అధికారానికి దూరం చేశారు. అలాగే ఎపిలో కూడా జగన్ బెయిల్‌పై ఉన్నా పట్టించుకోలేదు. కేసులు ఏవీ ఆయనను ఏమీ చేయడంలేదు. ఇదంతా మోడీ ప్రాపకం వల్లనే అని చెప్పాల్సిన అవసరం లేదు. కానీ జార్ఖండ్‌లో మాత్రం అలా జరగలేదు. లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలకు జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ ప్రభుత్వం బలైంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి)ని ప్రయోగించి ఏకంగా ముఖ్యమంత్రి నే అరెస్టు చేయించింది. జార్ఖండ్‌ను తీవ్ర అస్థిరతలోకి నెట్టింది. ఊహించినట్టుగానే బుధవారం ఇడి ఆరు గంటల పాటు సొరెన్‌ను విచారించిన అనంతరం అరెస్టు చేసింది. హేమంత్ సొరెన్‌ను తన నివాసంలోనే గృహ నిర్బంధంలో ఉంచినట్లు ఇడి వర్గాలు తెలిపాయి. నాటకీయంగా జరిగిన ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవికి హేమంత్ సోరెన్ రాజీనామా చేయక తప్పలేదు. హేమంత్ సోరెన్ వారసునిగా జెఎంఎంకు చెందిన మంత్రి చంపాయ్ సోరెన్‌ను లెజిస్లేచర్ పార్టీ ఎన్నుకుంది. హేమంత్ సోరేన్‌ను విచారించటం కోసం బుధవారం మధ్యాహ్నం రాంచీలోని హేమంత్ సొరెన్ అధికారిక నివాసానికి ఏడుగురు సభ్యుల ఈడీ బృందం చేరుకున్నది. అనంతరం ఈడీ అధికారులు ఆయనను విచారించటం ప్రారంభించారు. ఆరు గంటల సుదీర్ఘ విచారణానంతరం ఈడీ ఆయనను అదుపులోకి తీసుకున్నది. జార్ఖండ్ సీఎం హేమంత్ సొరెన్‌ను రాంచీలోని ఆయన ఇంటిలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఇడి అధికారులు విచారిస్తున్న నేపథ్యంలో అనూహ్య పరిణామం చోటు చేసుకున్నది. ఇడి అధికారులపై హేమంత్ కేసు వేశారు. ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు తీసుకోవాలంటూ ధుర్వా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. ఎలాంటి నోటీలు లేకుండానే, తాను లేని సమయంలో ఈడీ అధికారులు గత నెల 29న న్యూఢిల్లీలోని తన నివాసంలో ఉద్దేశపూర్వక సోదాలు నిర్వహించారని ఆరోపించారు. నాకు చెందిన నీలి రంగు కలర్ బీఎండబ్ల్యూ కార్‌ను సీజ్ చేశామనీ, పెద్ద మొత్తంలో అక్రమ నగదును స్వాధీనపర్చుకున్నామని అధికారులు తప్పుడు సమాచారాన్ని లీక్ చేశారని హేమంత్ వివరించారు. అయితే, వాటితో తనకు ఎలాంటి సంబంధమూ లేదని పేర్కొన్నారు. ఈడీ చర్య తనను బహిరంగ అవమానపర్చటమేనని ఆయన ఆరోపించారు. ఈడీ అధికారుల చర్యల కారణంగా తాను, తన కుటుంబం బాధపడ్డామనీ, తీవ్రమైన మనో వేదనను ఎదుర్కొన్నామనీ, వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను హేమంత్ పిర్యాదులో కోరారు. ఓ గిరిజన ముఖ్యమంత్రికి ఇంతటి అవమానం జరుగుతుందని అనుకోలేదు. ఆయన తప్పుచేసివుంటే చర్యలు తీసుకోవాలి. అందరికీ ఒకే న్యాం ఉండాలి. కెసిఆర్, జగన్‌లకు లేని వేధింపులు సోరేన్‌కు మా÷-తరమే ఎందుకని ప్రజలు ఆలోచించాలి. గతంలో అసోం సిఎం హిమంత్ బిశ్వ శర్మ కూడా ఇలాగే ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బిజెపిలో చేరాక అవినీతి కేసులు మాయమయ్యాయి. భూకుంభకోణానికి సంబంధించి విచారించటం కోసం హేమంత్‌కు ఈడీ గతంలో అనేక సార్లు సమన్లు పంపింది. దాదాపు తొమ్మిది సార్లు హేమంత్ ఈడీ సమన్లను విస్మరించారు. హేమంత్ సొరెన్‌ను ఈడీ విచారిస్తున్న సమయంలో ఆయన ఇంటి వద్ద పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. 144 సెక్షన్‌ను విధించారు. రాష్ట్ర రాజధాని రాంచీలోని పలు కీలక ప్రాంతాల్లో అధికారులు నిషేధాజ్ఞలు విధించారు.కేంద్రం ఆదేశాల మేరకు మా సీఎంను ఈడీ ఉద్దేశపూర్వకంగా వేధిస్తున్నదని హేమంత్ మద్దతుదారులు ఆరోపించారు. హేమంత్‌ను ఈడీ విచారిస్తున్న సందర్భంలో జేఎంఎం కార్యకర్తలు, మద్దతుదారులు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నిరసనలు, ఆందోళలకు దిగారు. ఈడికి, బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిజానికి కుంభకో ణాలకు, అవినీతికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా శిక్షకు గురి కావాల్సిందే. కానీ జార్ఖండ్ మాత్రమే టార్గెట్ కావడం...కేవలం ఎన్‌డిఎ గుప్పిట లేకపోవడమే. తెలుగు రాష్ట్రాలకు ఓ న్యాయం జార్ఖండ్‌కు మరో న్యాయం సరికాదు. అసలు రాష్ట్రాల్లో జరుగుతున్న అవినీతిపై చర్యలు తీసుకోవాల్సిందే. అప్పులకుప్పగా చేసి,దివాళా తీయించిన తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్ విషయంలో మోడీ ప్రేమ చూపడం సరికాదు. ఢిల్లీ మద్యం స్కామ్‌లో ఉన్న వారినెవరినీ వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణలో జరిగిన ఎన్నికల సభల్లో ప్రకటించారు. లిక్కర్ స్కాంలో ఫోన్లు మార్చి డబ్బు తీసుకున్న బీఆర్ఎస్ నేతలు కూడా జైలుకు వెళ్లే సమయం తప్పకుండా వస్తుందని హెచ్చరించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. ఈ దేశంలో ఎవరైనా నేరం చేస్తే శిక్ష పడేలా చేసే హక్కు న్యాయస్థానాలకే కాని ప్రభుత్వాలకు ఉండదు.

ఢిల్లీ మద్యం స్కామ్ ఇప్పటికే సుప్రీంకోర్టు విచారణలో ఉన్నది. మనీలాండరింగ్ చట్టాన్ని నిర్విచక్షణగా అమలు చేయడం పట్ల సుప్రీంకోర్టు ఇప్పటికే అనేక అభ్యంతరాలను వ్యక్తం చేసింది. అయినప్పటికీ ప్రధానమంత్రి స్వయంగా తాను రాజకీయ ప్రత్యర్థులను శిక్షిస్తానని బహిరంగ సభల్లో ప్రకటించారు. అవినీతిపరులను జైలుకు పంపిస్తామని ప్రకటించిన మోదీ ప్రాజెక్టుల్లో అవినీతి, నిరుద్యోగం, ధరణి పేరిట అక్రమాలు, ఫామ్ హౌజ్‌లో విశ్రమించడం, మూఢ నమ్మకాలు వంటి అనేక అంశాలను తెలంగాణలో నాటి సిఎం కెసిఆర్ విషయంలో ప్రస్తావించారు. కానీ ఒక్కటంటే ఒక్క చర్య తీసుకోలేదు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనన్న ప్రచారాన్ని తిప్పిగొట్టడమే ఆయన ఉద్దేశమని ఎన్నికల సమయంలో ప్రజలు గుర్తించారు. జగన్ బిజెపి ఒక్కటే అని కూడా చర్చిస్తున్నారు. కాబట్టి హేమంత్ సోరేన్ ఎన్‌డిఎలో కలవడమే దీనికి మందు. అప్పుడు ఆయన ఎలాంటి కేసులు లేకుండా జార్ఖండ్‌ను ఏలుకోగలరు.

# గద్దర్ సాంస్కృతిక స్మారక కేంద్రం నిర్మించాలి

ప్రజాగాయకుడు గద్దర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయం. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందుకు సంబంధించిన జీవో కూడా విడుదల చేసింది రాష్ట్ర ప్రభుత్వం. గద్దర్ 76వ జయంతి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్, బ్రోచర్‌ను గద్దర్ కుమారుడు గుమ్మడి విఠల్ సూర్యకిరణ్ ఆవిష్కరించడం మనమంతా చూశాం. జయంతి వేడుకల్లో భాగంగా గద్దర్ దళం ఆట–పాట సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, 'పాటకు జీవకణం–తరగని గని' పుస్తకావిష్కరణ ఉంటుందని గద్దర్ ఫౌండేషన్ తెలిపింది. ఇక, సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం తెల్లాపూర్‌లో గద్దర్ విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. హెచ్‌ఎండీఏకు చెందిన 1076 చ.గజాల (9గుంట లు) స్థలాన్ని కేటాయిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. తెల్లాపూర్‌లో చౌరస్తాను ఆనుకొని ఉన్న హెచ్‌ఎండీఏ స్థలం లో ఇటీవల గద్దర్ విగ్రహ ఏర్పా టుకు నిర్మాణ పనులు చేపట్టారు. అయితే హెచ్‌ఎండీఏ స్థలంలో అనుమతి లేకుండా విగ్రహం ఏర్పా టు చేస్తుండడంతో అధికారులు, పోలీసులు అడ్డుకున్నారు. దీనిపై పలు ప్రజా సంఘాలు, స్థానికులు ఆందోళన చేపట్టగా విషయం ప్రభుత్వం దృష్టికి వెళ్లింది. దీంతో ప్రభుత్వం స్పందించగా.. గద్దర్ విగ్రహ ఏర్పాటుకు తెల్లాపూర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.323/14లో ఉన్న హెచ్‌ఎండీఏ పరిధిలోని 9 గుంటలను కేటాయిస్తూ మునిసిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ జీవో ఎంఎస్ నెం.6 జారీ చేశారు. అయితే, ఇది సరిపోతుందా గద్దర్? ఈ సమాజానికి చేసిన సేవకి? మనం అందరం ప్రశ్నించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతగానో ఉన్నది కదా. ఈ సందర్భంగా ఆయన జీవిత చరిత్రను తిరగ రాద్దాం.

మూగబోయిన గొంతులో రాగమెవరు తీసెదరు! ఆ జీరబోయిన గొంతులో... జీవమెవరు పోసెదరు! ఆ జానపదం జీవకణంలో జీవాక్షరాలెవరో... తుపాకులకు ఎదురు నడిచినా తూటనెవరు దాచెదరో..!' తను లేనినాటి కోసం తనకుతాను రాసుకొని పాడుకున్న పాట ఇది. గద్దర్ పేరుతో సాంస్కృతిక యుద్ధరంగ సైనికుడై పోరాడుతున్న గుమ్మడి విఠల్ ఆగస్టు 6న అనారోగ్యంతో మరణించాడు. 74 ఏండ్ల జీవితంలో యాభై ఏండ్లు ప్రజాకళాజీవితానికే అంకితమై తెలుగు విప్లవగీతానికి కొత్త ఒరవడిని, ఇక ప్రజాయుద్ధ నౌకగా అభిమానులు పిలుచుకునే ప్రముఖ గాయకులు గద్దర్ మరణం ప్రజా ఉద్యమలోకానికి తీరని లోటు. అయితే, సుదీర్ఘ కాలం అతివాద వామపక్ష మద్దతుదారుడిగా కొనసాగిన గద్దర్ జీవితంలో ఎన్నో మలుపులు ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. అటు వామపక్ష ఉద్యమం, ఇటు తెలంగాణ ఉద్యమం రెండిటినీ ఉర్రూతలూగించిన పాటలు గద్దర్ సొంతం. తిరుగుబాటునే పేరుగా మార్చుకున్నారు. హిందీ భాషలో గదర్ అంటే తిరుగుబాటు, సైనిక తిరుగుబాటు అనే అర్థాలున్నాయన్న విషయం తెలిసిందే. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో కమ్యూనిస్టు భావజాలంతో గద్దర్ పార్టీ కూడా పనిచేసింది. ఆ తిరుగుబాటు అనే పదాన్నే తన వృత్తి పేరుగా తీసుకున్నారు గద్దర్. 1971లో విడుదల్కైన తన మొదటి ఆ ఆల్బం అత్యుత్తంగా పేరు తెచ్చి పెట్టింది. ఇక జనవరి 31

1948లో మెదక్ జిల్లా తూప్రాన్ దగ్గర జన్మించిన గద్దర్ అసలు పేరు గుమ్మడి విఠల్ రావు. ఆయన దళిత కులంలో పుట్టారు. ఇంజినీరింగ్ చదివారు. ఇంజినీరింగ్ తరువాత బ్యాంకు ఉద్యోగిగా కొంత కాలం పనిచేశారు. ఆయనకు భార్య విమల, ఒక అబ్బాయి, ఒక అమ్మాయి ఉన్నారు. మరొక అబ్బాయి మరణించాడు. బ్యాంక్ ఉద్యోగాన్ని వదిలి విప్లవ బాటలోకి మావోయిస్టు పార్టీగా ఏర్పడక ముందు పీపుల్స్ వార్ గ్రూప్ మద్దతుదారుగా సుదీర్ఘ కాలం పనిచేశారు గద్దర్. కొంత కాలం అండర్ గ్రౌండ్‌లో ఉన్నారు. 1975లో బ్యాంకు క్లర్కుగా ఉద్యోగం ప్రారంభించిన గద్దర్, 1984లో ఉద్యోగం వదిలిపెట్టారు. ఆ తరువాత పూర్తి స్థాయిలో జన నాట్య మండలి తరపున పనిచేశారు. తన జీవితాంత అనుభవంతో నేర్చుకున్న పాఠంతో సాయుధ పోరాటమే కాదు. ఎన్నికల పోరాటం కూడా అవసరం అన్నాడు విప్లవం జయప్రదం కావాలంటే ఆర్థిక సమస్య ఒక్కటే కాదు కులవ్యతిరేక పోరాటం కూడా జమిలీగా జరగాలన్నాడు. మార్క్స్, పూలే, అంబేద్కర్లు కూడా కావాలన్నాడు. గద్దర్ కవి రచయిత గాయకుడు సాధారణ నటుడే కాదు సినిమాలలో సైతం పాటలు రాశాడు నటించాడు.

1980లలోనే గద్దర్ సినిమాల్లో కనిపించారు. బి.నర్సింగ రావు తీసిన మా భూమి సినిమాలో బండెనక బండికట్టి పాట పాడుతూ ఆ సినిమాలో కనిపిస్తారు గద్దర్. నర్సింగ రావు గద్దర్‌ని ప్రోత్సహించారు. 1995లో ఆర్ నారాయణమూర్తి తీసిన ఒరేయ్ రిక్షా సినిమాలో నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లెమ్మో పాట రాసింది గద్దరే. ఈ పాటకు గానూ ఆయనకు నంది అవార్డు రాగా, ప్రభుత్వ అవార్డులు తీసుకోరాదన్న సిద్ధాంతంతో ఆయన దాన్ని తిరస్కరించారు. 2009–2014 నాటి తెలంగాణ ఉద్యమంలో గద్దర్ రాసిన "అమ్మా తెలంగాణమా ఆకలి కేకల గానమా.." అనే పాట ఎందరినో కదలించింది. 2011వ సంవత్సరంలో దర్శకులు శంకర్ తీసిన జైబోలో తెలంగాణ సినిమాలో పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా పాటకీ అంతే పేరొచ్చింది. తనను ఎన్నడూ వెంటాడుతూనే ఉంటారని సెట్కర్లు వేస్తూనే, పోలీసు శాఖలో కింది స్థాయి సిబ్బంది మీద రాసిన పాట ప్రత్యేకంగా నిలిచింది. తాను మావోయిస్టు పార్టీలో ఉండి అనేక విషయాలు గమనించాడు. ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్చలు జరిపితే మావోయిస్టులు అడవుల్లో ఉండాల్సిన అవసరం లేదనుకున్నాడు.

2004వ సంవత్సరంలో మావోయిస్టులు (అప్పట్లో నక్సలైట్లు) అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చల సమయంలో మావోయిస్టుల ప్రతినిధులు గద్దర్, అమర్, చంద్రన్న, వరవరరావులు వ్యవహరించారు. ఆ చర్చలు జయప్రదం కాలేదు. గద్దర్ తెలంగాణకు లేదా తెలుగు రాష్ట్రాలకు పరిమితమైన వాడు కాదు. భారతదేశంలో హిందీ భాషలో ప్రావిణ్యత సంపాదించి దేశమంతా తిరిగారు తన ఆటపాట మాటలతో అలరించాడు. అంతేకాదు దక్షిణాఫ్రికా దేశాల్లో తన పాటను వాళ్ళ భాషలో తర్జుమా చేసి పాడి అభిమానులు కూడా వాడుకున్నారు. ఆయన ప్రభావం రోజురోజుకు పెరుగుతూ యువతను ఉర్రూతలూరిస్తూ ప్రభుత్వాలని సైతం గడగడ లాడించింది. ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



ముఖ్యమంత్రి చంద్రబాబు భౌతికంగా ఆయన అంతం చేయాలని చూసింది. అందులో భాగంగానే 1997లో గద్దర్‌పై హత్యాయత్నం జరిగింది. ఆ క్రమంలో కొన్ని బుల్లెట్లు ఆయన శరీరంలోనే ఉండిపోయాయి. ప్రత్యేక తెలంగాణ ఉద్యమాలలో ఆయన పాత్ర ఎంతో ఉంది. సాంస్కృతిక ఉద్యమానికి ఆయనే సాధ్యం వహించారు. రాదనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని రప్పించడంలో ఆయన కృషి అమోఘం.

1969 తెలంగాణ ఉద్యమంలో విద్యార్థిగానూ, 2009 తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెట్టి ఆట. పాట. మాటతో ఉద్యమాన్ని ముందుకు నడిపాడు . 1987 కారంచేడు దళితుల ఊచకోత తరువాత వచ్చిన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎవరితోనైనా కలవడానికి సిద్ధపడ్డాడు. ఒక పక్కన గుడిసెల వెంకట స్వామికి అత్యంత సన్నిహితుడుగా కూడా మెలిగాడు. దేవేందర్ గౌడ్ నవతెలంగాణ ప్రజా పార్టీ, చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ, కాంగ్రెస్–తెలుగుదేశం కూటమి వేదికపైనా కనిపించారు. సుదీర్ఘ కాలం ఓటు వ్యతిరేక పోరాటంలో ఉన్న గద్దర్ మొదటిసారి ఓటు వేయడం, కూడా అప్పట్లో పెద్ద వార్తలుగా, చర్చలుగా నిలిచాయి.

జానపద గాయకుడిగా గద్దర్ తన సంగీతాన్ని సామాజిక మార్పుకు సాధనంగా ఉపయోగించాలనే అచంచలమైన నిబద్ధతతో అతని కెరీర్ గుర్తించబడినది. భూసంస్కరణలు, పేదరికం, శ్రామికవర్గ దోపిడీ, కుల వివక్ష, లింగ అసమానత, అణగారిన వర్గాల హక్కులతో సహా అనేక సామాజిక సమస్యలను పరిష్కరించే అనేక పాటలను ఆయన స్వరపరిచారు మరియు ప్రదర్శించారు. అతని పాటలు అట్టడుగు వర్గాల గొంతులకు వ్యక్తీకరణగా ఉన్నాయి. వారి మనోవేదనలను వినిపించడానికి మరియు వారి హక్కుల కోసం పోరాడటానికి అతను తన సంగీతాన్ని ఉపయోగించాడు.

గద్దర్ సంగీతం తెలంగాణ మరియు భారతదేశంలోని ఇతర ప్రాంతాల జానపద సాంప్రదాయాలలో కూడా లోతుగా పాతుకుపోయింది. అతను తెలంగాణ జానపద పాటలు, లావణి, గొంధాల్, ఆదివాసుల సాహిత్యం వారి లిబిలో ఇతర జానపద సంగీతం యొక్క గొప్ప వారసత్వం నుండి ప్రేరణ పొందాడు. తన సందేశాలను తెలియజేయడానికి అనేక రూపాలను ఉపయోగించాడు. అందుకే గద్దర్ సాహిత్య సాంస్కృతిక ఉద్యమానికి ఒక "ఐకాన్" గా నిలిచారు. అతని సంగీతం దాని సరళత, ప్రామాణికత మరియు భావోద్వేగ ఆకర్షణతో వర్గీకరించబడింది.

గద్దరును కేవలం కళాకారుడు గానో, నక్సల్కైట్‌గాను గుర్తించడం పొరపాటు ఆయన ఎప్పుడూ ఏది అన్యాయం అనిపిస్తే దానిపై పోరాడిన యోధుడు. మూఢ భక్తితోనో మొండి భక్తితోను ఉండేవాడు కాదు . తానున్న సంస్థ తప్పు చేసిన నిలదీసేవాడు ఒక దశవరకు సాహిత్యం సాంస్కృతిక కార్యకర్త గానే గద్దర్ కనపడతాడు. తనలో పెరుగుతున్న చైతన్యానికి బ్యాంకు ఉద్యోగం అడ్డంకి అని భావించి దానికి రాజీనామా చేశాడు. సాయిధ పోరాటం నిజమైనదని నమ్మితే ఆచరించాలని తప్ప మాటలు చెబుతూ బయట తిరగొద్దని ఆయుధాలు ధరించి అడవికి వెళ్ళాడు. ప్రజలంతా బయట ఉంటే అజ్ఞాతంలో చేసేది తక్కువ అని బహిరంగమయ్యాడు. కుల పీడితులను ఆకర్షించాలంటే ఆకలి ఒక్కటే కాదు కుల వివక్ష అగ్రకు ఆధిపత్యానికి వ్యతిరేకత పోరాటం కూడా వర్గ పోరాటం కల్పి జమిలీగా చేయాలన్నాడు.

వర్గ కుల మత లింగ ప్రాంత అణిచివేతలకు గురయ్యే అందర్నీ ఐక్యం చేయటమే విప్లమన్నాడు. అందుకే తెలంగాణ ప్రాంతం అంచివేతకు వ్యతిరేకంగా ఉద్యమంలో ముందు వరుసలో నిలిచాడు. వర్గ రహిత అభ్యుదయ శక్తుల మధ్య అగాధాలను పూర్చాలన్నాడు. ఈ పని చేయడానికి కమ్యూనిస్టులు పూనుకోవాలన్నాడు.

కమ్యూనిస్టులపై అంబేద్కర్ వాదుల కున్న అపోహలు తొలగించాల్సిన బాధ్యత కమ్యూనిస్టుల దే అన్నాడు. అందుకే నికి లాల్ నీల్ శక్తుల ఐక్యత కీలకమన్నాడు అదే లక్ష్యంతో తన వెదురు కర్రకు లాల్ జెండాలు నీల్ జెండాలు కట్టుకొని తిరుగుతూ ఉండేవాడు. కమ్యూనిస్టుల అనైక్యతను చూసి ఆవేదన చెందేవాడు. కమ్యూనిస్టులు, అందరూ ఐక్యం కావాలని కోరుకున్నాడు తాను గతంలో సిపిఐ, సీపీఎంలు శత్రుభావంతో చూసేవాడినని అది తప్పని గ్రహించానని అందుకు క్షమాపణలు కోరుతున్నానని మార్చ్ 19న 2017 నాడు సిపిఎం నిర్వహించిన పాదయాత్ర ముగింపు బహిరంగ సభలో ప్రకటించటం సాధారణ విషయం కాదు. అది ఎంతో ప్రతిభకు ప్రతిబింబం. తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిస్టుల అంబేద్కర్ ఐక్యతను ప్రతిష్ట పరచాలని రాష్ట్రమంతా పర్యటించారు. ఎడ ముఖం పెడముఖంగా ఉన్న లాల్‌నీల్ శక్తుల ఐక్యతే తన తక్షణ లక్ష్యమని ప్రకటించారు. పూలే, అంబేడ్కర్, కారల్ మార్క్స్ మనకు ఆదర్శం అన్నారు. కమ్యూనిస్టు నాయకులు తమ్మినేని వీరభద్రం, జి.రాములు, జాన్ వెస్లీ, మహమ్మద్ గౌస్, మన్నారం నాగరాజు. శ్రీనివాస్ బహదూర్, ఏ ఎల్ మల్లయ్య, మాస్టర్ జి. కాల్వ మల్లయ్య ప్రజాసామికవాదులు రచయితలు కళాకారులు కుల వర్గ సంఘాలు తదితరులతోనూ ఇటు కాకి మాధవరావు. ప్రొఫెసర్ కంచె ఐలయ్య, విమలక్క. మురళీ మనోహర్, శ్రీపతి రాము. తిరుమలి, జయరాజ్, గోరేటి వెంకన్న, నల్ల సూర్యప్రకాష్ తదితర సామాజిక ఉద్యమకాలతో పాటు లాల్ నీల్ మైత్రికి నాంది పలికాడు. రాష్ట్రంలో ఉన్న అనేక కుల వర్గ సంఘాలన్నిటిని ఒక వేదిక మీదికి చేయటంలో తీవ్రమైన కృషి చేశాడు. టి మాస్ అనే పేరిట ఒక సంస్థను ఏర్పాటు చేయటంలో కీలకమైన పాత్ర వహించాడు. రాజకీయాధికారం కావాలి బహుజన రాజ్యాధికారం కావాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ నిర్మించడంలో కూడా ఆయన కృషి అద్వితీయమైనది.

బహుజనులకే రాజ్యాధికారం అని నినదించారు మేము ఎంతో మాకు అంతా వాటా కావాలని ఘోషించాడు. బహుజన రాజ్యం రావాలంటే ఓటే ఆయుధం కావాలన్నాడు. కొన్ని కులాలకె ఇంకెంతకాలం రాజ్యమని అని ప్రశ్నించాడు.


తెలుగు రాష్ట్రాల్లో జరిగిన అనేక పోరాటాల గద్దర్ పాత్ర లేకుండా ఉండదు. అయినా ఇలాంటి ప్రాధాన్యమైన విషయాలు చూడకుండా కేవలం ఆయన చిన్న చిన్న లోపాలని భూతద్దాలుగా చూపించి క్షనికానందం పొందే మరుగుజ్జులు ఎప్పుడూ ఉంటారు. వారందరికీ అందనంత ఎత్తు ఎదిగాడు. ఆయన అంతి మయాత్ర దానికి సాక్ష్యం చెప్తుంది. లక్షలాది మంది తరలిరావడం బంధువు చనిపోతే రోధించినట్లు రోధించడం ఈ మధ్యకాలంలో ఎవరు చూసి ఉండరు. అదే గద్దర్ అంటే అందుకే ఆయనకు సరైన గౌరవం దక్కాలి. గద్దర్‌తో పాటు సామాజిక ఉద్యమాల్లో నేను కూడా భాగస్తుడిగా ఉండటం నేను గర్వపడుతున్నాను. ఆయన పేరు చిరస్థాయిగా నిలిచి ఉండేలా ట్యాంకు బండు ఒకపక్కన బుద్ధుడు మరో పక్కన అంబేద్కర్ నెక్లెస్ రోడ్‌లో ఆయన స్మారక మందిరాన్ని ఆయన పేరిట స్మారక స్థూపం జానపద సాంస్కృతిక యూనివర్సిటీ ఒకదాన్ని ప్రభుత్వం స్థాపించాలి. అంబేద్కర్ కోరుకున్నట్టు బోధించు, సమీకరించు, పోరాడు నినాదానికి స్వార్థకత నెరవేరుతదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆలోచన చేస్తుందని ఆశిద్దాం.ప్రజా యుద్ధనౌక గద్దర్ భౌతికంగా లేకపోయినా ఆయన పాటలు. మాటలు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు రాష్ట్రాల్లో మారు మ్రోగుతూనే ఉంటాయి. గద్దర్ అన్న జయంతి సందర్భంగా అన్నకు ఘన నివాళి.



- మన్నారం నాగరాజు
తెలంగాణ లోక్సత్తా పార్టీ
రాష్ట్ర అధ్యక్షుడు

## దశాబ్దం అయినా విభజన అంశాలు
# పరిష్కారం కావా?

దశాబ్దకాలంగా ఎపి పవిభజన హామీలు అమలు కావడం లేదని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల లేఖ రాశారు. ఏపీ పునర్విభజన చట్టంలోని హామీలు అమలు చేయలేదని అంశాల వారీగా వివరించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సంబంధించి పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లో పేర్కొన్న అపరిష్కృత వాగ్దానాలపై మీ దృష్టికి తీసుకువస్తున్నానంటూ లేఖలో పేర్కొన్నారు. విభజన జరిగిన ఒక దశాబ్దం తర్వాత కూడా ఏపీకి



రాజధాని నగరం లేకుండా చేశారని లేఖలో తెలిపారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, ఎన్నికల వాగ్దానాలను అమలు పరచలేదని వివరించారు.పదేళ్లు కావస్తున్నా నేటికీ ఒక్క హామీ కూడా నెరవేరలేదన్నారు. విభజన జరిగిన దశాబ్దం తర్వాత కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజలు మోసపోయారనేది వాస్తవమని చెప్పారు. నేడు, రాష్ట్రం గందరగోళం, నిస్సహాయత స్థితిలో ఉందన్నారు. ప్రత్యేక హోదా ఇస్తానని ఆనాటి ప్రధాని చెప్పారని.. ఇందుకు ఒక స్పష్టమైన ఉదాహరణ ఉందన్నారు. కానీ ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం ఈ డిమాండ్‌ను పూర్తిగా విస్మరించిందన్నారు. పర్యవసానంగా నేడు, ఒఖ పురోగతి, అభివృద్ధి లేకుండా పోయిందని వివరించారు. ఏపీకి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయలేదన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రాజెక్టు జాతీయ హోదాను నీరుగార్చయని మండిపడ్డారు. పోలవరం రాష్ట్ర ప్రజల హక్కు అని... ఈ రోజు ప్రాజెక్ట్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా ఉందన్నారు. ఈ అంశాలను 5.5 కోట్ల మంది ఆంధప్రదేశ్ ప్రజల తరపున తాము విజ్ఞప్తిని చేస్తున్నామని తెలిపారు. ఈ విషయాన్ని సీరియస్‌గా పరిగణించి ఈ వాగ్దానాలను నెరవేర్చాలని షర్మిల లేఖలో డిమాండ్ చేశారు.

# వేతన జీవులను వంచించిన కేంద్ర ప్రభుత్వం

## ఉద్యోగులను తీవ్రంగా నిరాశ పరచిన కేంద్ర బడ్జెట్

పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కార్పోరేట్, దళారీ బడ్జెట్ విద్యావైద్య రంగాలను, ఉద్యోగులను, కుటుంబ సంక్షేమం, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడలను విస్మరించిందని, బడా పారిశ్రామికవేత్తలకు, కోటీశ్వరులకు పెద్దపీట వేసే విధంగా ఉంది తప్ప సామాన్య, మధ్యతరగతి ప్రజలకు, ఉద్యోగులకు శరాఘాతంలా ఉందని, బడ్జెట్లో ఆదాయపు పన్ను మినహాయింపును పెంచక పోవడంతో ఉద్యోగులకు ఆదాయపు పన్ను భారంగా మారిందని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కస్తూరి కిషన్ ప్రసాద్ ఆరోపించారు.

ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని పెంచుతారని భారీగా ఆశలు పెట్టుకున్న వేతన జీవులు తీవ్ర నిరాశకు లోనయ్యారని టీయూటీఎఫ్ ప్రకటించింది. ఆదాయపు పన్ను శ్లాబులను, పొదుపు మొత్తాలపై ఇచ్చే రాయితీలను యదాతథంగా



కొనసాగిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. మందగమనం నుంచీ దేశాన్ని బయటపడేసేలా బడ్జెట్ ఉండాలని అంతా కోరుకున్నప్పటికినీ, రోజురోజుకు నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్ , గ్యాస్ ధరలు పెరిగి సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, ఆదాయపు పన్ను పరిమితిని ఐదు లక్షలకు పెంచాలని డిమాండ్ చేసిన బీజేపీ అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు కావస్తున్నా ఆదాయపన్ను చెల్లింపులను సులభతరం చేస్తాం అంటూనే, బడ్జెట్లో ఆదాయపు పన్ను మినహాయింపును పెంచకపోవడంతో ఉద్యోగుల పరిస్థితి మూల్గుతున్న నక్క మీద తాటి కాయ పడ్డట్టుగా ఉందని పేర్కొన్నారు.

ఉద్యోగులను ఈ బడ్జెట్ తీవ్రంగా నిరాశ పరచిందని, ఒక చేత్తో ఇచ్చి మరో చేతితో లాక్కునే విధమైన ఈ బడ్జెట్ ఉద్యోగులకు అశనిపాతంలా దాపురించిందని, పన్ను మినహాయింపును పెంచి, సేవింగ్స్ కు ప్రాధాన్యత ఇస్తే, మధ్య తరగతి ప్రజలు, చిరుద్యోగులు కొంత వరకు ఆదాయాన్ని మిగుల్చుకునే వారని, తద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెరిగి, పారిశ్రామిక ఉత్పత్తులకు డిమాండ్ పెరిగేదని, తద్వారా మరింత మందికి ఉపాధి అవకాశాలు లభించేవని, ఫలితంగా ఆర్థిక వ్యవస్థ చాలా మెరుగుపడే అవకాశాలు ఏర్పడేవని అన్నారు.



కస్తూరి కిషన్ ప్రసాద్,
జిల్లా అధ్యక్షులు,
తెలంగాణా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (TUTF), సూర్యాపేట జిల్లా శాఖ.



## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### - బాలానగర్ కాంగ్రెస్ నాయకులు

**కూకట్‌పల్లి, వెలుతురు:** కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ సూచన మేరకు ఇటీవల బాలానగర్ డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలు, కాలనీలో తమ దృష్టికి వచ్చిన సమస్యలపై రాత పూర్వకంగా బాలానగర్ కాంగ్రెస్ నాయకులు గురువారం బాలానగర్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్‌కు అందజేశారు. అందుకు ఆయన స్పందిస్తూ, సమ స్యలపై వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి సంబంధిత మంత్రుల సహాయంతో సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళ జనరల్ సెక్రటరీ పుష్పారెడ్డి, ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి, తిరుపతయ్య, పుట్టపక రాము, రాము తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**ఆల్విన్ కాలనీ, వెలుతురు:** శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలో గల దత్తాత్రయ కాలనీలో సీసీ రోడ్ల కొరకు గతంలో ముప్పై ఐదు లక్షల రూపాయల నిధులు మంజూరై, ఇప్పుడు నిర్మాణ పనులు జరుగుతున్న సీసీ రోడ్డును డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఏ.ఈ శ్రావణి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దత్తాత్రయ కాలనీలో సీసీ రోడ్ల కొరకు నిధులు మంజూరైన గల్లీలలో చాలా వరకు నిర్మాణ పనులు పూర్తయ్యాయని, మిగిలిఉన్న పెండింగ్ పనులను కూడా నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి



ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. పూర్తయిన సీసీ రోడ్లను మంచిగా క్యూరింగ్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్, సత్యనారాయణ, వెంకటేష్ గౌడ్, మురళి కృష్ణ, శ్రీధర్, శేఖర్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా పదవి భాద్యతలు చెట్టిన సిఐకి యుగంధర్ రెడ్డి శుభాకాంక్షలు..

**కూకట్‌పల్లి వెలుతురు:** బాలానగర్ పోలిష్ స్టేషన్ పరిధిలో నూతనంగా పదవి భాద్యతలు చెట్టిన సిఐని గురువారం ఎ.బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మర్యాద




పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్నకుమార్, మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, ఎస్ సి కన్వీనర్ జిల్లా శివ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## టంగుటూరు-మోకిల మధ్యలో బ్రిడ్జి పనులు తొందరలోనే పూర్తి చేస్తాం

### - చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బీమ్ భరత్

**శంకర్‌పల్లి ఫిబ్రవరి 1(వెలుతురు):** శంకర్ పల్లి మండల పరిధి లోని టంగుటూరు మొకిలా గ్రామాల మధ్య గల వంతెనను పరిశీలించండానికి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పమేనా భీమ్ భారత్ వచ్చి ఆ యొక్క పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వంతెన పనులు త్వరలో పూర్తి చేస్తాం అని అధికారులతో మాట్లాడి వంతెన పనులు త్వరలో ప్రారంభిస్తాం అని అన్నారు. ప్రభుత్వం మారటానికి పనులు ఆగటానికి ఎటువంటి సంబంధం ఉండదని అన్నారు. ప్రతి పక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్న ఈ సమస్యపై స్పందించకపోవడంపై మండి పడ్డారు. మేహిదిపట్నం నుండి టంగుటూరుకి బస్సు సౌకర్యం కల్పిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చింపుల సత్యనారాయణ రెడ్డి, టంగుటూరు గ్రామ ప్రెసిడెంట్ బద్దం రంగారెడ్డి, చేవెళ్ల సీనియర్ నాయకులు బద్దం కృష్ణ రెడ్డి, రాజి రెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదిరెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రాఘవేందర్,



పాండురంగరెడ్డి, రమేష్ అప్ప, నర్సిములు, అంతయ్య, విజయ్, పందు, కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా

# సత్వరమే పూర్తి చేయండి...

### - ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్‌పల్లి, వెలుతురు:** అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సత్వరమే పూర్తి చేయాలని కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. అల్లాపూర్ డివిజన్లోని సర్దార్ నగర్ లో గత కొన్ని రోజులుగా పెండింగ్లో ఉన్న రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ సబ్దర్ నగర్ లోని ఈ బ్లాక్ లో రోడ్డుకు దిగువ బాగాన ఉన్న మజీద్ వైపు లోతట్టు ఉండడం వలన రాబోయే వర్షాకాలంలో రోడ్డు వేసినట్లయితే మజీద్ వైపు ఇండ్లు మునిగిపోయే అవకాశం ఉంటుందని స్థానికులు సమస్యను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి రోడ్డుకు సమానంగా దిగువ భాగాన ఉన్న లోతట్టు ప్రాంతాన్ని సమానంగా చేయాలని ఎట్టి పరిస్థితిలోనూ వర్షపు నీరు డ్రైనేజ్ నీరు ఎక్కడ కూడా నిల్వ ఉండకుండా వెళ్లిపోవాలని ఆ విధంగా చర్యలు తీసుకుని రోడ్డు పనులను ముమ్మరం చేయాలని అధికారులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశించారు. అదేవిధంగా సర్దార్ నగర్ ఈ బ్లాక్‌లో మంచినీటి పైప్ లైన్ ను ఏర్పాటు చేసి కనెక్షన్లు మాత్రం ఇవ్వలేదని మహిళలు చెప్పారు. వెంటనే వాటర్ వర్క్సుతో అధికారులతో మాట్లాడి ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా వెంటనే మంచినీటి కనెక్షన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు గౌసుద్దీన్, వీరారెడ్డి, హమీద్, రియాజ్, బాబా, సలీం, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి

### శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

**శేర్లింగంపల్లి, వెలుతురు:** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని శాంతినగర్, బాగ్ అమీర్ కాలనీలో గురువారం స్థానికంగా నెల కొన్న ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారదిశగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అడుగులు వేస్తూ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, నల్ల సంజీవ రెడ్డి, రఘునందన్ రెడ్డి, వీరేందర్ గౌడ్, కున సత్యం గౌడ్, వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ బాషిపాక నాగమణి యాదగిరి, ఉప్పల విద్యా కల్పన, ఏకాంత్ గౌడ్, శాంతినగర్ అధ్యక్షుడు మురళి, సీనియర్ నాయకులు గుందడి యాదన్న, ప్రవీణ్, మహేందర్, దుర్గారాణి, వెంకట స్వామి,



సాగర్, మూకయ్య, రాఘవులు, షేక్ హయత్, పరశురాములు, రమేష్, యాకయ్, యూసుఫ్, మహిళలు లక్ష్మి, ప్రావీణా, శ్రావణి,



స్వప్న, అశోక్, శ్యాం, దుర్గాప్రసాద్, విష్ణు, రాజు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు యాత్ర విజయవంతం కోసం

# ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**రాజేంద్రనగర్ (వెలుతురు):** రాబోవు లోక్‌సభ ఎన్నికలలో భాగంగా బీజేపీ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభించే బస్సు యాత్ర విజయవంతం కోసం యాత్ర విధివిధానాల చర్చ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ జి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాత్ర రాష్ట్ర ప్రముఖ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ పాలుగోన్నారు క్లస్టర్ పరిధి లోని సంబంధిత ప్రతినిధులు శాతవాహన విజయ సంకల్ప యాత్రబస్సు యాత్ర ప్రారంభించడం జరిగింది ఈ క్లస్టర్ కింద కరీంనగర్ ,(పార్లమెంట్ )మెదక్ ,(పార్లమెంట్ )జైరాబాద్ , (పార్లమెంట్)చేవెళ్ల, (పార్లమెంట్)మీదుగా ఈ యాత్ర సాగనున్నది సంబంధించిన విభాగ విభాగాలు క్లస్టర్ ప్రబారి దుగ్గల్ల ప్రదీప్ కుమార్ బిజెపి బద్దం మైపాల్ రెడ్డి సహప్రముఖ , బొక్క బాల్ రెడ్డి విష్ణు పబ్లిసిటీ ఇంచార్జ్ మురళీధర్ పబ్లిక్ మీటింగ్ ఇంచార్జ్





శ్రీనివాస్ మహిపాల్ యాదవ్ రంజిత్ వ్యవస్థ ఇంచార్జ్ హేమావతి లీగల్ ఇంచార్జ్ భార్గవి, మల్లికార్జున్ ఈ నాలుగు పార్లమెంట్లో బస్సు యాత్రకు సంబంధించి శాఖలను కేటాయించడం జరిగింది ఈ యాత్ర ఫిబ్రవరి 10 నుంచి 21 వరకి పది రోజులు 60 మండలాలు 22 అసెంబ్లీలు మీదుగా యాత్ర ప్రారంభం కరీం నగర్ పార్లమెంట్, జైరాబాద్ పార్లమెంట్, మెదక్ పార్లమెంట్, మీదుగా చేవెళ్ల పార్లమెంట్ శేర్లింగంపల్లిలో స్టార్ట్ అవుతుంది రాజేందర్ నగర్ ,మహేశ్వరం ,చేవెళ్ల ,పరిగి ,తాండూర్, సమరూప్ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి సంబంధించి బిజెపి రాష్ట్ర కార్యాలయం ఈ సమావేశం జరిగింది ఈ సమావేశానికి సంఘటన మహామంత్రి చంద్రశేఖర్ జి, ప్రదీప్ కుమార్ , బంగారు శృతి ,భరత్ గౌడ్ ,గంగారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## చెరకు రైతులతో సమావేశమైన గోదావరి గంగా ఆగ్రో ప్రాడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధికారులు

**జహీరాబాద్, 01 ఫిబ్రవరి, వెలుతురు :** సంగారెడ్డి జిల్లా రాయికొండ్ మాడలం మాటూర్ గ్రామ శివారులో కొత్తగా ఏర్పాటు చేస్తున్న గోదావరి గంగా ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ( చక్కెర పరిశ్రమ) ఆధ్వర్యంలో న్యాల్కల్ మండలం మెటల్ కుంట మరియు రెజింతల్ గ్రామ రైతులతో సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశంలో కంపెనీ డైరక్టర్లు మహేశ్ బండారి, వెంకటేశ్ లు మాట్లాడుతూ మొదటి సంవత్సరం 2500 మెట్రిక్ టన్నులతో చక్కర కార్మగారం, రెండవ సంవత్సరం 5000 మెట్రిక్ టన్నులతో, ఇతనాల్ తయారీ మూడవ సంవత్సరం పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కెన్ మేనేజర్ సిహెచ్ రవిందర్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే సీజనకు గాను రైతులకు ఫ్యాక్టరీ తరపున లేబర్ మరియు రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. 70% మెకానికల్ హార్వెస్టింగ్ మరియు 30 శాతం లేబర్ తో కటింగ్ చేయిస్తామన్నారు. ప్లాంటేషన్ చేసిన ప్రతి రైతుకు రూ. 7000/- ఏడు వేల రూపాయలు మరియు రూ. 15000/- పదిహేను వేల రూపాయలు రుణ రూపేనా సోలార్ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు అవసరమగు వివిధ రకాల నర్సరీ మొక్కలు



అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్ బండారి, వెంకటేష్, కెన్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్స్ ఎం విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్, ఫీల్డ్ మెన్ సి శ్రీనివాస్ రెడ్డి మరియు రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు నగదు ప్రోత్సాహం

### బహుమతులు అందజేసిన మాజీ మంత్రి డా.ఏ చంద్రశేఖర్

**జహీరాబాద్, 01 ఫిబ్రవరి వెలుతురు:** సంగారెడ్డి జిల్లా జహీరా బాద్ నియోజకవర్గం మొగుడంపల్లి మండలం ఉప్పర్ పల్లి గిరిజన తండాలోని గిరిజనుల ఆరాధ్యదైవం మోతిమాత 29వ జాతర మహో త్సవం సందర్భంగా నిర్వహించిన టెన్నిస్ బాల్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు గురువారం మాజీ మంత్రి వర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్ బహుమతులను ప్రదానం చేసి నగదు ప్రోత్సాహం అందిం చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, క్రికెట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.





## మేడిపల్లి ఎస్సైపై పోలీస్‌స్టేషన్ ముందు హైదరాబాద్ కమిషనరేట్ కానిస్టేబుల్ నాగమణి ఆందోళన...

### మాపై తప్పుడు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించే ప్రయత్నం..

### సమగ్ర విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి..

**మేడిపల్లి వెలుతురు:**
తన భర్త వరుణ్ పై ల్యాండ్ తగాదా విషయంలో తప్పుడు ఎంఎల్సి సర్టిఫికేట్ సృష్టించి రిమాండ్ కు తరలించే ప్రయత్నం చేస్తున్న మేడిపల్లి ఎస్సై శివకుమార్.
ఎస్సై శివకుమార్ పై గతంలో సిపికి, DCP కి కంప్లైంట్ చేయడంతో తమపై కక్ష్య సాధింపు చర్యలు తీసుకుంటున్న ఎస్సై శివకుమార్. నా వద్ద వీడియో ఆధారాలు ఉన్నాయి.
మా పిటిషన్ ను ఎలాంటి పరిశీలించ కుండా మాపై తప్పుడు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించే ప్రయత్నం. ఒక పోలీస్ డిపార్ట్మెంట్ లో ఉన్న తనకే న్యాయం జరగకపోతే సామాన్య ప్రజలకు ఎలా న్యాయం చేస్తారు అని నాగమణి అవేదన. ఎస్సై శివకుమార్ చేసిన అవినీతి, తీసుకున్న లంచాల పై తన వద్ద ఆధారాలు ఉన్నాయని తెలిపిన కానిస్టేబుల్ నాగమణి
అధికారులు సమగ్ర విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి.

## వీఆర్కే సేవలు వెలకట్టలేనివి

**మేడిపల్లి, వెలుతురు:** ఆర్టీసీ సంస్థతో ప్రజలకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందని వీఆర్ కే రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఆర్టీసీ సీనియర్ అసిస్టెంట్ గా సేవలందించిన వీఆర్కే రెడ్డిని ఆ సంస్థ ప్రతినిధులు జూబ్లీ బస్ స్టేషన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఆర్టీసీ మనుగడ కోసం అహర్నిశలు కృషి చేశాడని కొనియాడారు..










ఆర్టీసీలో ఆయన లేని లోటును ఎవరూ పూడ్చలేనిరని అన్నారు. అనంతరం పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని ధరణి కాలనీలో బంధు మిత్రులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ అత్మీయ అమ్మేళనానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కౌడె పోచయ్య, మధుసూదన్ రెడ్డి, నాయకులు జావిద్ ఖాన్, బంధుమిత్రులు శ్రీకాంత్ రెడ్డి, రాజా, ప్రభు, శర్మ, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ (వెలుతురు): బీజేపీ రాష్ట్ర నాయకుడు బొక్క బాల్ రెడ్డి బిజెపి పార్టీ ఆఫీసులో చంద్రశేఖర్‌జి తెలంగాణ సంఘటన మంత్రిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది



### త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డికి

## ఆత్మీయ సన్మానం

**ఇబ్రహీంపట్నం, వెలుతురు:**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం వైష్ణవి గార్డెన్లో త్రిపుర గవర్నర్ నల్లి ఇంద్రసేనారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి నాయకులు కరాడి అనిల్ కుమార్, తుర్కయంజాల్ బిజెపి ఓబీసీ జనరల్ సెక్రెటరీ వడ్డగోని అంజయ్య గౌడ్, తక్కలపల్లి ఉపసర్పంచ్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.







### జహీరాబాద్ మండలం అల్గోల్ గ్రామంలో

# ఘనంగా 24వ పాత పంటల జాతర

**పంటల జాతరలో పాల్గొన్న అల్గోల్ గ్రామ సర్పంచ్ కొనింటి జ్యోతి మరియు గ్రామ పెద్దలు**

**జాతరలో పాల్గొన్న హైద్రాబాద్ సేంట్ మేరిస్ కాలేజ్ విద్యార్థులు**

**జహీరాబాద్, 01 ఫిబ్రవరి, వెలుతురు :**
24వ పాత పంటల జాతరలో భాగంగా గురువారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని అల్గోల్ గ్రామంలో జరిగింది. ఈ జాతరలో అల్గోల్ గ్రామ సర్పంచ్ కొనింటి జ్యోతి మరియు గ్రామ పెద్దలు జాతర బండ్లకు పూజలు చేసి ఊరేగింపును ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, మహిళా సంఘం మెంబర్లు తదితరులు పాల్గొన్నారు. వినయ్ కుమార్, జాతర కోఆర్డినేటర్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా పాత పంటల జాతరను జరుపుకుంటున్నాము. గత సంవత్సరం ఈ చిరుధాన్యాల పంటలను గురించి ఐక్యారాజ్య సమితి మరియు ప్రభుత్వం 2023 సంవత్సరాని చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం జరిగింది. ఇప్పుడు అందరు డాక్టర్లు కూడా ఈ చిరుధాన్యాల తిండి తినమని చెప్పుతున్నారు. ఈ తిండిలో అన్ని రకాల పోషకాలు దొరుకుతాయి, అంతే కాకుండా ఈ పంటలను పండించడం వల్లన వాతావరణాన్ని కాపాడిన వారిమౌతాము, భూమికి బలం చేకూరుతుంది, పశువులకు కూడా మోత లభిస్తుంది, ప్రస్తుతం రసాయాన ఎరువులతో పండించిన పంటల తిండి తినడం వలస అనేక రోగాలు వస్తున్నాయి. ప్రభుత్వం విరుధాన్యాల పంటలకు ప్రత్యేకంగా లాగోడ్ ఇవ్వాలి. ఇతర రైతులకు రైతుభందు ఎ విధంగా ఇస్తున్నారో అదే విధంగా చిరుధాన్యాలు పండించే రైతులకు ప్రత్యేకంగా ఆర్థిక సహాయం ఇవ్వాలి. ఈ విధంగా ఇచ్చినట్లైతే ఎక్కువ విస్తీర్ణంలో పండించే అవకాశం ఉంటుంది, ప్రభుత్వం ఈ పంటలకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, పంట భీమా కూడా ఇవ్వాలని అన్నారు. కొనింటి జ్యోతి, సర్పంచ్ మాట్లాడుతూ చిన్న వయస్సు వాళ్ళు ఈ చిరుధాన్యాలను మరిచిపోతున్నారు. ఈ జాతర చేయడం వల్ల అందరికి అవగాహన కలుగుతుంది. ఈ చిరుధాన్యాల రైతులను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి, ఈ రైతులకు పోత్సహించాల్సి అవసరం ఎంతో ఉంది అని తెలిపినారు. స్కూల్ ఉపాధ్యాయులు గారు మాట్లాడుతూ పిల్లలకు చిరుధాన్యాల మీద అవగాహన కల్పించడం చాలా మంచిగా అనిపిస్తుంది. మా స్కూల్ పిల్లలకు చిరుధాన్యాల గురించి డిడియస్ వారు వాటి ప్రాముఖ్యతను గురించి వివరించాలని కోరారు.
గ్రామ సూపర్వైజర్ ఎన్, నర్సమ్మ మాట్లాడుతూ చిరుధాన్యాల తిండి వలన ఆరోగ్యం మంచిగ ఉంటుంది, ఇదే తిండి తినాలి, దీని వల్లన షుగర్, బి.పి. రోగాలు కంట్రోల్ అవుతాయి అని చెప్పినారు.
ఈ జాతరను చూడడానికి హైద్రాబాద్ నుండి సేంట్ మేరిస్ కాలేజ్ విద్యార్థులు 50 మంది, సత్య షోదక యువజన సంఘం రైతులు సంగారెడ్డి నుండి రావడం జరిగింది. సత్య షోదక యువజన సంఘం రైతులు మాట్లాడుతూ మేము కూడా మా యువజన సంఘం ద్వారా మా చుట్టు ప్రక్కల గ్రామాల్లోని రైతులు ఈ చిరుధాన్యాలు పండించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సూపర్వైజర్ ఎన్. నర్సమ్మ, డిడియస్ సిబ్బంది మంజుల, పూలమ్మ, విజయలక్ష్మి, లక్ష్మమ్మ, చంద్రమ్మ, జనరల్ నర్సమ్మ, కమలమ్మ, మొగులమ్మ, చిన్న నర్సమ్మ, చిన్న చంద్రమ్మ, బాలయ్య, సురేష్, వినయ్ కుమార్ మరియు వివిధ గ్రామాలకు చెందిన మహిళా రైతులు, డిడియస్ మహిళా సంఘం మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.





## సర్పంచులకు ఎంపీపీ ఆద్వర్యంలో ఘన వీడ్కోలు

**కొల్చారం ఫిబ్రవరి 1 (వెలుతురు న్యూస్) :**
సర్పంచుల పదవీకాలం ముగిసిన సందర్భంగా కొల్చారం మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులకు ఎంపీపీ మంజుల కాశీనాథ్ ఘనంగా వీడ్కోలు పలికారు. మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం లోని రైతు వేదిక ప్రాంగణంలో ఎంపీపీ మంజులాకాశీనాథ్ సర్పంచులకు వీడుకోలు సమావేశ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్, తహసిల్దార్ గఫర్ మియా, ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఎస్సై మహమ్మద్ గౌస్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్లను ఆహ్వానించి, కార్యక్రమానికి వచ్చిన అతిథులతో కలిసి వారికి శాలువాలతో ఘన సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల పాలనా కాలంలో సర్పంచులు ఎన్నో సమస్యలకు ఎదురొడ్డి సమర్థవంతమైన పాలన సాగించారన్నారు. పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, నూతన పంచాయతీ భవనాల నిర్మాణం వంటి కొత్త అభివృద్ధి పనులు జరిపించిన ఘనత ఇప్పటి సర్పంచులకే దక్కింద న్నారు. రాజకీయంగా జెడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు అంతా కలిసి ఒక రాజకీయ కుటుంబం గా కొల్చారం మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించామన్నారు. సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఉష్ణోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నిధులు లేకున్నా అప్పులు తెచ్చి పోటీపడి అభివృద్ధి పనులు చేశామని, వెంటనే సర్పంచ్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. అనంతరం జడ్పిటిసి ముత్యం గారు మేఘమాల సంతోష్ కుమార్, తహసిల్దార్ గఫర్ మియా, ఎస్సై మహమ్మద్ గౌస్‌లు సర్పంచులకు అభినందనలు తెలియజేశారు. సర్పంచులు ఎంపీపీ మంజుల కాశీనాథ్ తో పాటు జడ్పిటిసి, తహసిల్దార్, ఎస్సై, ఎంపీడీవో లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల



కాశీనాథ్, జెడ్పిటిసి ముత్యం గారు మేఘమాల సంతోష్ కుమార్, తహసీల్దార్ మహమ్మద్ గఫర్ మియా, ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఎస్సై మహమ్మద్ గౌస్, అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## "బేటి బచావో బేటి పడావో" పై విద్యార్థులకు అవగాహన సదస్సు

**కొల్చారం ఫిబ్రవరి 1 (వెలుతురు న్యూస్):**
మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మెదక్ మిషన్ శక్తి మహిళా సాధికారత కేంద్రం సంస్థ నుండి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఫైనాన్షియల్ లిటిల్ రమేష్, జెండర్ స్పెషలిస్ట్ నాగమణి, కవితలు మండల కేంద్రమైన కుల్చారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చారు.
ఈ సందర్భంగా వారు విద్యార్థులకు మహిళలపై, బాలికలపై





జరిగే అత్యాచారాలు, గృహహింస, వరకట్న వేధింపులు, బాలికల అక్రమ రవాణ వంటి దురాగతాలపై అవగాహన కల్పించారు. ఆడపిల్లలను చదివిద్దాం ఆడపిల్లలను రక్షిద్దాం అంటూ పిలుపునిచ్చారు. బాలికలకు, మహిళలకు అత్యవసర సమయంలో ఉపయోగపడే 181, 1098, 100 వంటి టోల్ ఫ్రీ నెంబర్లను తెలియజేశారు.
విద్యార్థులకు ప్రొజెక్టర్‌తో ఫోక్సో యాక్ట్ 2012 చట్టం, చైల్డ్ మ్యారేజేస్ పై వీడియోల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## రక్తసంబంధం

చంద్రపురి గ్రామంలో వరదయ్య, మల్లయ్య అనే ఇద్దరు అన్న దమ్ములు ఉండేవారు. వారిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేంత కోపం ఉండేది. చిన్నప్పుడు బాగానే కలిసి ఉండేవారు. కుటుంబం పెద్దది కాగానే గొడవలతో దూరమయ్యారు. ఇప్పుడు ఒకరికొకరు ముఖం చూసుకున్న దాఖలాలు లేనేలేవు. వారి లాగానే వారి పిల్లలు కూడా మాట్లాడుకునేవారు కాదు. పిల్లల స్నేహితులు కూడా వేరువేరు గ్రూపులుగా ఉండేవారు. వరదయ్య గ్రూపులో చేరితే, మల్లయ్య గ్రూప్ వారు మాట్లాడే వారు కాదు. మల్లయ్య గ్రూపులో చేరితే, వరదయ్య గ్రూప్ వారు మాట్లాడేవారు కాదు. రాను రాను రెండు గ్రూపులుగా గ్రామం ఏర్పాటు కాసాగింది.

గామస్థులకు ఏం చేయాలో పాలు పోవడం లేదు. వరదయ్య, మల్లయ్య కుటుంబ సభ్యులు మాట్లాడుకోవడమే కాకుండా, వారి వైపు ఉన్న వారు సైతం కుటుంబ సభ్యుల బంధాలకు దూరమవుతున్నారు. ఇప్పుడు రెండు కుటుంబాల మధ్య ఉన్న సమస్య గ్రామ సమస్యగా మారింది. పది రోజులు పస్తులున్నా సరే కానీ, ఎదుటి గ్రూప్ వారి సాయం తీసుకోవడం లేదు.

చంద్రపురి గ్రామం నుంచి చదువులకై పట్నం వెళ్లిన రవికాంత్ పెద్ద డాక్టర్ గా పేరు తెచ్చుకున్నాడు. సెలవులలో చంద్రపురి గ్రామానికి వచ్చి, సమస్యను అవగతం చేసుకున్నాడు. ఒక్కరోజులో తిరిగి పట్నం వెళ్లాలనుకున్న రవికాంత్ వారం రోజులపాటు గ్రామంలోనే ఉన్నాడు. తాను అనుకున్న సమయం రానే వచ్చింది. ఓ రోజు వరదయ్య చిన్నపాటి అనారోగ్య సమస్యతో రవికాంత్ వద్దకు వచ్చాడు. రవికాంత్ వరదయ్యను పరీక్షించి నీకు రక్తం బాగా తక్కువగా ఉంది. త్వరగా నీకు కొత్త రక్తం ఎక్కించాలి. రేపు నేను పట్నం వెళ్తున్నాను. నీతో పాటు నీ గ్రూప్ రక్తం ఉన్న వ్యక్తితో పట్నం రావాలన్నారు. వరదయ్యకు కొత్త రక్తం ఎక్కించాలన్నమాట ఈ నోటా ఆ నోట గ్రామమంతా తెలిసింది.

మరుసటి రోజు ఉదయం రవికాంత్ పట్నం తయారయ్యాడు. రవికాంత్ తో పట్నం వెళ్లడానికి వరదయ్య వచ్చాడు. వరదయ్యతో పాటు పట్నం వచ్చి రక్తం ఇవ్వడానికి తమ్ముడు మల్లయ్య నిల్చున్నాడు. వరదయ్య, మల్లయ్యలు ఇద్దరు పట్నం బయలుదేరడం చూసి గ్రామస్తులందరూ అవాక్కయ్యారు. బాబూ రవికాంత్! చిన్నప్పుడు నా కాలికి ఎన్నోసార్లు గాయమయితే మా అన్న కాలికి పసరు పూసి, కట్టు కట్టిండు. ఇప్పుడు మా అన్నకు రక్తమవసరమైతే నేనే ఇచ్చి రుణం తీర్చుకుంటానని మల్లయ్య అన్నాడు. మా కుటుంబం వేరుగా ఉండడం మూలంగా గ్రామం రెండు గ్రూపులు అయింది. అన్ని పక్కన పెడుదాం. మా అన్న వరదయ్యను రక్షించండని మల్లయ్య అన్నాడు. వరదయ్య కూడా తన తప్పును తెలుసుకున్నాడు. తమ్ముడు మల్లయ్యను కౌగిలించుకున్నాడు. డాక్టర్ రవికాంత్ వరదయ్య కు మందు గోలీలు ఇచ్చి, మీ ఆరోగ్యం బాగానే ఉంది. మీకు ఈ సమయంలో కావాల్సింది. రక్తం శరీరంలో ఎక్కించుకోవడం కాదు. రక్తసంబంధికులతో కలిసి ఉండడం అని అన్నాడు. వరదయ్య, మల్లయ్యలతో పాటు గ్రామస్తులంతా కూడా తమ తప్పును తెలుసుకొని కలిసి జీవించసాగారు. చిన్నవాడైనా రవికాంత్ గ్రామ గ్రూపుల సమస్య తీర్చినందుకు అభినందనలు తెలిపారు.



- ఉండ్రాళ్ళ రాజేశం
సిద్దిపేట
9966946084



# తిమ్మాయపల్లి గ్రామంలో ఘనంగా నాభిశీల సీతాలదేవి బొడ్రాయి మొదటి వార్షికోత్సవం

**నంగునూరు మండలం వెలుతురు ఫిబ్రవరి01:**
నంగునూరు మండల తిమ్మాయిపల్లి గ్రామంలో బొడ్రాయి 11 నెలల్లో చేసే మారు పండుగలో భాగంగా గ్రామస్తులందరూ మొదటగా పోచమ్మకు బోనాలు సమర్పించి అనంతరం నాభిశీల బొడ్రాయికి గ్రామ ఆడపడుచులు డప్పుచప్పులతో డీజే పాటలతో భక్తిశ్రద్ధలతో బొడ్రాయికి నీళ్లు పోయడం జరిగింది అనంతరం నాభి శిల బొడ్రాయికి బోనాలు చేసి భక్తిశ్రద్ధలతో బోనం సమర్పిం చడం జరిగింది అనంతరం సర్పంచ్ బొడ్రాయి కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని పాడిపంటలతో ఆయారోగ్యాలతో ఉండాలని పోచమ్మకు బొడ్రాకి బోనాల సమర్పించడం జరిగిందని అన్నారు.
ఈ కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు ఎత్తున గ్రామస్తులు గ్రామ మహిళలు ఆడపడుచులు బొడ్రాయి కమిటీ నిర్వాకులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులపై హరీష్ రావు ప్రత్యేక శ్రద్ధ

### పట్టణ బిఆర్ఎస్వి అధికార ప్రతినిధి మెరుగు మాధవ్

**సిద్దిపేట టౌన్, వెలుతురు ఫిబ్రవరి01:** సిద్దిపేట పట్టణం 1వ వార్డులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు హరీష్ రావు విద్యార్థుల మీద ఉన్న ప్రేమతో






తన స్వంత డబ్బులతో డిజిటల్ కంటెంట్ పుస్తకాలను అందజేస్తున్నారు ఈ డిజిటల్ కంటెంట్ పుస్తకాలను సద్వినియోగం చేసుకొని పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు 10/10 %తూా% తో పాటు 100% ఉత్తీర్ణత సాధించాలని సిద్దిపేట నియోజకవర్గన్ని మొదటి స్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల ఉపాధ్యాయులు రాజిరెడ్డి భాస్కర్ బిఆర్ఎస్వి నేతలు పోతుల నరేష్ బోండ్ల వాసు రాజశేఖర్ చింటూ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచును వార్డు సభ్యులను సన్మానించిన గ్రామస్తులు

**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 01:**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని తుర్కాపల్లి గ్రామ సర్పంచ్ స్రవంతి పరమేష్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను గురువారం గ్రామస్తులు శాలువ, పూలమాలలతో సన్మానించారు. తుర్కాపల్లి అనగానే గుర్తుకు వచ్చే పేరు పరమేష్. అంతగా ప్రజలలో గుర్తింపు సంపాదించారు.




గత 3 పర్యాయముల నుండి భార్య భర్తలనే గ్రామస్తులు సర్పంచుగా ఎన్నుకుంటున్నారు. గురువారంతో ఆమె పదవికాలం ముగియడం వల్ల గ్రామస్తులు సన్మానించారు.

# మేడిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన మాటూరి శ్రీనివాస్ గౌడ్

**మేడిపల్లి, వెలుతురు, ఫిబ్రవరి 01:** మేడిపల్లి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఛాంబర్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ గోవింద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాచకొండ మీడియా క్లబ్ ఫౌండర్ (అధ్యక్షులు) మాటూరి శ్రీనివాస్ గౌడ్, సభ్యులు నర్సింగోజు నందీష్ కుమార్.







# నంబర్ ప్లేట్లపై మెగా వెహికల్ చెకింగ్ నిర్వహించిన జహీరాబాద్ పోలీసులు

### తనిఖీలలో పట్టుబడ్డ 89 వాహనాలు

### రూ. 89,500 రూపాయలు జరిమానా విధించిన పోలీస్ అధికారులు :

### డిఎస్పీ వి. రఘు వెల్లడి

**జహీరాబాద్, 01 ఫిబ్రవరి వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని పట్టణ పోలీస్ స్టేషన్, ఆర్టీసీ బస్ స్టేషన్ మరియు జెసి బ్రదర్ షో రోమ్ ముందు జహీరాబాద్ డిఎస్పీ వి. రఘు ఆద్వర్యంలో జహీరాబద్ టౌన్ సర్కిల్ సిఐ ఆర్. రవి, జహీరాబాద్ టౌన్ ఎస్ ఐ కె.శ్రీకాంత్, శ్రీ. శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ రూరల్ ఎస్ ఐ ప్రసాద్ రావు, చిరగ్పల్లి ఎస్ ఐ టి. నరేశ్ మరియు కోహీర్ ఎస్ఐ సి హెచ్ విట్టల్ వారి వారి సిబ్బంది తో నాలుగు టీమ్ లు గా ఏర్పడి మెగా వెహికల్ చెకింగ్ చెయడం జరిగింది. ఈ సందర్భంగా జహీరాబాద్ సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్ డిఎస్పీ వి. రఘు తెలిపిన సమాచారం ప్రకారం....సంగారెడ్డి జిల్లా ఎస్ పి చెన్నూరి రూపేష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు గురువారం 1వ ఫిబ్రవరి, 2024 సమయం మద్యాహ్నం 1.00 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జహీరాబాద్ పోలీస్ సబ్-డివిజనల్ పరిధిలోని పోలీస్ అధికారులు మరియు వారి వారి సిబ్బంది తో నాలుగు టీమ్ లు గా ఏర్పడి వాహన తనికీలు చేసి సరైన నంబర్ ప్లేట్లు లేని వాహనాలు, సక్రమంగా లేని నెంబర్ ప్లేట్స్ వాహనాలు, ఈ చలన పెండింగ్ ఉన్న వాహనాలు తనిఖీ చేసి, పెండింగ్ చలనాలు వాహనదారుల నుండి కట్టించడం జరిగినదని తెలిపారు. ఇట్టి మెగా వెహికల్ చెకింగ్ లో మొత్తం (89 ) వాహనాలు తనిఖీ చేసి రూ. 89.500/- ఏనుబై తొమ్మిది వేల అయిదు వందల రూపాయలు చలానరూపంలో కట్టించనైనదని తెలిపారు. ఇట్టి ఈ చలాన విషయంలో ప్రభుత్వం వాహందారులకు 80% రాయితీ ఇవ్వడం జరిగినది, వాహనదారులు తమ వాహనాల యొక్క పెండింగ్ చాలనులు గడువు లోపల చెల్లించి ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొగలరని వారు విజ్ఞప్తి చేశారు. ఇతర ప్రాంతాలనుండి అనగా హైదరాబాద్, సంగారెడ్డి, వికారాబాద్, నారాయనఖేడ్, బీదర్ పట్టణాలనుండి వాహనాలును దొంగిలించుకొని వచ్చి నంబర్ ప్లేట్ లు లేకుండా తిప్పుచున్నారని సమాచారం మేరకు ఇట్టి వాహన తనిఖీని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించనైనదని వారు తెలిపారు.

# ఇస్లాంపూర్ ప్రజల సేవకే నా జీవితం అంకితం

### ఇస్లాంపూర్ రామలింగేశ్వర స్వామి సాక్షిగా 24 గంటలు, 365 రోజులు సేవ చేస్తా

### ఐదెళ్ళలో ఎంతో అభివృద్ధి చేశా, మళ్ళీ అవకాశం ఇవ్వండి ప్రతిరోజు అందుబాటులో ఉంటా

### ప్రజలే నా దేవుళ్ళు, ప్రజల కోసమే బ్రతుకుతా

### ప్రజలే నా ఊపిరి ప్రజలే నా శ్వాస ప్రజలే నాకు శాశ్వతం

### ఇస్లాంపూర్ సర్పంచ్ జంగం సుకన్య రమేష్



**వెలుతురు జేజపట్నం, ఇస్లాంపూర్, తూప్రాన్, ఫిబ్రవరి 01:**
ఇస్లాంపూర్ ప్రజల సేవకే నా జీవితం అంకితం ఇస్లాంపూర్ రామలింగేశ్వర స్వామి సాక్షిగా 24 గంటలు, 365 రోజులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తా, ఐదెళ్ళలో ఎంతో అభివృద్ధి చేశా, మళ్ళీ అవకాశం ఇవ్వండి మరింత బాధ్యత గా మానవత్వంతో మరింత అభివృద్ధి చేసి చూపిస్తా, ప్రజలే నా దేవుళ్ళు, ప్రజల కోసమే బ్రతుకుతా, ప్రజలే నా ఊపిరి ప్రజలే నా శ్వాస ప్రజలే నాకు శాశ్వతం అని ఇస్లాంపూర్ సర్పంచ్ జంగం సుకన్య రమేష్ తెలిపారు. బుధవారం ఉదయం తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామ పంచాయతీ పాలక వర్గం తో కలిసి ఐదెళ్ళ పాలన విజయోత్సవ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి అధికారి శ్రీమతి అరుంధతి హాజరై సర్పంచ్ జంగం సుకన్య రమేష్ ను పాలక వర్గం సభ్యులను ఘనంగా శాలువాలతో సన్మానించి సత్కరించి పాలక మండలి ఫోటోలను బహూకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జంగం సుకన్య రమేష్ మాట్లాడుతూ ఐదేళ్ల లో సాధించిన ప్రగతి వివరించారు. ఊరు కోసం, ఊరి ప్రజల కోసం చిర స్తాయిగా గుర్తుండేలా 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా అంబులెన్స్ వాహనం ఏర్పాటు చేసి ఆపతికి సంపతికి నిలబడి ఉత్తమ సేవలందించిన జంగం రమేష్ ను ప్రజలనుంచి శభాష్ రమేష్ అని మంచి పేరు తెచ్చుకున్న ఈ ఘనత ఇస్లాంపూర్ ప్రజలకే అంకితం అన్నారు. ప్రజలు ఆదరించి అభిమానించి మరో సారి అవకాశం కల్పిస్తే భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి ప్రజా సేవకు పునరంకితం అవుతా అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గజ్జెల లక్ష్మన్, వార్డు సభ్యులు కొండాపురం పుష్పమ్మ కిష్టయ్య, బెస్త వీరమని లక్ష్మయ్య, కుంట రవీందర్, జోడు అనసూయ గొనేష్, కుమ్మరి మల్లమ్మ మల్లేష్, ఆకుల కృష్ణ, లంబాడీ వాంకుడొత్ జయరామ్ నాయక్, జడ్పీటిసి సత్యనారాయణ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు కుమ్మరి నర్సింలు, విద్యా కమిటీ చైర్మన్, ఆలయ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, యూత్ కమిటీ అధ్యక్షులు పోటరి శ్రీశైలం, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొని సర్పంచ్ జంగం సుకన్య రమేష్ ను, పాలక వర్గం సభ్యులను హృదయ పూర్వక అభినందనలు తెలిపి ఆశీర్వదించి ఐదెళ్ళ పాలన అద్భుతం అమోఘం అపూర్వం అనంతం అని వారి సేవలను కీర్తించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ జంగం రమేష్ కు హితోపదేశం చేశారు. భారం వేసి నీపనులు చేస్తూవెళ్లు, దైవం అన్నింటిలోనూ నీకు అండగా నిలుస్తాడు. నీ సంతోషాలను ఎవరితో పంచుకోవాలని చూస్తున్నావో వారు నీకు మంచి స్నేహితులు. నీ బాధలను ఎవరితో పంచుకోవాలని చూస్తున్నావో వారే నీ ఆత్మీయులు. అశయం లేని జీవితం, విశ్వాసం లేని మాటలు పట్టుదల లేని పనులు ఎప్పటికీ కొరగావు. మాట చాలా శక్తివంతమైనది. అర్థం కాకపోతే మరొక్కసారి అడిగి తెలుసుకోవడంలో తప్పులేదు. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే కొన్ని మంచి పనులు చేసి ప్రజా ఆదరణ పొందాలని సూచించారు.

# పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

### బిఆర్ఎస్వి యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు బంగారు వెంకటేష్..


**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పరిధిలో అర్హులైన పట్టభద్రులు ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలని బిఆర్ఎస్వి యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు బంగారు వెంకటేష్ సూచించారు. పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రుల ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని నవంబర్ 01 - 2020 వరకు డిగ్రీ పూర్తి చేసిన ప్రతీ పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన పట్టభద్రులు కూడా మీ మండల తహశీల్దార్ కార్యాలయంలో కావాల్సిన పత్రాలు సమర్పించి ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు.
ఎమ్మెల్సీ ఓటర్ గా నమోదు చేసుకోవడానికి కావలసిన పత్రాలు ఆధార్ కార్డు, డిగ్రీ ప్రొవిషనల్ సర్టిఫికెట్ జిరాక్స్, ఓటర్ ఐడి జిరాక్స్, పాస్ ఫోటో ముఖ్యంగా 2020 నవంబర్ 1 తేదీ నాటి కంటే ముందే డిగ్రీ పాస్ అయి ఉన్నవారే అర్హులని కాబట్టి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకొని తమ ఓటును సద్వినియోగించుకోవలని రాజకీయ పార్టీలు, నాయకులు , విద్యార్థి , యువజన సంఘాల ప్రతినిధులు అవగాహన కల్పించాలన్నారు.
ఫిబ్రవరి 6 వ తేదీ వరకు ఓటు నమెదు దరఖాస్తు స్వీకరణ జరుగుతుందని తెలిపారు.



# పాన్ షాప్‌లలో విచ్చలవిడిగా గంజాయి చాక్లెట్ల అమ్మకాలు

### తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్‌ను అరికట్టండి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ట్విట్టర్ ద్వారా కోరిన బాలల హక్కుల సంక్షేమ సంఘం



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 01:**
రాష్ట్రంలో పెరిగిపోతున్న గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడి అమ్మకాలను అరికట్టాలని సీఎం రేవంత్ రెడ్డిని బాలల హక్కుల సంక్షేమ సంఘం ఒక ప్రకటనలో కోరింది.
రాష్ట్రంలోకి కొకైన్, హెరాయిన్, గంజాయి,ఎల్ ఎస్ డీ వంటి డ్రగ్స్ రవాణా ఎక్కువైందని, స్థానికంగా గంజాయి చాక్లెట్స్ దొంగచాటుగా పాన్ షాప్ లలో అమ్ముతున్నారని దీంతో యువత, విద్యార్థులు చేడుమార్గంలో పయనిస్తున్నారు. అమాయకులైన పాఠశాల స్థాయి విద్యార్థులకు కూడా ప్రలోభాలకు గురిచేసి ఉచితంగా ఈ గంజాయి చాక్లెట్స్ ఎర వేస్తున్నారు. వారు ఈ చాక్లెట్స్ కు అలవాటు పడ్డాక వాళ్లని ఏజెంట్లుగా, సరఫరా దారులుగా వాడుకుంటూ మాదక ద్రవ్యాల సరఫరా కోసం పెద్ద నెట్వర్క్ ఏర్పరచుకుంటు న్నారు. దీనితో పట్టణ ప్రాంతాల నుండి గ్రామీణ ప్రాంతాల వరకు నేడు యువత మద్యం మత్తులో జోగుతున్నది. గంజాయికి బానిసైన యువత అసాంఘిక కార్యాకలాపాలకు పాల్పడుతు న్నారు. హైదరాబాద్‌లో బాలికపై అత్యాచారం చేసింది కూడా గంజాయి ట్రాఫికర్ లే కావటం గమనార్హం ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో దాడులు చేస్తూ కేసులు నమోదు చేస్తున్నా.. అవి సరిపోవటం లేదు. మాదకద్రవ్యాల వాడకాన్ని నివారించేలా ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిం చాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా గుండు కిష్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ కోరారు. ఒకప్పుడు ఎయిడ్స్ మహమ్మారి గూర్చి ఎలా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేశారో అలానే యుద్ధప్రాతిపదికన ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి. అప్పుడే ప్రజల్లో, యువతలో, విద్యార్థుల్లో అవగాహన కలిగి వీటికి దూరంగా వుండే అవకాశం ఉంటుంది. అత్యంత ప్రాధాన్యతా అంశంగా డ్రగ్స్, గంజాయి సరఫరా దారుల పై ఉక్కు పాదం మోపినప్పుడే ఈ మహమ్మారిని అదుపులో ఉంచడం సాధ్యం అవుతుంది.






# పన్నుల విధానం యధాతథం

**ఎలాంటి వెసలుబాటు చూపని నిర్మల**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(వెలుతురు):**
ఉద్యోగుల పన్నుల విధానంలో ఎలాంటి మార్పు లేకుండానే నిర్మలా సీతారమన్ తన మధ్యంతర బడ్జెట్ ప్రతిపాదనలను ప్రతిపాదించారు. అసలు పన్ను విధానంలోనే ఎలాంటి మార్పులు చేయలేదు ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్. గత ఏడాది ఉన్న విధానాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. దిగుమతి, ఎగుమతి సుంకాల్లోనూ మార్పు లేదు.. ఉద్యోగులు, వ్యాపారులు కట్టే ఆదాయ పన్ను స్లాబుల్లోనూ మార్పు లేదు.. యధాతథంగా కొనసాగనున్నట్లు ప్రకటించారు. గత బడ్జెట్లో ప్రకటించిన విధంగా స్టాండర్డ్ డిడక్షన్ అనేది 50 వేలు నుంచి 75 వేల రూపాయలకు పెంపు 2024 మార్చి నుంచి అమల్లోకి వస్తుందని.. కొత్తగా స్లాబ్ రేట్లను మార్చటం లేదని వెల్లడించారామె. ప్రస్తుతం ఉన్న పన్నుల విధానంలో ఎలాంటి మార్పులు చేయటం లేదని వెల్లడించారామె. అయినా కూడా ప్రత్యక్ష పన్నులు మూడు రెట్లు పెరిగాయని.. ఇందుకు పన్ను చెల్లింపుదారులకు అభినందలు తెలిపారామె. కార్పొరేట్ ట్యాక్స్ 30 నుంచి 22 శాతానికి తగ్గింపు అనేది గత బ్జడెట్ లో తీసుకున్న నిర్ణయం అని.. అది అమల్లోకి వస్తుందని.. కొత్తగా కార్పొరేట్ ట్యాక్సుల్లో మార్పులు చేయటం లేదని స్పష్టం చేశారామె.
ప్రత్యక్ష, పరోక్ష పన్నుల విధానంలో ఎలాంటి మార్పులు లేవని ఖరాఖండిగా స్పష్టం చేశారు ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్. ఎన్నికల ముందు తాత్కాలిక బడ్జెట్ కావడంతో ఆర్థిక మంత్రి కొత్త ప్రతిపాదనలు చేయకుండా శాఖలవారీ కేటాయింపులకే పరిమితమయ్యారు.

# ఆదాయపన్ను విధానం యధాతథం

**పన్నుల స్లాబుల్లో కనిపించని మార్పులు**

**రూ.7 లక్షల ఆదాయం వరకూ మినహాయింపు**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(వెలుతురు):** ఆదాయ పన్ను వర్గాలకు నిర్మలా సీతారామన్ తాత్కాలిక బడ్జెట్లో ఉపశమనం కలిగించే ఎలాంటి ప్రకటన చేయలేదు. ప్రస్తుత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు లేవని తెలిపారు. గత ఏడాది ప్రతిపాదించిన కొత్త పన్ను విధానమే ఈసారి కూడా కొనసాగుతుందని, రూ.7 లక్షల వరకూ ఎలాంటి పన్ను భారం ఉండదని చెప్పారు. ప్రత్యక్ష, పరోక్ష, దిగుమతి సుంకాలకు పాత పన్ను విధానమే కొనసాగుతుందని తెలిపారు. గత పదేళ్లుగా ప్రత్యక్ష పన్నుల వసూళ్లు మూడు రెట్లు పెరిగింది. రిటర్న్ 2.4 రెట్లు పెరిగాయి. పన్ను చెల్లింపుదారుల వాటాను దేశ సంక్షేమం, ప్రజల సంక్షేమానికి తెలివిగా ఖర్చుచేస్తామని వారికి హామీ ఇస్తున్నాను. పన్ను చెల్లింపుదారులు ఇస్తున్న సపోర్ట్‌కు అభినందిస్తున్నాను. ప్రభుత్వం పన్ను రేట్లను హేతుబద్ధం చేసింది. కొత్త పన్నుల పథకం కింద, రూ.7 లక్షల ఆదాయం వరకూ ఎలాంటి పన్ను ఉండదు. ఇందుకు ఎలాంటి పొదుపు, పెట్టుబడులతో పని ఉండదు. అంతకు మించి ఆదాయం కలిగిన వారికి శ్లాబుల ప్రకారం పన్ను వర్తిస్తుంది. గత ఏడాది ప్రతిపాదిత పాత పన్ను విధనంలో ఆదాయ పరిమితి రూ.2.50,000 గానే ఉంటుంది. పాత పన్ను విధానంలోనూ పన్ను వర్తించే ఆదాయం రూ.5 లక్షల లోపు ఉన్నప్పుడు ఎలాంటి భారం ఉండదు. ప్రస్తుతం ఉన్న దేశవాళి కంపెనీల కార్పొరేట్ టాక్స్ రేటు 30 శాతం నుంచి 22 శాతం తగ్గించాం. నిర్దిష్టమైన కొత్త మ్యాన్యుఫ్యాక్టరింగ్ కంపెనీలకు పన్ను రేటు 15 శాతం చేశాం‘ అని నిర్మలా సీతారామన్ తెలిపారు.

# గంటలోపే ముగిసిన బడ్జెట్ ప్రసంగం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(వెలుతురు):** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన చివరి బడ్జెట్ ప్రసంగాన్ని కేవలం గంటలోపే ముగించారు. నరేంద్ర మోదీ ప్రభుత్వ చివరి బడ్జెట్‌ను గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. 58 నిమిషాల పాటు బడ్జెట్ ప్రసంగం కొనసాగించారు. ఇంతవరకూ ఆమె ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లతో పోల్చుకుంటే అత్యంత తక్కువ సమయంలో బ్జడెట్ ప్రసంగం ముగించడం ఇదే ప్రథమం. నిర్మలా సీతారామన్ గత ప్రసంగాలను పరిశీలిస్తే, 2019లో 137 నిమిషాల పాటు ఆమె బడ్జెట్ ప్రసంగం సాగించారు. 2020లో 162 నిమిషాల పాటు సుదీర్ఘంగా ప్రసంగించారు. 2021లో 110 నిమిషాలు, 2022లో 92 నిమిషాలు ప్రసంగించారు. 2023లో 87 నిమిషాల పాటు ఆమె ప్రసంగం సాగింది. ఈసారి తాత్కాలిక బడ్జెట్ కావడంతో 58 నిమిషాలతో ప్రసంగం ముగిసింది. 2019 జూలై నుంచి ఐదు సార్లు పూర్తి బ్జడెట్‌ను నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. గురువారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో గత ఆర్థిక మంత్రులు మన్మోహన్ సింగ్, అరుణ్ జైట్లీ, పి.చిదంబరం, యశ్వంత్ సిన్హాల రికార్డులను ఆమె అధిగమించారు.

# సుప్రీంను ఆశ్రయించిన సోరెన్

**ఈడీ అక్రమ అరెస్ట్‌పై పిటిషన్**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(వెలుతురు):**
జార్ఖండ్ మాజీ సీఎం, జేఎంఎం అధినేత హేమంత్ సోరెన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్ట్ చేయడాన్ని సర్వోన్నత న్యాయస్థానం లో పిటిషన్ దాఖలు చేశారు. హేమంత్ సోరెన్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. శుక్రవారం నాడు విచారిస్తామని హేమంత్ సోరెన్ లాయర్లు కపిల్ సిబాల్, అభిషేక్ మను సింఘ్వీలకు సమాచారం ఇచ్చింది. భూ ఆక్రమణ కేసులో ఈడీ అధికారులు హేమంత్ సోరెన్‌ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అంతకుముందు జార్ఖండ్ హైకోర్టులో హేమంత్ సోరెన్ పిటిషన్ వేశారు. ఆ పిటిషన్ గురువారం ఉదయం 10.30 గంటలకు విచారించాల్సి ఉంది. అంతలోనే పిటిషన్‌ను హేమంత్ సోరెన్ వెనక్కి తీసుకున్నారు. ఈ విషయాన్ని సుప్రీంకోర్టు దృష్టికి హేమంత్ సోరెన్ న్యాయవాదులు తీసుకెళ్లారు. ’హేమంత్ సోరెన్ ఇలా అరెస్ట్ చేస్తే చేయడం సరి కాదు. సోరెన్ అరెస్ట్ విషయంలో ఈడీ అధికారులు నిబంధనలను తుంగలో తొక్కారు. రాత్రి 10 గంటలకు అరెస్ట్ అని మెమోలో చూపించారు. సాయంత్రం 5 గంటలకు అదుపులోకి తీసుకున్నారు. ఎన్నికలకు మందు, ప్రతిపక్ష నేతను ఈ విధంగా అరెస్ట్ చేయడం సరికాదు అని’ హేమంత్ సోరెన్ తరపు న్యాయవాది కపిల్ సిబాల్ సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చారు.

# తెలుగు రాష్ట్రాల్లో రైల్వే అభివృద్ధికి భూమి సమస్య

**బడ్జెట్‌లో తెలంగాణకు 5071 కోట్ల కేటాయింపు**

**కాజీపెట్ కొనసాగుతున్న వ్యాగన్ ఫ్యాక్టరీ పనులు**

**రాష్ట ప్రభుత్వాలు చిత్తశుద్ధితో రైల్వే అభివృద్ధికి ముందుకు రావాలి**

**బడ్జెట్ పై రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(వెలుతురు):**
కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25కు సంబంధించిన మధ్యంతర బడ్జెను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అయితే.. ఈ నేపథ్యంలో 2024 - 25 మధ్యంతర బడ్జెట్ పై రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. 2024 - 25 బడ్జెట్ లో ఆంధ్రపదేశ్ కు 9138 కోట్లు కేటాయింపు, 2024- 25 బడ్జెట్ లో తెలంగాణకు 5071 కోట్ల కేటాయింపు చేసినట్లు తెలిపారు. కాజీపెట్ రైల్వే వ్యాగన్ ఫ్యాక్టరీ పనులు కొనసాగుతున్నాయని, ఎప్పుడు లేని విధంగా గత పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో రైల్వే అభివృద్ధి జరిగిందన్నారు. రైల్వే బ్రిడ్జిలు, కొత్త రైల్వే ట్రాక్ ల నిర్మాణం, ఎలక్ట్రిఫికేషన్ , ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం జరిగిందని ఆయన వెల్లడించారు. తెలుగు రాష్ట్రాల్లో రైల్వే అభివృద్ధికి ప్రధానంగా భూమీ సమస్య ఉందని, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్త శుద్ధి తో రైల్వే అభివృద్ధికి ముందుకు రావాలన్నారు అశ్విని వైష్ణవ్. అనంతరం సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం మాట్లాడుతూ.. సౌత్ సెంట్రల్ పరిధిలో జరిగిన ప్రమాదాల మీద విచారణ జరుగుతుందన్నారు. ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్ కంప్లీట్ అయ్యిందన్నారు. త్వరలో సనత్ నగర్ - మౌలాలి ఎంఎంటీఎస్ సర్వీస్ ప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు. ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్ కి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు రావాల్సి ఉందని, ఇప్పటివరకు 50 శాతం నిధులు మాత్రమే వచ్చాయన్నారు. నిధుల ఆలస్యంగానే సెకండ్ ఫేజ్ లేట్ అయ్యిందని, చర్ల పల్లి రైల్వే టెర్మినల్ పనులు స్పీడ్ గా జరుగుతున్నాయన్నారు.

# మెట్రో మార్నింగ్ ఆఫర్.. స్మార్ట్ కార్డ్‌పై 10 శాతం తగ్గింపు


**కేబీఆర్ పార్క్‌లో వాకింగ్‌కు వెళ్లే వారికి రాయితీ..!**

**హైదరాబాద్,ఫిబ్రవరి1(వెలుతురు):**
హైదరాబాద్ వాసులకు మెట్రో రైలు అధికారులు శుభవార్త అందించారు. కేబీఆర్ పార్కులో వాకింగ్ కు వెళ్లే వారి కోసం ఎల్ అండ్ టీ మెట్రో ప్రత్యేక ఆఫర్ ప్రకటించింది. ఉదయం 6 నుంచి 8 గంటల మధ్య, రాత్రి 8 నుంచి 11.59 గంటల మధ్య మెట్రోలో ప్రయాణించే వారికి స్మార్ట్ కార్డ్‌పై 10 శాతం తగ్గింపును ప్రకటించింది. నగరంలో ఎక్కడి నుంచైనా మెట్రోలో ప్రయాణించి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వద్ద దిగే వారికి సూపర్ అవర్స్‌లో ఈ రాయితీ ఇస్తున్నట్లు మెట్రో అధికారులు తెలిపారు. కేబీఆర్‌లోని పార్కులో ఉదయం, రాత్రి వేళల్లో వాకింగ్ చేసే వారికి ఈ ఆఫర్ ప్రత్యేకంగా వర్తిస్తుంది. చాలా మంది వాకింగ్ కు కేబీఆర్ వస్తుంటారని దీంతో ఈ ఆఫర్ ఉపయోగించుకోవాలని సూచించారు మెట్రో అధికారులు. అంతే కాకుండా.. ట్రాఫిక్ నియంత్రణ తగ్గించేందుకు ఆఫర్ ప్రకటించామని తెలిపింది. వాకర్స్ చాలా మంది కార్లు వేసుకుని వస్తుంటారని దాని వల్ల ఎక్కడ పార్కింగ్ చేయాలో సతమతమౌతుంటారని తెలిపారు. కాబట్టి కార్లు ఉపయోగించుకోకుండా వాకర్స్ అందరూ మెట్రోను ఉపయోగించుకోవాలని సూచించారు. దీంతో ట్రాఫిక్ కు అంతరాయం ఉండదని తెలిపారు. ఇక కేబీఆర్ పార్క్ కు వాకింక్ కోసం వెళ్లేవారు ఈ ప్రత్యేక బంపర్ ఆఫర్ అనే చెప్పాలి.కాగా.. సాధారణంగా మెట్రో రైళ్లు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు నడుస్తాయి. కానీ.. నూతన సంవత్సర వేడుకలు హైదరాబాద్ వాసులకు మెట్రో రైలు అధికారులు శుభవార్త అందించిన విషయం తెలిసిందే.. డిసెంబర్ 31 అర్ధరాత్రి వరకు రైళ్లను నడపాలని మెట్రో రైలు నిర్ణయించింది. డిసెంబర్ 31 అర్ధరాత్రి 12.15 గంటల వరకు మెట్రో సేవలు నడుస్తున్నట్లు మెట్రో రైల్ ఎండీ వెల్లడించారు. చివరి రైలు ఆయా స్టేషన్ల నుంచి 12.15 నిమిషాలకు బయలుదేరుతుందని తెలిపారు.
రెడ్, బ్లూ, గ్రీన్ లైన్లలో మెట్రో రైళ్లు అర్ధరాత్రి వరకు నడుస్తాయని మెట్రో రైల్ ఎండీ తెలిపారు. అయితే ఈ సమయంలో మెట్రో రైలు సమయం పెంచినందున భద్రత విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. మెట్రో రైలు, స్టేషన్లలో సిబ్బంది, పోలీసుల నిఘా ఉంటుందన్నారు. ప్రయాణికులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మెట్రో స్టేషన్లలోకి మద్యం తాగి, అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన విషయం తెలిసిందే..

# ఫిబ్రవరి 8న సెలవు

**షబ్-ఎ-మెరాజ్ పండుగ సందర్భంగా ప్రభుత్వ నిర్ణయం**

**హైదరాబాద్,ఫిబ్రవరి1(వెలుతురు):**
తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి 8న సెలవు ప్రకటించింది. ముస్లింల షబ్-ఎ-మెరాజ్ పండుగ సందర్భంగా తెలంగాణ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది.ప్రభుత్వం విడుదల చేసిన క్యాలెండర్‌లో ఫిబ్రవరి 8వ తేదీని షబ్-ఎ-మెరాజ్‌కు సెలవు దినంగా ప్రకటించింది. కానీ ఇది ఐచ్ఛిక సెలవు కింద పేర్కొనబడింది.. సాధారణ సెలవుగా చేర్చబడింది. ఇప్పుడు సాధారణ సెలవు దినంగా మారింది. షబ్-ఎ-మెరాజ్ ముస్లింలు పవిత్రమైన రోజుగా భావిస్తారు. ఆ రోజు ఈ పర్వానా మసీదులను దీపాలతో అలంకరిస్తారు. రాత్రంతా జాగారం చేసి ప్రార్థనలు చేస్తారు. ఫిబ్రవరి 8న సాధారణ సెలవు దినం కావడంతో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలకు సెలవును ప్రకటించారు. కానీ ఫిబ్రవరిలో సాధారణ సెలవులు లేవు. సాధారణ పండుగలు జనవరి తరువాత మార్చిలో ఉంటాయి. ప్రభుత్వం విడుదల చేసిన సెలవుల క్యాలెండర్ ప్రకారం, మహా శివరాత్రి సందర్భంగా మార్చి 8న సెలవు ఉంది.మార్చి 25 హెూలీ హెూలీ రోజు. గుడ్ ఫ్రైడే సందర్భంగా మార్చి 29కి సెలవు ఇచ్చారు. ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సెలవు ప్రకటించారు. ఏప్రిల్ 9 ఉగాది సెలవు. ఏప్రిల్ 11, 12 తేదీల్లో రంజాన్ సెలవు ప్రకటించారు.ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి.. ఏప్రిల్ 17న శ్రీరామనవమికి కూడా సెలవు ఇచ్చారు. జూన్ 17 బక్రీద్ సెలవు. జూలై 17న మెహ్రం సెలవు. బోనాల సందర్భంగా జూలై 29న సెలవు ప్రకటించారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆగస్టు 26న సెలవు ఇచ్చారు. సెప్టెంబర్ 7న వినాయక చవితి హెూలీ రోజు. సెప్టెంబర్ 16న ఈద్ నబీకి సెలవు ఇచ్చారు. అక్టోబర్ 2న మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సెలవు.. అక్టోబర్ 12, 13 తేదీల్లో దసరా సెలవులు ఉంటాయి. అక్టోబర్ 31 దీపావళి సెలవు. గురునానక్ జయంతి సందర్భంగా నవంబర్ 15 సెలవు. డిసెంబర్ 25, 26 క్రిస్మస్ సెలవు ప్రకటించింది.



# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయను

**ఇదే నాకు చివరి టర్మ్..**

**నేను, సిఎం రేవంత్ మిత్రులం..**

**మీమిద్దరం కలిస్తే తప్పేంటి..!**

**ఎమ్మెల్యే మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్,ఫిబ్రవరి1(వెలుతురు):**
సీఎం రేవంత్, నేను ఇద్దరం కలిస్తే తప్పేంటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో మల్లా రెడ్డి మాట్లాడుతూ.. మళ్ళీ పోటీ చేయనని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను.. రేవంత్ పాత మిత్రులమని, టీడీపీ వాళ్ళమని తెలిపారు. కీసర ఆలయం కార్యక్రమంకు పిలిచెందుకు సీఎం రేవంత్ ను కలుస్తాం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నీ కలిస్తే తప్పు ఎందుకు ? ఆయన రాష్ట్రానికి సీఎం కదా ? అన్నారు. త్వరలో గోవాలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తా అని ప్రకటించారు. ఇప్పటికే గోవాలో హెూటల్ కొన్నానని అన్నారు. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారం స్లో అయ్యిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం వాళ్లకు షాక్.. మేము రాకపోవడం మాకు షాక్ అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. తాజాగా మేడ్చల్ బీఆర్ ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన మల్లారెడ్డి.. ఇదే తనకు చివరి టర్మ్ . ప్రస్తుతం 71 ఏళ్ల వయసున్న మల్లారెడ్డి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనని ప్రకటించిన విషయం తెలిసిందే. తనకు అండగా నిలిచిన కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. తాను ఒకసారి ఎంపీగా, రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని.. కార్యకర్తలు, ప్రజల అండదండలతో ఒకసారి మంత్రిని కూడా చేశానని మల్లారెడ్డి గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలకు 95 శాతం న్యాయం జరిగిందని మల్లారెడ్డి అన్నారు. భవిష్యత్తులో ప్రజాసేవ చేస్తానన్నారు. 2014లో తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన మల్లారెడ్డి మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. అనంతరం మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో గులాబీ కండువా కప్పుకున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు. కేసీఆర్ కేబినెట్‌లో కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ నుంచి వరుసగా రెండోసారి విజయం సాధించారు. ఇక ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరి ఎమ్మెల్యేగా గెలుపొందారు.






# సిపిఎం విరాళాల సేకరణ

## ప్రజానిధి పేరిట జోలె పట్టిన నేతలు

**గుంటూరు,ఫిబ్రవరి1(వెలుతురు):** 'ప్రజల కోసం సిపిఎం! సిపిఎంకు అండగా ప్రజలు!!' అంటూ సిపిఎం 'ప్రజా నిధి' వసూళ్లను గురువారం ఉదయం ప్రారంభించింది. గుంటూరు జిల్లా సుందరయ్య నగర్ లో సిపియం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఫండ్ క్యాంపెయిన్ ను ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ప్రజా నిధికై ఇంటింటికీ వెళ్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ? నిధిని కోరారు. ప్రజల నుండి సాదరంగా ఆహ్వానించి వారికి తోచిన సాయం చేస్తున్నారు. సామాన్య ప్రజల కోసం, పేదల కోసం అనునిత్యం ఉద్యమించే సిపిఎంకు అండగా నిలుస్తామని స్పందిస్తున్నారు. మతవిద్వేష రాజకీయాలతో సమాజంలో



వాతావరణాన్ని విషపూరితంగా మార్చడానికి జరుగుతున్న కుట్రలను నిలువరించి ప్రజల మధ్య మతసామరస్యాన్ని, ఐక్యతను కాపాడుకోడానికి సిపిఎం జాగరూకుల్ని చేస్తోందని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ప్రజలకు వివరిస్తున్నారు. కరోనా కష్టకాలంలో రాష్ట్రంలో పలుచోట్ల వైద్య క్యాంపులను నడిపిందని, వరదల్లో సహాయపడిందని తెలుపుతున్నారు. దళితుల, ఆదివాసీల ఇతర పేదల భూములను కబ్జా చేసే బడా నేతల ఆగడాలను ప్రతిఘటిస్తూ ప్రజలకు అండగా నిలుస్తోందని వారు వెల్లడించారు. ప్రజలపై విశ్వాసంతోనే సిపిఎం నిలబడి పోరాడుతుందని వారు స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యేలు ఎవరూ సిఎంను కలవకండి

## అధికార పార్టీ ట్రాప్‌లో పడకండి

## పనులకోసం నియోజకవర్గాల్లోనే వినతి పత్రాలు ఇవ్వండి

## కాంగ్రెస్ కుమ్ములాటలతోనే పలచనవుతుంది

## పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలకు కెసిఆర్ దిశానిర్దేశం

**హైదరాబాద్,ఫిబ్రవరి1(వెలుతురు):**
రాజీలేని పోరాటాలతో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకుంటుందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్యానించారు. గురువారం సాయంత్రం బీఆర్ఎస్ ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశమయ్యారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశంచేశారు. అలాగే అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై సూచనలు చేశారు. ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపామని ఈ సందర్భంగా కేసీఆర్ తెలిపారు. తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపామని అన్నారు. బీఆర్ఎస్ రాజీలేని పోరాటాలతో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకుందని పునరుద్ఘాటించారు.ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలకు కేసీఆర్ సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నామని ఎవరు అధైర్యపడొద్దు. అందరూ ధైర్యంగా ఉండండని అన్నారు. ప్రతిపక్షంలో




ఉండటం తప్పేమీ కాదు. కాంగ్రెస్ నేతల ట్రాప్‌లో ఎమ్మెల్యేలెవరూ పడొద్దు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండాలి. మంచి ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిని కలిసినా మీ వ్యక్తిత్వాన్ని బదనాం చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. నియోజకవర్గాల అభివృద్ధి కోసం ప్రజల సమక్షంలోనే మంత్రులకు వినతి పత్రాలు ఇవ్వండి. మనకు తొందరలేదు కాంగ్రెస్‌కు తగిన సమయం ఇద్దాం. మనం పెద్దగా తిట్టాల్సిన అవసరం లేదు. వాళ్లను వాళ్లే తిట్టుకుంటారు.. వాళ్లే దిగిపోతారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం అంత సులువు కాదు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ఎమ్మెల్యేలు సిద్ధం కావాలి. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయకపోతే ప్రజల నుంచే వ్యతిరేకత వస్తుంది. ప్రజలు బీఆర్ఎస్ పార్టీపై నమ్మకం కోల్పోలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల మద్దతు బీఆర్ఎస్‌కు దక్కుతుందని ఎమ్మెల్యేలు, ఎంపీలకు కేసీఆర్ సూచించారు.
కృష్ణా నదిపై ప్రాజెక్టులను కేఆర్ఎంబీ పరిధికి ఇవ్వాలన్న కేంద్రం ప్రతిపాదనలపై కేసీఆర్.. ఎంపీలతో చర్చించారు. ఈ విషయంపై ఢిల్లీలో ఆందోళన చేపట్టాలని ఆదేశించారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో పార్లమెంట్ ఉభయ సభల్లో ఎంపీలు ఆందోళన చేపట్టాలని కేసీఆర్ సూచించారు. అలాగే కేంద్ర జలశక్తి శాఖ మంత్రిని కలిసి పార్టీ తరపున నిరసన తెలియజేసి, వినతి ఇవ్వాలని ఎంపీలకు చెప్పారు. రేపు(శుక్రవారం) పార్లమెంట్ సమావేశాల సమయంలో ఆందోళనకు ఎంపీలు సిద్ధం కావాలని కేసీఆర్ ఆదేశించారు.

# టీడీపీ కృషి మరువ లేనిది..

## కాంగ్రెస్ గెలుపు కోసం నిద్ర పోకుండా పని చేశారు

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్,ఫిబ్రవరి1(వెలుతురు):** టీడీపీ కృషి మరువ లేనిదని, కాంగ్రెస్ గెలుపు కోసం నిద్ర పోకుండా పని చేశారని రెవెన్యూ, ఐ అండ్ పీఆర్, గృహ నిర్మాణశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా సీపీఐ, టీడీపీ, ప్రజాపంథా



కార్యాలయాలకు వెళ్లి ఆత్మీయ సమావేశాల్లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. టీడీపీ నిద్ర పోకుండా కాంగ్రెస్ గెలుపు కోసం పని చేశారని అన్నారు. అహంకార పూరిత ప్రభుత్వంను ఓడించేందుకు టీడీపీ కృషి మరువ లేనిదన్నారు. జిల్లా రాజకీయాల్లో అహంకారానికి మేము ఎప్పుడు వెళ్ళామన్నారు. మాకు సహకరించిన వారిని ఎప్పుడు మార్చి పోమని తెలిపారు.ప్రజల అవసరం కోసం మేము మీ పోరాటం వుంటుందన్నారు. భవిష్యత్తులో కుడా మీతో మేము వుంటామన్నారు. చిత్తశుద్దితో అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు. ఒకే లోనే మీ పార్టీ మేము పని చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వాన్న గద్దె దించడానికి సీపీఐఎంఎల్ ప్రజా పందా సహకరించిందని అన్నారు. నాకు ఎన్నికలలో పాలేరులో మంచి గా సహకరించారని తెలిపారు. వందకు వంద శాతం అభయ హస్తం ద్వారా ఆరు గ్యారెంటీలను అమలు పర్చుతామని తెలిపారు. కాగా.. మహబూబాబాద్ జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేటి పర్యటన రద్దైన విషయం తెలిసిందే.. మహబూబాబాద్, మరిపెడలో నిర్వహించవలసిన కాంగ్రెస్ పార్టీ సమావేశాలు వాయిదా వేస్తున్నాట్లు నాయకులు ప్రకటించారు. అనంతరం ఖమ్మం జిల్లాలో పర్యటించారు.





# అయోధ్య రాముడు అందరివాడు

## మతాలకు అతీతంగా ప్రజల సందర్శన

**అయోధ్య,ఫిబ్రవరి1(వెలుతురు):**
అయోధ్య ఆలయంలో బాల రాముడు విశేష పూజలు అందుకుంటున్నారు. రాములోరిని దర్శించుకునేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలి వస్తున్నారు. ఇతర మతాలకు చెందినవారు అయోధ్య చేరుకుంటున్నారు. వారిలో కొందరు ముస్లింలు ఉన్నారు. 350 మంది ముస్లింలు అయోధ్య రాములోరి దర్శనం కోసం వచ్చారు. రాష్ట్రీయ్ స్వయం సేవక్ మద్దతు గల ముస్లిం రాష్ట్రీయ మంచ్ నేతృత్వంలోని బృందం బయల్దేరింది. ముస్లిల బృందం లక్నో నుంచి కాలినడకన అయోధ్య చేరుకుంది. చలిలో 150 కిలోమీటర్లు కాలి నడకన వచ్చి తమ భక్తిని చాటుకుంది. 'ప్రతి 25 కిలోమీటర్లు నడిచిన తర్వాత కాసేపు విశ్రాంతి తీసుకున్నాం. రాత్రి పడుకొని, మరునాడు బయలుదేరాం. ఆరు రోజుల తర్వాత అయోధ్య చేరుకున్నాం. బాల రాముడిని దర్శించుకొని తరించాం. రాములోరి దర్శనం హిందు- ముస్లింల ఐక్యతను పెంచి, దేశ సమగ్రతను కాపాడుతుంది' అని ముస్లిం రాష్ట్రీయ మంచ్ మీడియా ఇంచార్జీ షాహిద్ సయీద్ ఆశాభావం వ్యక్తం చేశారు. 'భగవాన్ శ్రీ రాముడు పూర్వీకుడు అని.. కులం, మతం కన్నా దేశం కోసం ప్రేమ, మానవత్వం ఎక్కువ. ఏ మతం ఇతరులను విమర్శించడం, ఎగతాళి చేయడం లేదంటే అసహ్యించుకోవాలి అని' బోధించదని ఎంఆర్ఎం కన్వీనర్ రాజా రయీస్ తెలిపారు.



# పురుషులకు మాత్రమే..

## ఇబ్రహీంపట్నం-ఎల్బీనగర్ రూట్‌లో బస్సు సర్వీసు..!

**హైదరాబాద్,ఫిబ్రవరి1(వెలుతురు):**
ఇది నా సీటు అంటూ ధైర్యంగా కూర్చుని ప్రయాణం చేసే రోజులు మగవారికి వచ్చేశాయి. ఇన్ని రోజులు తెలంగాణ ప్రభుత్వ 'మహాలక్ష్మి పథకం'లో భాగంగా టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాలు కల్పించిన విషయం తెలసిందే. అయితే దీని వల్ల మగవారికి సీట్లు లేకుండా పోయాయి. ఎంత దూరమైన నిలబడి ప్రయాణం చేయాల్సి వచ్చింది. కాగా..ఇప్పుడు పురుషుల కోసం ప్రత్యేక బస్సులు ప్రారంభించినట్లు తెలుస్తోంది. 'పురుషులు మాత్రమే' అనే బోర్డుతో ఓ ఆర్టీసీ బస్సు హైదరాబాద్ లో దర్శనమిచ్చింది. దీంతో మగవాళ్ళు మనకు కూడా స్వాతంత్ర్యం వచ్చిందని ఎగిరి గంతేస్తున్నారు. హమ్మయ్య పురుషులకు కూడా సీట్లు దొరికి కూర్చునే రోజులు వచ్చేశాయంటూ.. లేచింది పురుష ప్రపంచం అంటూ.. ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కాగా.. 'మహాలక్ష్మి పథకం'లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్న సంగతి తెలిసిందే. డిసెంబర్ 9 నుంచి ఈ పథకం అమల్లోకి రాగానే తెలంగాణ వ్యాప్తంగా మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు ఎక్కడి నుంచి ఎక్కడికైనా స్వేచ్ఛగా ప్రయాణించే అవకాశం కల్పించారు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో దేనికైనా తెలంగాణ గుర్తింపు కార్డు చూపించి జీరో టికెట్ తీసుకుని ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ పథకం అమలులోకి వచ్చినప్పటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఎన్నడూ లేనంతగా రద్దీ పెరిగింది. గతంలో రోజుకు 12-14 లక్షల మంది మహిళా ప్రయాణికులు రాగా, ప్రస్తుతం వారి సంఖ్య 30 లక్షలకుపైగా ఉన్నట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించిన గణాంకాలు చెబుతున్నాయి. బస్సుల్లో పురుషులకు కేటాయించిన సీట్లలో మహిళా ప్రయాణికులు కూర్చుంటున్నారు. దీంతో.. పురుషులు




తమకు కేటాయించిన సీట్ల నుండి లేవాలని మహిళలకు చెప్పలేక ఎంతదూరమైన ప్రయాణం చేయాల్సి వస్తుంది. ఇది పురుషుల సీటు అని ఒకవేళ అడిగినా.. గొడవలకు దారితీస్తోంది. దీంతో తమ కోసం ప్రత్యేక బస్సులు నడపాలని.. లేదంటే అదనపు సర్వీసులు నడపాలని పలువురు మగవారు కోరుతున్నారు. ఈ మేరకు పలువురు మగ ప్రయాణికులు వీడియోలు తీసి ఆర్టీసీ అధికారులకు వినతులు పంపుతున్నారు.ఉచిత బస్సు ప్రయాణాన్ని రద్దు చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి హైకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో అవసరమైన రూట్లు, సమయాల్లో పురుషుల కోసం ప్రత్యేక బస్సులను నడిపేందుకు ఆర్టీసీ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ %--% ఇబ్రహీంపట్నం- ఎల్‌బీ నగర్ రూట్‌లో ఓ ఆర్టీసీ బస్సు 'పురుషులకు మాత్రమే' అనే బోర్డుతో కనిపించింది. గతంలో ఆర్టీసీ బస్సులు 'మహిళలకు మాత్రమే' అనే బోర్డు పెట్టేవి. ఇప్పుడు %--%పురుషులు మాత్రమే%--% అని చెప్పడంతో ప్రయాణికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తమ బాధలను అర్థం చేసుకుని పురుషుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిందని వారు ఆనందంగా ఉబ్బితబ్బిబ్బు అవుతున్నారు. పురుషులకు కూడా మంచి రోజులు వచ్చాయని అంటున్నారు. ఇప్పుడు అందుకు సంబంధించిన ఓ ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'ఇది నా సీటు అంటూ ఓ వ్యక్తి ధైర్యంగా కూర్చుని ప్రయాణించే రోజులు వచ్చాయి' అని ఆ ఫోటో చెబుతోందని కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. అయితే ఈ రూట్‌లో మాత్రమే పురుషుల కోసం ప్రత్యేక బస్సులు నడుపుతున్నారా.. లేక అన్ని రూట్లలో తిరుగుతున్నారా.. అనేది తెలియాల్సి ఉంది.

# రైల్వేజోన్‌కు స్థలం ఇవ్వకపోవడం అన్యాయం

## అందుకే రాష్ట్రానికి నష్టం జరిగిందన్న ఎంపి రఘురామ

## కేంద్రమంత్రి వ్యాఖ్యలేనిదర్శనమని వెల్లి

## షర్మిలకు భద్రత పెంచాలని డిమాండ్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(వెలుతురు):** రైల్వేజోన్‌కు ఏపీ ప్రభుత్వం స్థలం ఇవ్వలేదని... కేంద్ర రైల్వే శాఖ మంత్రి అన్నారని.. సీఎం జగన్ స్థలం ఇవ్వకపోవడం వల్ల రాష్ట్రానికి జరిగే నష్టాన్ని అర్థం చేసుకోవాలని ఎంపీ రఘురామకృష్ణంరాజు సూచించారు. రైల్వే జోన్ కోసం కావాల్సిన 53 ఎకరాలు ఇవ్వలేరా అని ప్రశ్నించారు. వేలకు వేల ఎకరాలు ప్రైవేట్ కంపెనీలకు విశాఖపట్నంలో స్థలాలు ఇస్తున్నారని.. మరీ రైల్వే జోన్‌కు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు.రైల్వే జోన్ వస్తే ఉపాధి వస్తుందన్నారు. ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలకు ప్రభుత్వం సెక్యూరిటీ తగ్గించడంపై ఎంపీ కనుమూరు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. షర్మిల ఢిల్లీకి వస్తున్నారని.. ఏపీకి ప్రత్యేక హోదా కావాలని.. కేంద్రలోని పెద్దలను ఆమె అడుగుతారని తెలిసిందన్నారు. కేంద్ర హోమంత్రి అమిత్‌షాని కలిసి షర్మిల సెక్యూరిటీ గురించి కూడా అడగాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం షర్మిలకు ఉన్న సెక్యూరిటీ తగ్గించారని.. ముందే షర్మిల భర్త అనిల్‌కు సెక్యూరిటీ తీసేశారని మండిపడ్డారు. ఢిల్లీ వేదికగా రఘురామ మీడియాతో మాట్లాడుతూ.. తాను ముందు నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ కలుస్తుందని చెబుతున్నానని ఎంపీ రఘురామ అన్నారు. కూటమి



అభ్యర్థిగా రాబోయే ఎన్నికల్లో తాను నరసాపురం నుంచి బరిలో ఉంటానని ముందే చెప్పానన్నారు. ఈరోజు కూటమి తరపున 13మంది పేర్లను ప్రకటించినట్లు వార్తలు వచ్చాయని చెప్పారు. వైసీపీ వాళ్లు తనకు సీటు ఇవ్వరని అన్నారు. ఆ పార్టీ నేతలకు ఏం మాట్లాడాలో కూడా అర్థం కావడం లేదన్నారు. తనపై రాబోయే ఎన్నికల్లో బరిలో నిలబెట్టడానికి.. వైసీపీ రెండు రోజుల్లో అభ్యర్థిని వెతికి తెస్తుందని చెప్పారు. టీడీపీ, జనసేన, తనను అభిమానించే వారి బలంతో వచ్చే ఎన్నికల్లో ముందుకు వెళ్లి అద్భుతమైన విజయం సాధిస్తామని తెలిపారు. వైసీపీ తరఫున ధర్మారెడ్డి ఎంపీగా పోటీ చేస్తారని తెలిసిందన్నారు. విద్యావంతుడు పోటీ చేయడం మంచిదేనని వివరించారు. అరకు మహిళ ఎంపీ మాధవికి ఇప్పుడు ఎమ్మెల్యే సీటు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. కేంద్రం బ్జడెట్ ప్రవేశపెట్టిందని.. తన నియోజకవర్గం పరిధిలో ఆక్వా పరిశ్రమ ఉందని.. అభివృద్ధిలో ఆక్వా ముందుకు వెళ్తుందని తెలిపారు. ఏపీలో రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వం మారుతుందని.. ఆక్వా మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే సీటు కావాలని అంటున్నారన్నారు. ఎంపీలుగా ఉంటే కూడా ఎన్నో చేయొచ్చని తెలిపారు. వైసీపీలో ఎంపీ సీట్లను ఎవరు వద్దని అనరని చెప్పారు. సీఎం జగన్ ఢిల్లీకి వస్తారని అంటున్నారు.. ఆయనకు ప్రధాని మోదీ, కేంద్ర అగ్ర నేతలు అపాయిట్మెంట్ ఇప్పుడు ఇవ్వడం కష్టమని చెప్పారు. తనపై ఉన్న కేసు ఈనెల5వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరగబోతుందని ఎంపీ రఘురామ కృష్ణరాజు తెలిపారు.

# ముగిసిన సర్పంచ్ పాలన..

## రానున్న ప్రత్యేక అధికారుల పాలన

**హైదరాబాద్,ఫిబ్రవరి1(వెలుతురు):**
గ్రామ పంచాయతీల్లో మళ్లీ ప్రత్యేక అధికారుల పాలన రానుంది. నిన్నటితో ప్రస్తుత పంచాయతీ పాలకవర్గ పదవీకాలం ముగియ నుండడంతో ప్రత్యేక అధికారుల చేతు ల్లోకి వెళ్లనుంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడంతో పదేళ్ల తర్వాత మళ్లీ గ్రామాల్లో ప్రత్యేక పాలన ప్రారంభం కానుంది. నిన్నటితో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియనుండడంతో రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచా యతీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించంది. దీంతో రేపు బాధ్యతలు స్వీకరించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు అధికారులు. ఆయా మండలాలకు




చెందిన ఎంపీడీఓ, తహసీల్దార్, ఎంపీఓ, డీటీ, ఆర్ఐ, ఇంజనీర్లు, ఇతర గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులుగా ఉన్నతాధికారులు నియమించారు.సర్పంచ్‌ల వద్ద ఉన్న డిజిటల్ కీలు, చెక్కులు, ఇతర రికార్డులన్నీ సీజ్ చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. రికార్డులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రత్యేక అధికారి, కార్యదర్శికి జాయింట్ చెక్ పవర్‌ను ప్రభుత్వం కల్పించింది. డిజిటల్ కీకి అధీకృత అధికారిగా ప్రత్యేక అధికారి ఉంటారు. డిజిటల్ కీ, చెక్కులు, రికార్డుల్లో ఏదైనా సమస్య తలెత్తితే కార్యదర్శిదే బాధ్యత అని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ఇక నుంచి గ్రామ పంచాయతీల్లో వచ్చే నిధులన్నింటికీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. సమైక్య రాష్ట్రంలో కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్న 2011 నుంచి 2013 వరకు, 2018లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో హనుమకొండ జిల్లాలో 208, వరంగల్ జిల్లాలో 323, మహబూబాబాద్ జిల్లాలో 461, జనగామ జిల్లాలో 281, ములుగు జిల్లాలో 173, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 241 పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగనుంది. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అధికారులను గుర్తించి మండలాల వారీగా జాబితాను సిద్ధం చేసినట్లు సమాచారం. తహసీల్దార్, ఎంపీడీఓ, పీఆర్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, మిషన్ భగీరథ ఏఈలు, డిప్యూటీ తహసీల్దార్లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, ఎంపీఓలు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ల జాబితాను సిద్ధం చేసినట్లు తెలిసింది. వీరికి రేపు గ్రామ పంచాయతీల పరిపాలన బాధ్యతలు అప్పగించనున్నారు.

# బడ్జెట్ రోజు ప్రత్యేక చీరలో నిర్మలాసీతారామన్

## తమిళనాడు చేనేత

## రామాబ్లూ ధరించిన ఆర్థికమంత్రి



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1 (వెలుతురు):** బడ్జెట్ ప్రకటించే రోజు దేశమంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న సమయంలో ప్రతి ఏడాది ఈ ప్రత్యేకమైన రోజున ఆమె ధరించే చీరలపైనా అందరి దృష్టి ఉంటుంది. గురువారం నిర్మలా సీతారామనర్ బడ్జెట్ ట్యాబ్ పట్టుకొని నీలంరంగు చీరలో కనిపించారు. ఈ టస్సర్ పట్టు చేనేత చీర.. గోధుమ రంగులో బెంగాలీ సంస్కృతిని ప్రతిబింబించే ఎంబ్రాయిడరీతో మెరిసి పోయింది. ఈ నీలివర్ణాన్ని తమిళనాడులో 'రామా బ్లూ' అని పిలుస్తారు. ఇటీవల అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠకు సంకేతంగా ఆమె ఈ రంగు చీరను ధరించారు. మొత్తంగా అటు బెంగాల్, ఇటు తమిళనాడు సంప్రదాయాలను కలగలిపిన చీరతో ఆమె మరోసారి ప్రత్యేకత చాటుకున్నారు. ఆమె 2019లో ఆర్థికమంత్రిగా బాధ్యతలు తీసుకున్న దగ్గరి నుంచి ఈ రోజు వరకు చేనేత చీరే ధరిస్తున్నారు. వాటిపై తన ప్రేమను ఓ సందర్భంలో ప్రస్తావించారు కూడా. 'సిల్క్, కాటన్ ఏదైనా కానీ.. ఒడిశా చేనేత చీరలు నాకిష్టమైన వాటిలో ఒకటి. వాటి రంగు, నేత పని, ఆకృతి బాగుంటాయి' అని వెల్లడించారు. 2023లో బ్రౌన్ రంగులో టెంపుల్ బోర్డర్‌లో ఉన్న ప్రకాశవంతమైన ఎరుపు చీరతో కనిపించారు. 2022లో మెరూన్ రంగు చీరను ధరించారు. ఇది కూడా ఒడిశాకు చెందిన చేనేత చీరే. ఆ రంగు దుస్తుల్లో ఆమె చాలా సాదాసీదాగా కనిపించారు.

ఇది ఆమె నిరాడంబరతకు నిదర్శమని విశ్లేషకులు వ్యాఖ్యానించారు. 2021లో ఎరుపు-గోధుమ రంగు కలగలిసిన భూదాన్ పోచంపల్లి చీరలో కనిపించారు. తెలంగాణకు చెందిన ఈ పోచంపల్లిని సిల్క్ సిటీ ఆఫ్ ఇండియాగా పిలుస్తారు. 2020లో నీలం రంగు అంచులో పసుపుపచ్చ-బంగారు వర్ణంలో ఉన్న చీర కట్టులో మెరిశారు. ఈ రంగు శ్రేయస్సు, సమృద్ధిని సూచిస్తుంది. అలాగే 'ఆస్పిరేషనల్ ఇండియా' థీమ్‌కు అనుగుణంగా దీనిని ధరించారు. 2019లో మంగళగిరి గులాబీ రంగు చీర కట్టుకున్నారు. ఆ సమయంలో బ్జడెట్ పత్రాలు తెచ్చే సూట్‌కేస్ స్థానంలో బహీ ఖాతాతో మీడియా ముందుకువచ్చారు.

# ఎపిలో ఒంటరి పోరు దిశగా బిజెపి

## పొత్తులపై టిడిపి, జనసేనలతో కానరాని స్పష్టత

## వచ్చే ఎన్నికల్లో బలంగా దూసుకు వస్తోన్న కాంగ్రెస్

**అమరావతి,ఫిబ్రవరి1(వెలుతురు):** ఎపిలో ఎవరు ఎవరితో పొత్తు పెట్టుకుంటారన్నది తెలియడం లేదు. కేవలం టిడిపి, జనసేన పొత్తులు మాత్రమే పొడిచాయి. బిజెపి ఎవరితో ఉంటుందో తెలియదు. జనసేన తమతోనే అంటున్నా..అలాంటి ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. షర్మిల రాకతో కాంగ్రెస్ కూడా చురుకుగా మారింది. ఈ క్రమంలో రానున్న ఎన్నికల్లో చతుర్ముఖ పోటీ తప్పేలా లేదు. కాంగ్రెస్, వైకాపా, బిజెపి, టిడిపి కూటమిలు పోటీ పడబోతున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసేందుకు సిద్ధమవుతోందనే అనిపిస్తోంది. జనసేన, టీడీపీతో కలిసి పోటీ చేయాలని ఆ పార్టీ నాయకులతోపాటు బీజేపీలోని ముఖ్య నాయకులు భావించారు. కానీ, ఇందుకు కేంద్ర అధినాయకత్వం సుముఖత వ్యక్తం చేయడం లేదు. గడిచిన కొన్నాళ్ల నుంచి ఏపీలో పొత్తులతోనే బీజేపీ రాజకీయాలను నెరుపుతోంది. మిగిలిన రాష్ట్రాల మాదిరిగా ఏపీలో కనీస స్థాయిలో పార్టీ పుంజుకోవడం లేదు. దీనికి కారణం పొత్తులేనని ఆ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తోంది. పొత్తు ఉన్నప్పుడు ఒకటి, రెండు స్థానాల్లో విజయం సాధించడం.. లేకపోతే కనీస స్థాయిలో ఓట్లు, సీట్లు సాధించలేని పరిస్థితిలో పార్టీ ఉండడం పట్ల అగ్రనాయకత్వం దృష్టి సారించింది. ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే ప్రధాన పార్టీలు నుంచి కీలమైన వ్యక్తులను పార్టీలోకి తీసుకురావడంతోపాటు ఒంటరిగా ఎన్నికల్లో పోటీ చేయడం ఉత్తమమమని ఆ పార్టీ కేంద్ర నాయకత్వం భావిస్తున్నట్టు చెబుతున్నారు. ఇప్పటికిప్పుడు సీట్లు రాకపోయినా పార్టీ కేడర్‌కు రాష్ట్రంలో ఎదిగే ప్రయత్నాన్ని బీజేపీ చేస్తోందన్న భావనతో క్షేత్రస్థాయిలో గట్టిగా పని చేసేందుకు అవకాశముంటుందని చెబుతున్నారు. ఆ దిశగా ఇప్పుడు బీజేపీ చర్యలను ముమ్మరం చేసినట్టు చెబుతున్నారు. ఇకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 25 పార్లమెంట్ స్థానాలు పరిధిలో బీజేపీ పార్టీ కార్యాలయాలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. రానున్న ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసే ఉద్దేశంతో బీజేపీ అధిష్టానం ఉండడంతోనే ఈ దిశగా చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతున్నారు. టీడీపీ, జనసేనతో పొత్తు ఉంటుందని బీజేపీలో కొంత మంది నేతలు బలంగా విశ్వసిస్తూ వచ్చారు. బీజేపీ అధినాయకత్వం ఆదేశాలతో పార్లమెంట్ స్థానాలు పరిధిలో కార్యాలయాలు ఏర్పాటుకు ఆదేశాలు రావడం, మరో పక్క జనసేన, టీడీపీ అభ్యర్థుల బలంగా విశ్వసించారు. కానీ, బీజేపీ తాజాగా తీసుకుంటున్న నిర్ణయాలు దానికి వ్యతిరేకంగా ఉండడంతో వీరి ఆలోచన ఎలా ఉండబోతుందన్న దానిపైనా ఆసక్తి నెలకొంది. బీజేపీ రాష్ట్రంలో




ప్రకటనకు సిద్ధమవుతుండడంతో పొత్తు లేనట్టేనన్న ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో పొత్తు ఉంటటుందని ఆశించిన బీజేపీలోని కొందరు ముఖ్య నేతలు ఏం చేయబోతున్నారన్న చర్చ నడుస్తోంది. పార్టీ అభ్యర్థులను కొద్దిరోజుల్లో ప్రకటించే అవకాశముందని చెబుతున్నారు. ఇప్పటికే కీలక అభ్యర్థులను పోటీలో దింపేందుకు అనుగుణంగా ఆ పార్టీ దృష్టి సారించింది. ప్రధాన పార్టీలు నుంచి బీజేపీలోకి వచ్చే వారిపైనా నాయకులు దృష్టి సారించారు. ఇతర పార్టీల్లోని ముఖ్య నాయకులను ఆహ్వానించడం ద్వారా స్థానికంగా కొంత బలోపేతం కావచ్చని పార్టీ నాయకత్వం భావిస్తోంది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, విశాఖలోని ఉత్తర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు వంటి వారంతా ఉమ్మడిగా పోటీ ఉంటుందని ఒంటరిగా పోటీ చేయాలన్న ఆలోచన వెనుక బలమైన కారణం ఉన్నట్టు చెబుతున్నారు.

బలమైన అభ్యర్థులతో పోటీలోకి వెళితే క్షేత్రస్థాయిలో బలంపై ఒక అంచనాకు వచ్చి.. 2029 నాటికి రోడ్ మ్యాప్ వేయాలన్నది వారి మొదటి లక్ష్యం. ఏపీలో గెలిచే సీట్లుపై బీజేపీ ఎప్పుడూ లెక్క పెట్టుకోలేదు. ఇక్కడ ఏ పార్టీ గెలిచినా తమకే సహకారాన్ని అందించేందుకు ఉవ్విళ్లూరుతున్న నేపథ్యంలో పొత్తుకు వెళ్లాల్సిన అవసరం ఏమిటన్న భావనలో ఆ పార్టీ అగ్రనాయకత్వం ఉండడం వల్లే.. కలిసి పోటీ చేయడంపై అగ్రనాయకత్వం సానుకూలతను వ్యక్తం చేయడం లేదని ఆ పార్టీ ముఖ్య నాయకులు చెబుతున్నారు. ఇప్పటి వరకు ఉన్న రాజకీయ సమీకరణాలు ప్రకారం పొత్తు లేనట్టే కనిపిస్తోంది.

# హిట్ అండ్ రన్ ఘటనలతో ఆందోళన

## ప్రమాదాల్లో బలవుతున్న అమాయక ప్రజలు

**హైదరాబాద్,ఫిబ్రవరి1(వెలుతురు):** భాగ్యనగరంలోని వరుసగా జరుగుతున్న హిట్ అండ్ రన్ ప్రమాదాలతో నగరవాసులు బెంబేలెత్తిపోతున్నారు. వాహనాలతో ఢీకొట్టి ఆపై ఆపకుండా పరారవుతున్న ఘటనలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఈ కారణంగా అనేక మంది అమాయక ప్రజలు బలవుతున్న పరిస్థితి. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు అనేక చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఫలితం లేకుండా పోతోంది. నగరంలో వారం రోజుల వ్యవధిలో రెండు హిట్ అండ్ రన్ ప్రమాదాలు చోటు చేసుకున్నాయి.

బుధవారం జూబ్లీహిల్స్‌లో ఓ స్పోర్ట్స్ కార్ బీభత్సం సృష్టించింది. అతివేగంతో దూసుకొచ్చిన కారు.. రెండు బైక్‌లను ఢీకొట్టింది. ప్రమాదం అనంతరం కారుతో యువకులు పరారయ్యారు. ఈ ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై



జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్పోర్ట్స్ కారు గుంటూరుకు చెందిన వారిదిగా గుర్తించారు. బిక్కి అశోక్ పేరు మీద స్పోర్ట్స్ కార్ రిజిస్టర్ అయి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బిక్కి అశోక్ గుంటూరు కాటమురు ప్రాంతానికి చెందిన వ్యక్తి. దీంతో నిందితుల కోసం జూబ్లీహిల్స్ పోలీసుల బృందం గుంటూరుకు బయలుదేరింది. ఈ ప్రమాదంలో గాయపడిన ముగ్గురు వ్యక్తులు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మాదాపూర్‌లోని మేడికోవర్ ఆస్పత్రిలో అన్నాచెలెళ్లు ఉదయ్, సుష్మ ( స్వీటీ ) చికిత్స పొందుతున్నారు. ఉదయ్, సుష్మలకు మల్టిపుల్ ఫ్యాక్చర్స్ అయినట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం వీరిద్దరికి ఐసీయూలో ఉంచి చికిత్స అందజేస్తున్నారు. ఈ ప్రమాదంలోనే గాయపడిన మరో వ్యక్తి ట్రీట్‌మెంట్ చేయించుకుని డిశ్చార్జ్ అయి వెళ్లిపోయినట్లు వైద్యులు తెలిపారు. కాగా.. జూబ్లీహిల్స్‌లో జనవరి 24 తెల్లవారుజామున జరిగిన హిట్ అండ్ రన్ ప్రమాదంలో బౌన్సర్ మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపింది. పెద్దమ్మగుడి వద్ద బైక్‌పై వెళ్తున్న వారిని అతివేగం దూసుకొచ్చి కారు ఢీకొట్టింది. అనంతరం కారు ఆపకుండానే అక్కడినుంచి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో బౌన్సర్ తారక్ రాం అక్కడికక్కడే మృతి చెందగా.. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో బైక్ 20 అడుగుల దూరంలో ఎగిరి పడిన దృశ్యాలు సీసీ టీవీ ఫుటేజ్‌లో రికార్డ్ అయ్యాయి. ఈ కేసులో ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ ప్రమాదం జరిగి వారం రోజులు గడవక ముందో మరో హిట్ అండ్ రన్ కేసు నమోదు అవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.


# బడ్జెట్‌కు ముందు కేంద్రం కీలక ప్రకటన

## మొబైల్ విడిభాగాల దిగుమతి సుంకం తగ్గింపు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(వెలుతురు):** మధ్యంతర బడ్జెట్‌కు ముందు కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. మొబైల్ ఫోన్ల ఉత్పత్తిలో ఉపయోగించి భాగాలపై దిగుమతి సుంకాన్ని తగ్గించింది. మొబైల్ విడిభాగాలపై దిగుమతి సుంకాన్ని 15 శాతం నుంచి 10 శాతానికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది. సిమ్ సాకెట్లు, మెటల్ భాగాలు, సెల్యులార్ మాడ్యూల్స్, ఇతర మెకానికల్ వస్తువులపై దిగుమతి సుంకాన్ని ఇప్పుడు 5 శాతం తగ్గించనున్నట్లు కేంద్రం ప్రకటించింది. మిడిల్ కవర్, మెయిన్ లెన్స్, బ్యాక్ కవర్, జీఎస్ఎం యాంటెన్నా, పీయూ కేస్, సీలింగ్ గాస్కెట్, సిమ్ సాకెట్, స్క్రూలు, ఇతర పాస్టిక్, మెటల్ మెటీరియల్‌లపై కూడా దిగుమతి సుంకాన్ని తగ్గించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంతో భారతదేశంలో ఫోన్‌లను ఉత్పత్తి చేసే కంపెనీలకు మరింత ఊరట కలుగనుండగా.. దిగుమతి సుంకం తగ్గడంతో మొబైల్‌ఫోన్ల ధరలు సైతం తగ్గే అవకాశాలున్నాయి. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ నివేదికలో స్మార్ట్‌ఫోన్‌ల తయారీకి ఉపయోగించే ఎలక్ట్రానిక్స్ భాగాలపై దిగుమతి సుంకాన్ని తగ్గించవచ్చని పేర్కొంది. ప్రభుత్వం చర్య మేక్ ఇన్ ఇండియాను ఊతమిస్తుందని చెప్పింది.



# బడ్జెట్ ఎంతగానో నచ్చింది:ఆనంద్ మహీంద్రా



**హైదరాబాద్,ఫిబ్రవరి1(వెలుతురు):** ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా సమకాలీన విషయాలపై తనదైన శైలిలో స్పందిస్తుం టారు. తాజాగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ పైనా ఆయన స్పందించారు. ఈ బడ్జెట్ తనకు ఎంతగానో నచ్చిందని అన్నారు. బడ్జెట్ లో కొన్ని కీలక అంశాలను ఆయన సోషల్ మీడియా వేదికగా ప్రస్తావించారు. నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంపై కూడా స్పందించారు. కుటుంబ బడ్జెట్ కు కేంద్ర బడ్జెట్ కు ఉన్న పోలికను కూడా పేర్కొన్నారు. బడ్జెట్ అనగానే మనం అంచనాలు పెంచేసుకుంటున్నాం. బోలెడన్నీ పథకాలు, వాస్తవవిరు ద్ధమైన ఆశలు పెట్టేసుకుంటున్నాం. బడ్జెట్‌లో ప్రతిసారీ భారీ పథకాలు, విధానపరమైన మార్పులు ఉండాల్సిన అవసరం లేదు. ఇలాంటివి ఏడాది పొడుగూనా జరుగుతూ ఉండాలి. సాధారణ కుటుంబాల బడ్జెట్ లాగానే కేంద్ర బడ్జెట్ కూడా రాబడి పోబడులను సమీక్షించుకునేందుకు ఓ అవకాశం. ఆర్థిక క్రమశిక్షణ పాటించాల్సిన సమయం. మనకున్న వనరులకు లోబడి . జీవించేందుకు ప్రయత్నిస్తూ, భద్రమైన భవిష్యత్తుపై పెట్టుబడులు పెడితే మనపై మనకు నమ్మకం పెరుగుతుంది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు మనపై నమ్మకం పెరుగుతుంది. గత కొన్నేళ్లుగా నేను చెబుతున్నది ఇదే' అని ఆయన సోషల్ మీడియా వేదికగా వ్యాఖ్యానిం చారు. తక్కువ నిడివి గల బడ్జెట్ ప్రసంగాల్లో ఇదీ ఒక టని మెచ్చుకున్న ఆయన, బ్జడెట్ అంశాలను కాన్ఫి డెంట్‌గా వినిపించారంటూ ప్రశంసించారు. ఎన్నికల వేళ బ్జడెట్‌లో ప్రజాకర్షక పథకాలు లేకపోవడంపై కూడా ఆనంద్ మహీంద్రా హర్షం వ్యక్తం చేశారు. ద్రవ్యలోటు విషయంలో అనుకున్న లక్ష్యం కంటే మెరు గైన ఫలితం సాధించామని, ఆర్థిక వ్యవస్థ నిర్వహణ పరంగా చూస్తే ఇది మంచి విజయమని వ్యాఖ్యానిం చారు. టాక్సులు, డ్యూటీల్లో పెద్దగా మార్పులు లేకపోవడాన్ని ఆనంద్ మహీంద్రా ప్రస్తావించారు. వ్యాపారస్తులు ఇలాంటి సుస్థిరతనే కోరుకుంటారని చెప్పారు. పన్ను-జీడీపీ నిష్పత్తి అధికంగా ఉన్న విష యాన్ని కూడా ప్రస్తావించిన మహీంద్రా.. ఇది దేశానికి ఆర్థిక స్థిరత్వాన్ని ఇస్తుందని, అవసరమైన సందర్భాల్లో నిధుల లభ్యతను కూడా పెంచుతుందని అన్నారు. తన బడ్జెట్ గొప్పదనాన్ని కేంద్ర మంత్రి ఘనంగా చెప్పుకోవా లని కూడా ఆయన సూచించారు. ఇక బడ్జెట్‌లోని ప్లాన్స్‌ను మరింత నమ్మకంతో అమలు చేయచ్చంటూ ముగించారు.




## మధ్యతరగతి ఇళ్ల కోసం

# హౌసింగ్ స్కీమ్

## రాబోయే ఐదేళ్లలో 2కోట్ల ఇళ్ల నిర్మాణం

## కోటి ఇళ్లకు నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(వెలుతురు):** మధ్య తరగతికి కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. అర్హులైన వారికి ఇళ్ల కొనుగోలు, సొంతింటి నిర్మాణం కోసం హౌసింగ్ స్కీమ్ తీసుకొస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. బస్తీలు, అద్దె ఇళ్లలో ఉండేవారి సొంతింటి కలను నిజం చేస్తామని తన ప్రసంగంలో పేర్కొన్నారు. అలాగే, పీఎం ఆవాస్ యోజన కింద రాబోయే ఐదేళ్లలో 2 కోట్ల ఇళ్ల నిర్మాణం చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. సొంతింటి నిర్మాణం కోసం తీసుకొచ్చిన 'పీఎం ఆవాస్ యోజన గ్రామీణ్' కరోనా కాలంలోనూ కొనసాగిందని నిర్మలా సీతారామన్ చెప్పారు. 3 కోట్ల ఇళ్ల నిర్మాణం లక్ష్యాన్ని త్వరలో చేరుకోనున్నామని చెప్పారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని రాబోయే ఐదేళ్లూ ఈ పథకాన్ని కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మొత్తం 2 కోట్ల ఇళ్లను నిర్మించనున్నట్లు వివరించారు. విద్యుత్ బిల్లుల నుంచి సామాన్య ప్రజలకు విముక్తి కలిగించేలా బ్జడెట్‌లో నూతన పథకాన్ని ఆర్థికమంత్రి ప్రకటించారు. దేశవ్యాప్తంగా కోటి ఇళ్లకు నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు సరికొత్త రూఫ్‌టాప్ సోలారైజేషన్ స్కీమ్‌ను తీసుకురానున్నట్లు తెలిపారు. దీనివల్ల గృహ వినియోగదారులకు ఏటా రూ. 15వేల నుంచి రూ.18 వేల వరకు ఆదా అవుతుందని తెలిపారు. ఈ పథకం గురించి అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ప్రకటించిన విషయం తెలిసిందే.

# మధ్యంతర బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం

## లోక్‌సభలో ప్రవేశానికి ముందు మంత్రి వర్గం భేటీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(వెలుతురు):** కేంద్ర కేబినెట్ గురువారం సమావేశమై మధ్యంతర బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. సమావేశానికి ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు పలువురు కేంద్రమంత్రులు హాజరయ్యారు. ప్రస్తుతం



కేంద్ర ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్. ఈ ఏడాది ఏప్రిల్, మే మధ్య పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. బ్జడెట్‌కు ముందు నిర్మలా సీతారామన్ రాష్ట్రపతిని కలిశారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రికి స్వీటు తినిపించారు. అనంతరం అక్కడి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌కు చేరుకొని కేబినెట్ సమావేశంలో పాల్గొన్నారు. బడ్జెట్ నేపథ్యంలో పత్రులు పార్లమెంట్‌కు చేరుకున్నారు. మధ్యంతర బ్జడెట్ సందర్భంగా ఐఎంసీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్ సమీర్ సోమయ్య మాట్లాడుతూ మధ్యంతర బ్జడెట్‌కు కొన్ని పరిమితులు ఉన్నాయన్నారు. దేశంలో యువ జనాభా ఎక్కువగా ఉందని.. వారికి నైపుణ్యం అవసరమన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ 6.5శాతం అంతకంటే వేగంగా వృద్ధి చెందేందుకు రక్షణ, అంతరిక్షం, వ్యవసాయ రంగాల్లో స్టార్టప్‌లను సృష్టించాల్సిన అవసరం ఉందన్నారు. ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మాజీ చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ ఆఫ్ ఇండియా కేవీ సుబ్రమణియన్ మాట్లాడుతూ ఎన్నికల తర్వాత పూర్తి బ్జడెట్‌ను జూన్, జూలైలో తీసుకువచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. అలాంటి పరిస్థితుల్లో ప్రస్తుత మధ్యంతర బ్జడెట్‌లో ఎక్కువ కేటాయింపులు ఉండకపోవచ్చన్నారు. ఆర్థిక వ్యవస్థ చాలా మంచి స్థితిలో ఉందని, 7.3 శాతం వేగంతో వృద్ధి చెందుతుందన్నారు.

# మొరార్జీ దేశాయ్ రికార్డు సమం నిర్మల

## వరుసగా ఆరోసారి బడ్జెట్ ప్రతిపాదించిన నిర్మల

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(వెలుతురు):** లోక్ సభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్ర అర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అరుదైన రికార్డు సృష్టించారు. పార్లమెంట్ లో ఆమె బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇది ఆరోసారి కావడం విశేషం. 2019 జూలై నుండి ఐదుసార్లు పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆమె ఈ సారి ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ



పెట్టారు. దీంతో గతంలో మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ తరువాత వరుసగా ఆరోసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన అర్థిక శాఖ మంత్రిగా ఆమె ఆరుదైన ఘనత సాధించారు. మొరార్జీ దేశాయ్ ఆర్థిక మంత్రిగా 1959-1964 మధ్య ఐదు వార్షిక బ్జడెట్‌లు, ఒక మధ్యంతర బ్జడెట్‌ను సమర్పించారు. ఆయన గరిష్టంగా లోక్‌సభలో పదిసార్లు బ్జడెట్ సమర్పించారు. ఇక లోక్‌సభలో మన్మోహన్ సింగ్, అరుణ్ జైట్లీ, చిదంబరం, యశ్వంత్ సిన్హాలు ఐదు సార్లు బ్జడెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందిరా గాంధీ తరువాత పార్లమెంట్ లో బ్జడెట్ ప్రవేశ పెట్టిన రెండో మహిళా నిర్మలా సీతారామన్ కావడం విశేషం. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత, అరుణ్ జైట్లీ ఆర్థిక మంత్రిత్వ శాఖ బాధ్యతలు స్వీకరించారు. 2014-15 నుండి 2018-19 వరకు వరుసగా ఐదు బ్జడెట్‌లను సమర్పించారు. 2019 ఫిబ్రవరి 1న పీయూష్ గోయల్ 2019-20 మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. దేశంలో సార్వత్రిక ఎన్నికల సమయంలో మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెడతారు. జూన్‌లో ఏర్పడే అవకాశం ఉన్న కొత్త ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి సంబంధించిన తుది బడ్జెట్‌ను జులైలో ప్రవేశపెట్టనుంది.



# గోధుమతో వెరైటీలు

గోధుమ పిండితో పుల్కాలు, పూరీలు, చపాతి, పరోటాలు సాధారణంగా చేస్తూనే ఉంటాం. పిల్లలు, పెద్దలు ఇష్టంగా తినే కొన్ని వంటకాలు చేసుకోవచ్చు. రైస్ కన్నా గోధుమలతో చేసిన వంటకాలు అందరూ ఇష్టపడుతుంటారు కూడా. గోధుమ పిండితో లడ్డూలు, తీపి దోశె, కారం దోశె, తీపి పొంగడాలు, కారం పొంగడాలు, మడత పూరీలు, కాజాలు వంటివి చేద్దాం రండి.

## గోధుమ లడ్డూలు

గోధుమ రవ (సన్ననిది) 4 కప్పులు,
పంచదార 3 కప్పులు
నెయ్యి 2 కప్పులు, ఏలకులు 8,
జీడిపప్పులు 16, బాదం పప్పులు 16, కిస్‌మిస్‌లు 24,
ఎండుకొబ్బరి 1 కప్పు

ముందుగా గోధుమ రవ్వను దోరగా నెయ్యి కొంచెం వేసి



**తయారు చేసే విధానం:** వేయించాలి. రవ్వను పంచాదారను కలిపి కొద్దిగా మిక్సీ పట్టాలి. బాదం, జీడిపప్పు దోరగా వేయించి ఏలకులు చేర్చి కచ్చాపచ్చగా మిక్సీ పట్టాలి. అన్నీ కలిపి ఈ పిండిలో చేర్చి బాగా కలపాలి. మిగతా నెయ్యి చేర్చి లడ్డూలుగా కట్టుకోవాలి. మెత్తగా ఉండే ఈ లడ్డూలు ఆరోగ్య రీత్యా చాలా మంచిది. పంచదారకు బదులు బెల్లం కూడా చేర్చుకోవచ్చు. బెల్లంతో చేసిన లడ్డలనూ షుగర్ పేషెంట్స్‌కు కూడా తినొచ్చు.

## కారం పొంగడాలు

బియ్యం పిండి 1 కప్పు, గోధుమ పిండి 2 కప్పులు
ఉప్పు 2 చెంచాలు, జీలకట్ట 2 చెంచాలు
అల్లం వెల్లుల్లి పేస్ట్ 4 చెంచాలు,
నూనె 1/2 కప్పు, సన్నగా తరిగిన ఉల్లిపాయలు
సన్నగా తరిగిన పచ్చిమిరపకాయలు (తగినంత)
సోడా 1/2 చెంచా, పెరుగు సరిపడినంత

**తయారు చేసే విధానం:** బియ్యం, గోధుమ పిండ్లకు పెరుగు చేర్చి



బజ్జీల పిండిమాదిరి కలుపుకోవాలి. దీనిలో జీలకర్ర, అల్లం వెల్లువి పేస్టు, పచ్చిమిరప, ఉల్లిపాయల ముక్కలు అన్నీ చేర్చి, ఉప్పు , సోడా కలుపుకోవాలి. పొంగడాలు గుంటకు నూనె రాసి ఈ పిండిని పోసి మూత పెట్టి స్టవ్ పైన సన్నని సెగతో కాల్చుకోవాలి. పొంగడాలు కొద్ది సేపటికి ఎర్రగా కాలి మంచి వాసన వస్తాయ. అపుడు తిరగవేసి మళ్లీ కొద్ది సేపు కాల్చుకుని వీటిని వేరే పళ్లెంలోకి తీసుకోవాలి. ఒకవేళ పొంగడాల పెనం లేకపోతే దోసె పెనం మీద కాస్త లావుగా అంటే వూతప్పం మాదిరి వేసుకొని కాల్చుకుంటే ఎంతో బాగుంటాయి.

## తీపు దోశెలు

గోధుమ పిండి 2 కప్పులు,
బియ్యం పిండి 4 చెంచాలు
మెత్తని బెల్లం 1 కప్పు, ఏలకులు 5
కొబ్బరికోరు 5చెంచాలు
జీడిపప్పు, బాదం పప్పులు పొడి 5 చెంచాలు
ఏలకులు 5, కొబ్బరి కోరు 5 చెంచాలు



జీడిపప్పు, బాదం పప్పు పొడి 5 చెంచాలు
నెయ్యి 1/4 కప్పు, కిస్‌మిస్‌లు 24
సోడా 1 చెంచా, పాలు 1 కప్పు

**తయారు చేసే విధానం:** ముందుగా పిండిలో అన్నీ కలిపి పాలు పోసి సోడా చేర్చి కొంచెం నీరు చేర్చుతూ దోశెల పిండిలా కలపాలి. ఈ పిండిని దోసెలపెనం మీద వేయాలి. సన్నని సెగమీద కాల్చాలి. చిన్న పిల్లలకు పెద్దవారికి కూడా ఇవి ఎంతో బాగుంటాయ.

## మసాలా దోసె

కావలసిన పదార్థాలు:
గోధుమ పిండి 4 కప్పులు
బియ్యం పిండి రెండు కప్పులు
గోధుమ రవ్వ (ఉప్మారవ) ఒక కప్పు
పెరుగు సరిపడినంత
దోసెలు వేయడానికి సరిపడినంత నూనె



**తయారు చేసే విధానం:** పిండిని పెరుగుతో కలుపుకుని ఓ గంటపాటు నిలువపెట్టాలి. ఆ తరువాత గరిటజారుగా చేసుకొని పెనాన్ని వేడి చేసి దోసెలు వేసుకోవాలి. ఇవి ఒకవైపు కాల్చితే సరిపోతాయ. వీటి మీద కావాలంటే సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు అలంకరించుకుంటే బాగుంటుంది.

# హలీం సలాం



ఆరో నిజాం నవాబు మహబూబ్ అలీఖాన్ తన సంస్థానంలో పోలీసు వ్యవస్థను బలోపేతం చేసేందుకు కీలకమైన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పర్షియా నుంచి ప్రత్యేక ఆహ్వానితులు వచ్చారు. రంజాన్ ఉపవాసదీక్ష విరమణకు వడ్డించే వంటకాల్లో ఓ ప్రత్యేక డిష్ గురించి పర్షియా ప్రతినిధులు ప్రస్తావించారు. వెంటనే నవాబు షాహీ దస్తర్ ఖానా (వంటగది) సిబ్బందిని పిలిపించి ఆ వంటకాన్ని సిద్ధం చేయించారు. అదే హలీమ్. అలా పర్షియా నుంచి పరిచయమైన హలీం హైదరాబాద్ బిర్యానీలాగే ఇక్కడి వంటకమైంది.

ఇరాన్, ఇరాక్, తదితర అరబ్ దేశాల్లో తయారయ్యే హలీంలో గోధుమలు, మాంసం, పప్పు, ఉప్పు, నూనె మాత్రమే వినియోగిస్తారు. కానీ హైదరాబాద్ హలీంకు మొదట నెయ్యి తోడైంది. ఆ తరవాత కారం, షాజీరా, లవంగాలు, అల్లం, వెల్లుల్లి, పచ్చిమిర్చి జతకట్టాయి. ఆ తరువాత అనేక రకాల మార్పులతో మరింత గొప్ప రుచిని సంతరించుకుంది. ఏడో నిజాం నాటికి హలీంకు అనూహ్యమైన డిమాండ్ వచ్చింది. పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఇరాన్, ఇరాక్, సింగపూర్, ఇండోనేషియా, యెమన్, అరబ్ ఎమిరేట్స్, అమెరికా, బ్రిటన్‌లలో లొట్టలేసుకుంటూ ఆరగించే వంటకం హైదరాబాద్ హలీం..

### ఐదు దశాబ్దాల క్రితమే..

నవాబ్ ఉస్మాన్ ఆలీఖాన్ హయాంలో బ్రహ్మాండమైన ఆదరణ పొందినప్పటికీ హలీం అమ్మకాలు మాత్రం ఐదు దశాబ్దాల క్రితమే మొదలయ్యాయి. ఇరాన్ నుంచి నగరానికి వచ్చిన ఓ కుటుంబం పాతబస్తీలోని చార్మినార్ వద్ద మదీనా సర్కిల్‌లో 'మదీనా' పేరుతో హోటల్ పెట్టి హలీం విక్రయాలను ప్రారంభించింది.

### భిన్న'రుచుల' పసందు..

తొలినాళ్లలో నాన్‌వెజ్‌తో తయారైన హలీం ఇప్పుడు వెజిటేరియన్‌గా కూడా లభ్యమవుతోంది. నాన్‌వెజ్‌లో మటన్, చికెన్, బీఫ్, ఫిష్, ఈమూ హలీంలు ప్రత్యేకం. ఇందులో సైతం దక్కని, ఇరానీ, అరేబియన్, జఫ్రానీ, యమనీ విధానాల్లో తయారు చేస్తుంటారు. కొవ్వు తక్కువగా ఉండే ఈమూ హలీం తయారీ రెండేళ్ల క్రితం ప్రారంభమైంది. వెజిటేరియన్‌లో కూడా అనేక రకాలుగా హలీం హోటల్స్‌లో దొరుకుతోంది.

### 'పిస్తా'కు ప్రత్యేక గుర్తింపు

హలీం తయారీలో నాణ్యత, ప్రమాణాలు పాటిస్తున్నందుకు హైదరాబాద్ పిస్తా హౌస్‌కు జాతీయ స్థాయిలో జియోగ్రాఫికల్ ట్యాగ్ లభించింది. పాతబస్తీలోని శాలిబండలో 1997లో ప్రారంభమైన పిస్తా హౌస్ అనతి కాలంలో దేశ విదేశాలకు విస్తరించి ప్రత్యేకతను చాటుకుంది. ఇప్పటికే ఐఎస్ఐ మార్కుతో పాటు, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో 514 అవార్డులు లభించాయి. ప్రతిరోజు సుమారు ఐదు క్వింటాళ్ల వరకు హలీం తయారు చేసి హైదరాబాద్‌తో పాటు దేశంలోని వివిధ నగరాల్లో 400కు పైగా ఔట్‌లెట్ల ద్వారా విక్రయిస్తున్నారు. అమెరికాలోని డల్లాస్, కాలిఫోర్నియా, న్యూజెర్సీ, తదితర ప్రాంతాల్లో 'పిస్తా'కు ఏడు బ్రాంచీలు ఉన్నాయి.

### తయారీ ప్రత్యేకం..

ఈ ప్రత్యేక వంటకం తయారీ కూడా ప్రత్యేకమే. హలీం తయారీకి కనీసం 9 గంటల సమయం పడుతోంది. తెల్లవారు జామున 4 గంటలకే తయారీ విధానం ప్రారంభమవుతుంది.

హలీం వంటకంలో మటన్, గోధుమలు, అన్ని పప్పులు, బాస్మతి బియ్యం, నెయ్యి, అల్లం వెల్లుల్లి పేస్ట్, ఉల్లిగడ్డ, పచ్చిమర్చి, యాలకులు, దాల్చినచెక్క, మిరియాలు, కొత్తిమీర, నూనె, డ్రైఫ్రూట్స్ తదితర వాటిని వినియోగిస్తారు.

ముందుగా గిన్నెలో మాంసం, నీటిని కలిపి బాగా ఉడికిస్తారు. అనంతరం గోధుమలు, బాసుమతి బియ్యం, పప్పులు, అల్లం వెల్లుల్లి పేస్ట్, మసాల దినుసులు, పచ్చిమిర్చి బాగా ఉడికించి మెత్తగా దంచుతారు. అనంతరం సమపాళ్లలో నెయ్యి కలుపుతారు.

ఫిష్ హలీంలో గోధుమలు, మసాలాలు కలిపి ఉడికించి చివరన చేప ముక్కలను కలిపి తయారు చేస్తారు.

> **ప్రపంచానికి రుచి చూ'పిస్తా'..**
>
> ప్రపంచ వ్యాప్తంగా హలీం విక్రయాలను విస్తరించాలని నిర్ణ యించాం. ఇందుకు 'టార్గెట్ 2020'గా పెట్టుకున్నాం. ఇప్పటికే దేశంలోని మెట్రో నగరాలతోపాటు వివిధ దేశాలకు 'హైదరాబాద్ పిస్తా హలీమ్'ను ఎగుమతి చేస్తున్నాం. అమెరికాలో ప్రత్యేకంగా హలీం తయారు చేస్తున్నాం. వచ్చే ఏడాది స్విడ్జర్లాండ్, జెనీవా నగరాల్లో కేంద్రాలను ప్రారంభిస్తాం. వెబ్‌సైట్ ద్వారా కూడా ఆర్డర్ తీసుకొని పంపిస్తున్నాం.
>
> – మహ్మద్ అబ్దుల్ మాజీద్, పిస్తాహౌస్ యాజమాని

### రుచుల్లో రకాలు.. దక్కనీ హలీం

ఇక్కడి ప్రజల ఆహారపు అలవాట్లకు అనుగుణంగా తయారు చేస్తారు. ఇందులో గోధుమలు కంటే మాంసం మోతాదు రెండింతలు అధికంగా ఉంటుంది. నెయ్యితో పాటు ఇతర దినుసులను వినియోగిస్తారు.

### ఇరానీ హలీం

ఇరానీ హలీం ఘాటుగా ఉండదు. డ్రై ఫ్రూట్స్‌తో పాటు గోధుమలు, మినపప్పు, తక్కువ మోతాదులో మసాల దినుసులు వినియోగిస్తారు.

### వెజిటేరియన్ హలీం

శాకాహారుల కోసం ప్రత్యేకంగా వెజిటేరియన్ హలీంలను కూడా కొన్ని హోటల్స్ అందిస్తున్నాయి. గోధుమ రవ్వతో పాటు మసాల దినుసులు కలిపి ఈ వంటకం చేస్తారు. దీనిలో బీన్స, క్యారెట్, కీరా, పచ్చి బటానీ కలిపి ఉడికిస్తారు. ఘాటుగా ఉండకుండా పలు హోటల్స్‌లో పెరుగు, పాలు కూడా కలుపుతారు.

### ప్యారడైజ్ స్పెషల్..

హైదరాబాద్ బిర్యానికి ప్యారడైజ్ హోటల్‌కు ఎంత పేరుందో.. స్వచ్ఛమైన హలీంకు సైతం ఇక్కడ గొప్ప ఆదరణ ఉంది. 'హలీం తయారీకి ఉపయోగించే నాణ్యమైన మాంసం, గోధుమలు, స్వచ్ఛమైన నెయ్యి, దినుసులు అన్నీ హైదరాబాదీవే'అని చెబుతారు హోటల్ మేనేజర్ అహ్మద్.

ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఇక్కడ హలీం ప్రియుల సందడి మొదలవుతుంది. 60 ఏళ్ల క్రితం ప్రారంభమైన ప్యారడైజ్ హోటల్‌లో 28 ఏళ్ల నుంచి హలీంను రుచి చూపిస్తున్నారు.

### ధరలు ఇలా..

మటన్ హలీం రూ. 90 నుంచి 170 వరకు, చికెన్ రూ. 70 నుంచి 90 వరకు, వెజిటేరియన్ హలీం రూ.70 నుంచి రూ.90 వరకు లభిస్తోంది. వీటిలో సింగిల్, ప్లేట్, స్పెషల్, ఫ్యామిలీ, జంబో ప్యాక్ ధరలు వేర్వేర్వుగా ఉంటాయి.



# శ్రీశైలంలో లోకేశ్ దంపతుల పూజలు

## ఆలయ మర్యాదలతో స్వాగతించిన అధికారులు

**శ్రీశైలం,ఫిబ్రవరి1(వెలుతురు):** శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామివారిని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అంతకుముందు ఆలయం వద్ద లోకేశ్‌తో పాటు ఆయన సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్‌కు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు చేశారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అర్చకులు వారికి వేదాశీర్వచనం పలికి తీర్థ ప్రసాదాలు, జ్ఞాపిక అందజేశారు. తొలుత సాక్షి గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శ్రీశైలం ఆలయం రాజగోపురం వద్ద లోకేష్, బ్రాహ్మణిలకు అర్చకులు, ఏఈవో హరిదాస్, అధికారులు స్వాగతం పలికారు. లోకేష్ దంపతులు ధ్వజస్తంభానికి నమస్కరించి భ్రమరాంబా అమ్మవారిని దర్శించుకున్నారు. మల్లికార్జునస్వామికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకేష్ దంపతులు వేద పండితుల వేద ఆశీర్వాదం తీసుకున్నారు. ఆలయ అధికారులు లోకేష్ దంపతులకు అమ్మవారి ప్రసాదంతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. శ్రీశైలం పర్యటనలో భాగంగా ప్రత్యేక హెలికాప్టర్‌లో హైదరాబాద్ నుంచి సున్నిపెంట హెలిప్యాడ్‌కు లోకేష్ దంపతులు చేరుకున్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ దంపతులకు మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, నందికొట్కూరు టీడీపీ ఇంచార్జి గౌరు వెంకటరెడ్డి, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి, ఇతర నేతలు ఘన స్వాగతం పలికారు. రోడ్డు మార్గంలో సాక్షిగణపతి ఆలయానికి యువనేత చేరుకున్నారు. సాక్షి గణపతి ఆలయాన్ని దర్శించిన లోకేష్... కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భారత్ అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్

## కేంద్ర బడ్జెట్‌పై అచ్చన్నాయుడు

**అమరావతి,ఫిబ్రవరి1(వెలుతురు):** 2047 నాటికి అభివృద్ధి భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ ఉందని ఏపీ టీడీపీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం లోక్‌సభలో కేంద్రం ప్రవేశపెట్టిన బ్జడెట్‌పై అచ్చెన్న మాట్లాడుతూ... మౌళిక రంగానికి, స్కిల్ ఇండియాకు కేంద్ర



తోడ్పాటును స్వాగతిస్తున్నామన్నారు. విభజనచట్టం హామీల అమలుకు నిధులు సాధించడంలో జగన్ మరోమారు విఫలమయ్యారని విమర్శించారు. వైసీపీకి 31 మంది ఎంపీలు ఉన్నా ఉపయోగం శూన్యమన్నారు. స్వాంత్రంత్యం సాధించి 2047 నాటికి 100 ఏళ్లు పూర్తి చేసుకునే సమయానికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేలా కేంద్ర బ్జడెట్ ఉందని చెప్పుకొచ్చారు. బ్జడెట్ నిర్ణయాలు ఆ లక్ష్యసాధన దిశగా ఉన్నాయన్నారను. మౌళిక రంగానికి, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వడం మంచి పరిణామమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# జగన్‌కు రోజులు దగ్గరపడ్డాయి

## వ్యవస్థలను సర్వనాశనం చేసిన ఘనుడు : బిజెపి నేత విష్ణుకుమార రాజు విమర్శలు

**విశాఖపట్టణం,ఫిబ్రవరి1(వెలుతురు):** ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దగ్గరపడిందని... ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు సీఎంకు లేదని, రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను జగన్ నాశనం చేశారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్ రాజు తీవ్ర స్థాయిలో విమర్శించారు. గురువారం విశాఖలో పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల కార్యాలయాన్ని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతారామాంజనేయ చౌదరి, విష్ణుకుమార్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా విష్ణుకుమార్ రాజు మీడియాతో మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో వైసీపీ గుర్తు ఫ్యాన్‌కు ఓటు వేస్తే మెడకు ఉరితాడు బిగించుకున్నట్లేనని అన్నారు. సీఎం జగన్ ఇచ్చిన హామీలు ఏవీ నెరవేరలేదని.. మద్యపాన నిషేధం చేసి ఎన్నికలకు వెళ్తామని చెప్పిన ముఖ్యమంత్రి మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న మద్యం తాగి అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని విష్ణుకుమార్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ భీమిలిలో 40 వేల మంది పట్టే స్థలంలో 'సిద్ధం' సభ నిర్వహించి నాలుగు లక్షల మంది వచ్చారని ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రజా పోరు కార్యక్రమంలో జగన్ చేసిన దుర్మార్గాలను ఎండగడతామన్నారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ.. 25 లోక్ సభ నియోజకవర్గాలలో బీజేపీ ఎన్నికల నిర్వహణ కార్యాలయాలను ప్రారంభించామన్నారు. రాబోయే ఎన్నికలను ఎదుర్కోవడానికి బీజేపీ కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారని సీతారామాంజనేయ చౌదరి పేర్కొన్నారు.

# నెల్లూరు నిజం గెలవాలిలో భువనేశ్వరి

## సుధాకర్ కుటుంబానికి 3 లక్షల చెక్కు అందచేత

**నెల్లూరు,ఫిబ్రవరి1(వెలుతురు):** 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి గురువారం నెల్లూరు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా కొమ్మి గ్రామంలో టీడీపీ కార్యకర్త తాటిపర్తి సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రబాబు జైల్లో ఉన్న సమయంలో సుధాకర్ గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో సుధాకర్ భార్య వెంగమ్మ, కుటుంబసభ్యులను భువనేశ్వరి ఓదార్చి.. రూ.3 లక్షల చెక్కును అందజేశారు. సుధాకర్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భువనేశ్వరి హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్థులతో సమావేశమైన భువనేశ్వరి.. వారితో మాట్లాడుతూ.. 'మనల్ని ఎంతగా ఇబ్బంది పెట్టారో మీ అందరికీ తెలుసు. చంద్రబాబు మళ్లీ సీఎం అవుతారు. పేదలందరికీ ప్రతీఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారు. ఎంత మంది పిల్లలు ఉన్నా.. అందరికీ రూ.15 వేలు చొప్పున ఇస్తారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం. దయచేసి ఏదీ దుర్వినియోగం చేయొద్దు' అని భువనేశ్వరి కోరారు.

# బావిలో పడ్డ కారు: ఇద్దరు మృతి

**కడప,ఫిబ్రవరి1(వెలుతురు):** వైఎస్సార్ జిల్లా లింగాల మండలం ఇప్పట్ల గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. అనంతపురం నుంచి పులివెందులకు కారులో వెళుతుండగా రోడ్డు పక్కన ఉన్న బావిలో కారు బోల్తా పడింది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు మూడు గంటల పాటు క్రేన్ సహాయంతో కారును బయటకు తీశారు. మృతుల్లో ఒకరు మహారాష్ట్ర వాసి ప్రకాశ్ ఠాగూర్, ఢిల్లీకి చెందిన సునీల్ కేల్‌వానిగా పోలీసులు గుర్తించారు. మృతులు అరటిని కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు విక్రయించేవారని తెలిపారు. మృతదేహాలను ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు లింగాల పోలీసులు తెలిపారు.

# దేశ బడ్జెట్‌లో ఏ రాష్ట్రం గురించి ప్రస్తావన ఉండదు

## బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు

**అమరావతి,ఫిబ్రవరి1(వెలుతురు):** బడ్జెట్‌లో ఏ రాష్ట్రం గురించి ప్రస్తావన ఉండదు.. ఇది దేశ బడ్జెట్ అని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు అన్నారు. రాష్ట్రాలకు గత బడ్జెట్‌లో దీర్ఘకాలం పాటు సున్నా వడ్డీతో రుణాలు ఇచ్చారు.. ఇప్పుడు కూడా కేటాయించారని తెలిపారు. విభజన చట్టంలో పొందుపరిచిన చాలా అంశాలు నెరవేర్చారని.. ఖచ్చితమైన డెడ్ లైన్ అవసరం లేదన్నారు. చట్టంలో ఉన్న అంశాలన్నీ కేంద్రం నెరవేరుస్తుందన్నారు. ఏపీ, తెలంగాణలో బీజేపీ ఎంపీలను ఎక్కువ సంఖ్యలో గెలిపిస్తే అధిక లాభాలు కేంద్రం నుంచి వస్తాయన్నారు. రైల్వే జోన్ అంశం బీజేపీ పూర్తి చేస్తుందని.. రైల్వే జోన్‌కి ఏపీ ప్రభుత్వం భూమిని ఇవ్వలేదన్నారు. కేంద్రం హామీ ఇచ్చినవి అన్ని కేంద్రం నెరవేరుస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పరిస్థితి దేశవ్యాప్తంగా అగమ్యగోచరంగా ఉందని.. దేశంలో జెండా ఎత్తేసిందని ఎంపీ జీవీఎల్ ఎద్దేవా చేశారు.ఏపీలో కనుచూపుమేరలో కాంగ్రెస్ లేదని.. రాష్ట్రానికి నష్టం జరిగింది కాంగ్రెస్ పార్టీ వల్లేనని ఆయన విమర్శించారు. రాజకీయ ఉద్దేశంతో తెలుగు రాష్ట్రాలను కాంగ్రెస్ మోసం చేస్తుందన్నారు. ఏపీలో కాంగ్రెస్ లేదని ఆయన వ్యాఖ్యానించారు. పొత్తులపై అంతిమ నిర్ణయం జాతీయ నాయకులు నిర్ణయం తీసుకుంటారని.. జనసేనతో పొత్తులో ఉన్నామన్నారు. చిరంజీవికి పద్మభూషణ్ వెనుక రాజకీయ ఉద్దేశాలు లేవన్నారు. రానున్న ఐదేళ్లలో బీజేపీ ప్రభుత్వం ఉంటుందన్న నమ్మకం బీజేపీకే కాదు విపక్షాలు, ప్రజలకు కూడా ఉందన్నారు. మార్పుకు సూచికంగా బడ్జెట్ ఉందన్నారు. 2013 –14లో భారత్ అత్యంత బలహీనమైన ఆర్థిక వ్యవస్థను కలిగి వుంది. దేశ జీడీపీ 7.2 ఉంది అంటే



ఇది ప్రపంచాన్ని ఆశ్చర్య పరిచే అంశమని.. భారత్ ప్రపంచంలో మెరిసే తారలా ఉందన్నారు.పెట్టుబడుల రంగంలో 10 లక్షల కోట్ల పెట్టుబడులు గత బడ్జెట్‌లో కేటాయించారని.. ఈ సంవత్సరం 11 లక్షల 10 వేల కోట్లకు పెట్టుబడుల రంగానికి కేటాయించారని ఆయన చెప్పారు. ఇది తాత్కాలిక బడ్జెట్ కాకుండా.. దేశ అభివృద్ధిని కొనసాగించే బడ్జెట్‌లా ఉందన్నారు. కేంద్ర బడ్జెట్ నాలుగు వర్గాల కోసం ఉందని.. యువత ,మహిళలు, రైతులు పేదల అభివృద్ధి కోసం ఆర్థిక ప్రణాళికను బడ్జెట్ ద్వారా రూపొందించారని ఎంపీ జీవీఎల్ చెప్పారు. మధ్యతరగతి వారికోసం అద్దె ఇళ్లలో ఉండే వారికోసం సొంత ఇంటి కలను నెరవేర్చేలా కేంద్రం వ్యవహరించబోతుందన్నారు. 3 కోట్ల మంది మహిళలను లక్షాధికారులను చేయాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. ఆక్వా ఉత్పత్తులను పెంచేలా ,ఉద్యోగాలు కల్పించేలా కేంద్ర నిర్ణయాలు ఏపీకి మేలు కలిగిస్తాయని ఆయన వెల్లడించారు.రైల్వేలో మూడు ఎకనామిక్ కారిడార్లలో తెలుగు రాష్ట్రాలు లాభపడతాయన్నారు. 40 వేల పాత భో గీలను వందే భారత్ స్థాయికి కేంద్రం తీసుకురానుందన్నారు.ఎంపీ జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ.."లక్ష కోట్లతో సంస్థను ఏర్పాటు చేసి నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించేలా ,రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కి అవకాశం ఇవ్వాలని ఇన్నోవేషన్ ఫండ్‌కి కేంద్రం శ్రీకారం కట్టబోతుంది. దేశ ఆర్థిక స్థితిగతులపై ఈ బడ్జెట్ సమావేశాల్లో వైట్ పేపర్ రిలీజ్ చేస్తాం. 2014 కి ముందు దేశ ఆర్థిక వ్యవస్థ బాలేదు.. బ్యాంకింగ్ వ్యవస్థ విచ్ఛిన్నం అయ్యింది. రెవెన్యూ లోటు తక్కువ చేసి చూపారు. చిదంబరం హయాంలో తప్పుల లెక్కలు చూపారు. యూపీఏ ప్రభుత్వం చేసిన అప్పులు మోడీ ప్రభుత్వం తీర్చింది. భారత ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం ఉంటుందని గతంలో ఇది బహిర్గత పరచలేదు. ఇప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంది కాబట్టి దేశ ఆర్థిక పరిస్థితిపై వైట్ పేపర్ రిలీజ్ చేస్తుంది." అని ఆయన చెప్పారు.

# ఒంగోలు ఎంపీ అభ్యర్ధిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి!

**అమరావతి,ఫిబ్రవరి1(వెలుతురు):** ఒంగోలు ఎంపీ స్థానానికి దాదాపు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి పేరును ఖరారు చేసింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం.. త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.. ఇప్పటికే చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఒంగోలు పార్లమెంట్, సంతనూతలపాడు, కందుకూరు, కావలి నియోజకవర్గాల రీజనల్ కో–ఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించింది అధిష్టానం.. అయితే, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డికి సిట్టింగ్ సీటును కొనసాగించేందుకు పట్టుబడుతూ వచ్చారు మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్‌రెడ్డి.. చివరకు అధిష్టానం మొత్తబడకపోవటంతో చేతులెత్తేశారు బాలినేని.. తన పని తాను చూసుకుంటానని తాజాగా వెల్లడించారు.మరోవైపు.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో డోర్స్ క్లోజ్ కావటంతో ప్రత్యామ్నాయం వైపు మాగుంట చూస్తున్నారట.. తెలుగుదేశం పార్టీతో టచ్‌లోకి వెళ్లినట్టు ప్రచారం సాగుతోంది. ఇప్పటికే ఆయన అనుచరులతో మాగుంట మంతనాలు పూర్తిచేశారట.. ఇక, తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డిని ఈసారి పోటీలో నిలపాలని భావిస్తున్నారట మాగుంట.. కుమారుడి రాజకీయ భవిష్యత్తు కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పార్టీ మార్పుపై మాగుంట త్వరలో స్పష్టత ఇచ్చే అవకాశం



ఉందనే చర్చ సాగుతోంది. మొత్తంగా జిల్లాలో మాగుంట శ్రీనివాసుల రెడ్డి వ్యవహారం జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిపోయింది. కాగా, ఐదో లిస్ట్ ద్వారా 4 ఎంపీ, 3 అసెంబ్లీ స్థానాల్లో మార్పులను ప్రకటించింది వైసీపీ అధిష్టానం. ఎమ్మెల్యేగా ఉన్న అనిల్ కుమార్ యాదవ్‌కు నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా ప్రకటించింది వైసీపీ అధిష్టానం. ఐదో జాబితాలో మూడు కొత్త పేర్లు నూకతోటి రాజేష్, రేగం మత్స్యలింగం, డా. సింహాద్రి చంద్రశేఖర్ రావు ఉన్నాయి. రెండు నియోజకవర్గాల్లో రెండోసారి మార్పు జరిగింది.

అరకు అసెంబ్లీకి గొడ్డేటి మాధవి స్థానంలో మత్స్యలింగంకు అవకాశం దక్కింది. ఆదిమూలం పార్టీ ఫిరాయింపుతో పాత స్థానానికి గురుమూర్తిని నియమించారు. తిరుపతి ఎంపీగా మళ్లీ గురుమూర్తికే అవకాశం కల్పించారు. తర్జనభర్జనల తర్వాత అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకు మచిలీపట్నం లోక్ సభ నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. అవనిగడ్డ బాధ్యతలు ప్రముఖ సర్జికల్ అంకాలజిస్ట్ డా.సింహాద్రి చంద్రశేఖరరావుకు అప్పగించారు. మరోసారి కాకినాడ లోకసభ నుంచి బరిలో చలమలశెట్టి సునీల్ నిలబడనున్నారు.

# వై నాట్ 175లో ఆ మూడు ముఖ్యం...

## చంద్రబాబు, పవన్, లోకేశ్‌ల ఓటమికి ప్లాన్

## మూడు నియోజకవర్గాలపై జగన్ ప్రత్యేక దృష్టి

**అమరావతి,ఫిబ్రవరి1(వెలుతురు):** వై నాట్ 175'.. వచ్చే ఎన్నికల కోసం సీఎం జగన్ క్లీన్ స్వీప్ చేసి టీడీపీకి చెక్ పెడతామంటున్నారు. వీటిలో ఆ మూడు నియోజకవర్గాలను మరింత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఆయా నియోజకవర్గాల్లోని ప్రధాన నేతలను ఓడించడం కోసం ముఖ్య నేతలకు బాధ్యతలు అప్పగించారు.

వచ్చే ఎన్నికల్లో మరోసారి అధికారంలోకి రావడమే ధ్యేయంగా పక్కా ప్రణాళికతో వైసీపీ అధినేత జగన్ ముందుకెళ్తున్నారు. 'వై నాట్ 175' అంటూ అన్ని సీట్లలో పాగా వేస్తామని చెబుతున్నారు. దీనికి తగ్గట్టుగానే అభ్యర్థుల ఎంపికను కూడా పకడ్బందీగా చేస్తున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో భారీ మెజారిటీ కూడా సాధించాలనేది వైసీపీ లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలో ఉన్న సీట్లన్నీ ఒక ఎత్తయితే.. ఆ మూడు నియోజకవర్గాలు మరింత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఆ స్థానాల్లో ప్రతిపక్ష అభ్యర్థులను ఓడించడమే కాదు.. భారీ మెజారిటీతో గెలిచేలా టార్గెట్ పెట్టుకున్నారు. ఆ మూడు స్థానాలు కుప్పం, మంగళగిరి, భీమవరం. ఇక్కడ ప్రత్యర్థి పార్టీల అభ్యర్థుల ఓటమి కోసం ముఖ్య నేతలను సైతం రంగంలోకి దించారు. కుప్పం నియోజకవర్గంలో టీడీపీ అధినేత చంద్రబాబును భారీ మెజారిటీతో ఓడించాలని సీఎం జగన్ పట్టుదలగా ఉన్నారు. అందుకే కుప్పంపై సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారు. చంద్రబాబుకు కుప్పంలో సొంత ఇల్లు కూడా లేదని పదేపదే ఎద్దేవా చేస్తూ వచ్చారు. కుప్పం అభివృద్ధికి చంద్రబాబు చేసిందేమీ లేదని చెప్పుకొచ్చారు. ఇప్పటికే కుప్పంలో వైసీపీ తరపున భరత్‌ను చంద్రబాబుపై పోటీకి సిద్ధం చేశారు. స్వయంగా సీఎం జగన్ ఫోకస్ పెట్టడంతో పాటు సీనియర్ మంత్రి పెద్దిరెడ్డికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. చిత్తూరు జిల్లా వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్‌గా ఉన్న పెద్దిరెడ్డి కుప్పంలో గెలుపుపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. చంద్రబాబు హయాంలో కుప్పంకు కనీసం మంచినీరు కూడా ఇవ్వలేకపోయారని..



వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కుప్పం అభివృద్ధి జరిగిందని విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు.

చంద్రబాబు కుమారుడు లోకేష్ పోటీ చేస్తున్న మంగళగిరి స్థానంలో కూడా విజయం సాధించేలా వైసీపీ ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. గత ఎన్నికల్లో ఆళ్ల రామకృష్ణా రెడ్డిపై లోకేష్ ఓటమి పాలయ్యారు. ఈసారి ఆర్కే పార్టీ వీడటంతో గంజి చిరంజీవిని పోటీకి పెట్టారు సీఎం జగన్. బీసీ సామాజికవర్గానికి చెందిన చిరంజీవి.. గతంలో టీడీపీ తరపున పోటీ చేశారు. అయితే నారా లోకేష్‌కు అడ్డుకట్ట వేసి విజయం సాధించేలా చూడాల్సిన బాధ్యతను ఎంపీ విజయసాయిరెడ్డికి అప్పగించారు. ఇప్పటివరకూ గుంటూరు జిల్లా రీజినల్ కోఆర్డినేటర్‌లుగా ఉన్న ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, మర్రి రాజశేఖర్ స్థానంలో విజయసాయిరెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే సాయిరెడ్డి మంగళగిరి పార్టీ నేతలతో పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. ఇంతవరకూ మంగళగిరిలో ఒక్కసారి కూడా టీడీపీ గెలవలేదు. ఈసారి కూడా అవకాశం ఇవ్వొద్దని విజయసాయిరెడ్డి నేతలకు సూచిస్తున్నారు. మరో కీలక స్థానం భీమవరం.. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గత ఎన్నికల్లో భీమవరంతో పాటు గాజువాకలో కూడా పోటీ చేశారు. ఈసారి కూడా భీమవరం నుంచే బరిలో ఉంటారని సమాచారం. అందుకే కొన్నాళ్లుగా ఈ స్థానంపై వైసీపీ దృష్టి పెట్టింది. ఉమ్మడి గోదావరి జిల్లాల వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి భీమవరం స్థానంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇక్కడ వైసీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న గ్రంధి శ్రీనివాస్‌కు మళ్లీ టిక్కెట్ ఇచ్చింది వైసీపీ. పవన్ కళ్యాణ్ సామాజికవర్గం ప్రభావం ఈ నియోజకవర్గంలో ఎక్కువగా ఉంటుంది. అందుకే ఏ మాత్రం తేడా రాకుండా గెలుపు కోసం లెక్కలు వేసుకుంటున్నారు వైసీపీ నేతలు. పవన్‌ను మరోసారి ఓడించడం ద్వారా తమ సత్తా చాటాలని అనుకుంటున్నారు. ఈ మూడు స్థానాల్లో వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లడం ద్వారా రెండు పార్టీల అధ్యక్షులు, టీడీపీ ముఖ్యనేత లోకేష్‌ను ఓడించేలా వైసీపీ అధిష్టానం ముందుకెళ్తోంది. దీంతో వచ్చే ఎన్నికల్లో ఈ మూడు స్థానాలు కీలకం కానున్నాయి.

# ఈఎస్‌ఐ కేసులో అచ్చెన్నాయుడుపై ఛార్జ్‌షీటు

## గవర్నర్ అనుమతి లేదంటూ ఏసిబి కోర్టు తిరస్కరణ

**అమరావతి,ఫిబ్రవరి1(వెలుతురు):** ఈఎస్‌ఐ కేసులో అచ్చెన్నాయుడుపై చార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకునేందుకు ఏసిబి కోర్టు నిరాకరించింది. విజయవాడ ఏసీబీ కోర్టులో చార్జిషీట్ వేసేందుకు సీఐడీ అధికారులు వచ్చారు అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం చార్జిషీట్ వేసేందుకు గవర్నర్ అనుమతి తప్పనిసరి అని న్యాయమూర్తి స్పష్టం చేశారు. చార్జిషీట్ పరిగణలోకి తీసుకోలేమని న్యాయమూర్తి తెలిపారు. అయితే పరిగణలోకి తీసుకోవచ్చని చెప్పిన ఏసీబీ తరపు న్యాయవాదులు వాదించారు. దీనికి సంంధించిన కేసుల్లో తీర్పులు ఏమైనా ఉంటే చూపించాలని న్యాయనూర్తి ఆదేశించారు. తరవాత కేసు విచారణ ఫిబ్రవరి 6వ తేదీకి వాయిదా వేశారు.ఇప్పుడీ అంశం సంచలనంగా మారింది. అచ్చెన్నాయుడు మంత్రిగా ఉన్నప్పుడు ఈఎస్‌ఐ వ్యవహారంలో అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ.. ఆయన స్వగ్రామం నిమ్మాడలో ఆపరేషన్ చేయించుకుని ఉన్న సమయంలో సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. ఇంటి గోడలు దూకి మరీ తెల్లవారుజామున అచ్చెన్నను అరెస్టు చేశారు. ఒక్క నోటీసు ఇస్తే ఆయన వస్తారు. కానీ అదేమీ ఇవ్వకుండా అలా అరెస్టు చేశారని టీడీపీ నేతలు మండిపడ్డారు. తర్వాత ఆయనను రోడ్డు మార్గం ద్వారా ఆయనను గుంటూరు తీసుకెళ్లారు. ఆ తర్వాత కోర్టులో ప్రవేశ పెట్టారు. కోర్టు రిమాండ్ విధించడంతో కరోనా సమయంలోనూ దాదాపుగా రెండున్నర




నెలల పాటు జైల్లో ఉండాల్సి వచ్చింది. ఆ తర్వాత ఆయన బెయిల్ పై విడుదలయ్యారు. 2020 జూన్ 12వ తేదీన అచ్చెన్న స్వగ్రామం నిమ్మాడలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టీడీపీ హయాంలో అచ్చెన్నాయుడు కార్మిక శాఖ మంత్రిగా ఉన్నారు. ఈ కేసులో ఇప్పటికే మాజీ మంత్రి అచ్చెన్నాయుడుతో సహా 12 మందిని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. మొత్తం 19 మందిపై కేసు నమోదు చేశారు. ఈ స్కాంలో రూ.151 కోట్ల మొత్తం చేతులు మారాయని ఏసీబీ అధికారులు ప్రకటించారు. ఇందులో మరో మాజీ మంత్రి పితాని సత్యనారాయణ కూడా నిందితుడిగా ఉన్నట్లు అప్పటి ఏసీబీ జేడీ రవికుమార్ తెలిపారు. కానీ ఆయనను అదుపులోకి తీసుకోలేదు. 2014 నుంచి 2019 మధ్య సాగిన ఈఎస్‌ఐ స్కాంలో మొత్తం రూ.151 కోట్ల మొత్తం అదనపు చెల్లింపులు జరిగినట్లు ఏసీబీ ఇప్పటికే గుర్తించింది. అయితే మొత్తం ఈఎస్‌ఐకి కేటాయించిన రూ.970 కోట్ల బడ్జెలో ఈ మొత్తం ఎలా చేతులు మారిందనే అంశంపై తాజాగా ఏసీబీ మరిన్ని ఆధారాలు సంపాదించిందని అధికారులు ప్రకటించారు. వీటికి మాజీ మంత్రి అచ్చెన్నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని అంటున్నారు. అయితే మూడేళ్లు అయినా ఇంత వరకూ చార్జిషీటు దాఖలు చేయలేదు. ఇప్పుడు చార్జిషీటు దాఖలు చేసేందుకు ప్రయత్నించారు. కానీ కోర్టు పరిగణనలోకి తీసుకునేందుకు అంగీకరించకపోవడం ఏసీబీ అధికారులకు ఇబ్బందికరంగా మారింది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com

# ఇంద్రవెల్లిలో కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం

**మొదటిపేజీ తరువాయి..**

నాగోబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. తర్వాత ఇంద్రవెల్లిలో అమరవీరుల స్మృతి వనానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఇంద్రవెల్లిలో భారీ బహిరంగలో పాల్గొని ప్రసంగిస్తారు. ఇక్కడి నుంచే పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని సీఎం రేవంత్ రెడ్డి పూరించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా



ఇంచార్జి మంత్రి సీతక్క ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సమావేశానికి జిల్లాకు చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు హాజరు కానున్నారు.

ఇంద్రవెల్లి దళిత గిరిజన దండోరా సభ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు నాంది పలికిందని.. అందుకే సీఎం హోదాలో రేవంత్ రెడ్డి మొదటి సభ కూడా మళ్ళీ అక్కడే నిర్వహిస్తున్నామని మంత్రి సీతక్క వెల్లడించారు. గురువారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఇంద్రవెల్లి అమర వీరుల స్మృతి వననానికి సీఎం భూమి పూజ చేస్తారని తెలిపారు. అమరవీరుల కుటుంబాలను అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. ఇక్కడి అభివృద్ధిపై సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. లక్ష మందితో ఇంద్రవెల్లి సభ జరుగుతుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. కాగా.. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజల్లోకి వెళ్లేందుకు కాంగ్రెస్ పలు కార్యక్రమాలు చేపట్టింది. అందులో భాగంగా ఫిబ్రవరి 2న ఇంద్రవెల్లిలో కాంగ్రెస్ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించింది. ఇంద్రవెల్లి నుంచే పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అప్పట్లో రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ అయ్యాక 2021 ఆగస్టు 9న ఇంద్రవెల్లిలో దళిత గిరిజన దండోరా సభను నిర్వహించిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే సెంటిమెంట్‌తో లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని ఇంద్రవెల్లి నుంచే ప్రారంభించాలని సీఎం రేవంత్ నిర్ణయించారు. ఇంద్రవెల్లి బహిరంగ సభను విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ పిలుపునిచ్చారు. మరోవైపు ఇంద్రవెల్లి బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి

### నాగోబాను దర్శించుకోబోతున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి

ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా.. నేతల కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతోంది. నాగోబా జాతర మేస్రం వంశీయుల (గిరిజనుల) అతి పెద్ద పండుగ. నాగోబా జాతర వేళలో ఆదివాసీలే కాదు ఆదివాసీయేతరులు కూడా పెద్ద ఎత్తున దర్శనం చేసుకుంటారు. నేతలు సైతం భక్తి శ్రద్దలతో నాగోబాకు మొక్కులు చెల్లించుకుంటారు. అలా మొక్కులు చెల్లించుకుని, దర్శించుకున్న వారిలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి ముందు వరుసలో నిలిచారు. తాజాగా సీఎం హోదాలో తొలి తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి దర్శించుకోబోతున్నారు. కెసిఆర్ సిఎంగా ఉండగా నాగోబాను దర్శించుకోలేక పోయారు. తెలంగాణ రాష్ట్ర పండగగా కొనసాగుతున్న నాగోబాకు తొలి తెలంగాణ ముఖ్యమంత్రిగా ఫిబ్రవరి 2 న రేవంత్ రెడ్డి రాబోతున్నారు. రేవంత్ రెడ్డి తొలిసారిగా ఎంపీ పదవిలో కొనసాగిన సమయంలో.. 2021 ఏప్రిల్ 20న ఇంద్రవెల్లి మండలానికి వచ్చి నాగోబాను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆ తరువాత ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపాన్ని సందర్శించి నివాళులర్పించారు. పీసీసీ అధ్యక్షుడిగా నియమితులయ్యాక.. అదే ఏడాది 9 ఆగస్టు 2021న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంద్రవెల్లిలో నిర్వహించిన 'దళిత-గిరిజన' దండోరా భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. మరుసటి ఏడాది 29 జనవరి 2022న నాగోబాను ముచ్చటగా మూడవసారి దర్శించుకున్నారు. ఆ సమయంలో మరొసారి నాగోబా కు మీరు రావాలని.. ముఖ్యమంత్రిహోదాలో మా దైవాన్ని దర్శించుకోవాలని.. ఆ సమయం దగ్గరలోనే ఉందని.. మెస్రం వంశస్థులు ఆశీస్సులు అందించడం.. సరిగ్గా రెండేళ్లకు ఆ కల నెరవేర దంతో తొలి తెలంగాణ ముఖ్యమంత్రిగా నాగోబాను సీఎం రేవంత్ రెడ్డి దర్శించుకోబోతున్నారు. పీసీసీ ఛీఫ్‌గా నాగోబాను దర్శించుకున్న సమయంలో నాగోబా మురాడి దేవాలయ అభివృద్ధి కోసం సొంతంగా నిధులు అందజేస్తానని వారికి హామీ ఇచ్చారు. రూ.40 లక్షలు మేస్రం వంశీయులకు అందజేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ముచ్చటగా నాలుగోసారి సీఎం హోదాలో తొలిసారి రేవంత్ రెడ్డి నాగోబా ఆలయాన్ని దర్శించుకోబోతున్నారు. అందుకు అన్ని ఏర్పాట్లు చేశారు అధికారులు. ముఖ్యమంత్రి తొలి పర్యటన కావడం.. ఛలో ఇంద్రవెల్లి పేరిట విజయభేరి భారీ బహిరంగ సభ నిర్వహించనుండటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో కొండత ఉత్సాహం కనిపిస్తోంది. నాగోబాను దర్శించుకున్న ముఖ్యమంత్రుల్లో ముగ్గురు ముఖ్యమంత్రులు ఉమ్మడి రాష్ట్రాన్ని ఏలిన దిగ్గజ నేతలే కావడం విశేషం. మొట్టమొదటిసారి 1995లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామరావు నాగోబా ను దర్శించుకున్నారు. ఆ సమయంలో నాగోబా ఆలయం శిధిలావస్థలో ఉండటంతో ఆలయ అభివృద్ధికి కోటి రూపాయల నిధులను అభివృద్ధి కోసం విడుదల చేశారు. ఆరేళ్ల తర్వాత 2001లో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా కెస్లాపూర్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించారు. ఆదివాసీ గిరిజనుల ప్రగతి కోసం పలు సంక్షేమ పథకాలను నాగోబా నుండే ప్రారంభించారు. మరో ఆరేళ్ల తర్వాత 2006లో పల్లెబాట కార్యక్రమంలో భాగంగా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి ముచ్చటగా మూడవ ముఖ్యమంత్రిగా నాగోబాను దర్శించుకున్నారు. కెస్లాపూర్, ఇంద్రవెల్లిలో పర్యటించి రైతుల కోసం సాగునీటి పథకాలు మంజూరు చేశారు. ఆ తర్వాత 2014లో తెలంగాణ ఏర్పాటైన తర్వాత మొట్టమొదటి సారిగా దశాబ్దం తర్వాత తొలి ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి రానున్నారు.



## ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణస్వీకారం

**మొదటిపేజీ తరువాయి..**

అయితే తుంటి ఎముక శస్త్ర చికిత్స కారణంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం ఆలస్యమైంది. ఈరోజు గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణం చేశారు. మధ్యాహ్నం 12 తర్వాత అసెంబ్లీకి చేరుకున్న కేసీఆర్.. ముందుగా అసెంబ్లీలోని ఎల్‌ఓపీ కార్యాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆపై స్పీకర్ ఛాంబర్‌కు చేరుకుని ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. కేసీఆర్ ప్రమాణ స్వీకారానికి రావాల్సిందిగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలు అందరూ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కూడా ప్రమాణస్వీకారంలో పాల్గొన్నారు. కాగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక నిర్వహించిన తొలి అసెంబ్లీ సమావేశాల్లో కొత్తగా ఎన్నికైన వారు ఎమ్మెల్యేలుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే తుంటి ఎముక ఫ్యాక్చర్ కారణంగా కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయలేదు. గతేడాది డిసెంబర్‌లో ఫాంహౌస్‌లోని బాత్రూమ్‌లో జారిపడిన కేసీఆర్‌కు తుంటి ఎముక విరిగింది. దీంతో ఆయనకు వైద్యులు తుంటి ఎముక శస్త్ర చికిత్స చేశారు. కొద్దిరోజుల పాటు చికిత్స అనంతరం కేసీఆర్ డిశ్చార్జ్ అయ్యారు. ఆ తరువాత ఇంటిలోనే మాజీ ముఖ్యమంత్రి విశ్రాంతి తీసుకున్నారు. తుంటి ఆపరేషన్ తర్వాత కేసీఆర్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు.

## నిరాశజనకంగా మోడీ బడ్జెట్

**మొదటిపేజీ తరువాయి..**

అలాగే ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోవటానికి ఎటువంటి ప్రణాళిక లేదని ఎద్దేవా చేశారు. దేశ భవిష్యత్తును నిర్మించడానికి కేంద్రానికి ఎలాంటి రోడ్‌మ్యాప్ లేదని అన్నారు. మరోవైపు దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలను పరిష్కరించేందుకు ఈ కేంద్ర బడ్జెట్ ప్రయత్నించడం లేదని కేరళ సీఎం పినరయి విజయన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో మధ్యంతర బడ్జెట్‌పై డీఎంకే ఎంపీ తిరుచ్చి శివ మాట్లాడుతూ బడ్జెట్లో ప్రత్యేకత ఏమీ లేదన్నారు. మెరుగైన భవిష్యత్తుకు సంబంధించి ఎలాంటి వాగ్దానాలు కనిపించడం లేదని చెప్పారు. వచ్చే పూర్తి బ్జడెట్ కోసం తాము ఎదురుచూస్తున్నామని, అయితే దానిని భారత్ కూటమి సమర్పిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ మధ్యంతర బ్జడెట్‌ను డల్‌గా అభివర్ణించారు. ఈ బడ్జెట్ ఎక్కడుంది ఏదైనా ప్రకటన ఉందా అని ప్రశ్నించారు. ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఏదైనా ప్రయత్నం ఉందా? విదేశీ రుణాన్ని తగ్గించుకోవడానికి ఏమైనా పరిష్కారాలు ఉన్నాయా? ద్రవ్యోల్బణం, నిరుద్యోగం గురించి ఏమైనా చెప్పారా? అంటూ ప్రశ్నలు సంధించారు. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే, రైతులు, కార్మికులు, యువత, మహిళల గురించి మాట్లాడే భారత బ్జడెట్ వస్తుందని తాము తీసుకొస్తామని హామీ ఇచ్చారు. మధ్యంతర బడ్జెట్ పేరుతో మోదీ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల లాలీపాప్ ఇచ్చిందని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి నీలభ్ శుక్లా మండిపడ్డారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి సమస్యల పరిష్కారానికి ఎలాంటి బ్లూప్రింట్‌ను సమర్పించని ఈ బడ్జెట్ ప్రభుత్వానికి ఇష్టమైన పారిశ్రామికవేత్తలకు మాత్రమే ప్రయోజనం చేకూరుస్తుందన్నారు.

## ఇది వృద్ధిరేటు ఆధారిత బడ్జెట్

**మొదటిపేజీ తరువాయి..**

చేస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా నిలపడానికి హామీ ఇస్తోందని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆశాజనకంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ కితాబిచ్చారు. కేంద్ర బడ్జెట్ మెరుగ్గా ఉందని స్వాగతిస్తూ ఎన్నో ఉపాధి అవకాశాలకు ఇది ఊతమిస్తుందని స్వాగతించారు. వృద్ధి ఆధారిత బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. ఇక భారత్‌ను 2047 నాటికి వికసిత భారత్‌గా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు నరేంద్ర మోదీ సర్కార్ చిట్ట చివరి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆమె పార్లమెంట్‌లో మాట్లాడుతూ.. దేశ ప్రజల సగటు ఆదాయం 50 శాతం పెరిగిందని అన్నారు. గడిచిన పదేళ్లలో మహిళల సాధికారత పెరిగిందన్నారు. ట్రిపుల్ తలాక్‌ను చట్టరీత్యా నేరం చేశామన్నారు. ప్రభుత్వ స్కీమ్ కింద 70 శాతం మంది మహిళలకు ఇండ్లు అందజేసినట్లు చెప్పారు. అన్ని రకాల మౌలిక సదుపాయాల్ని రికార్డు సమయంలో క్రియేట్ చేస్తున్నట్లు తెలిపారు. భారత అభివృద్ధిలో దేశంలోని అన్ని ప్రాంతాలు భాగస్వామ్యం అవుతున్నాయన్నారు. వన్ నేషన్ వన్ మార్కెట్ వల్ల ద్రవ్యోల్బణం అదుపులో ఉందన్నారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం మహిళల సంఖ్య పెరిగిందన్నారు. 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడినట్లు ఆమె వెల్లడించారు.

## పర్యాటకంగా లక్షద్వీప్ అభివృద్ధి

**మొదటిపేజీ తరువాయి..**

ప్రోత్సహిస్తామని ఆమె తెలిపారు. టూరిస్ట్ హబ్ గా లక్షద్వీప్ ను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. లక్షద్వీప్ లో టూరిజం అభివృద్ధికి మౌళిక వసతులను పెంచనున్నట్లు చెప్పారామె. టూరిజాన్ని ప్రమోట్ చేసేందుకు వడ్డీలేని రుణాలు ఇస్తామన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు అయోధ్యలో రామాలయం నిర్మించామని చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారతే ప్రధాని మోదీ లక్ష్యమన్నారు. దేశంలో పౌర విమానయాన రంగాన్ని బలోపేతం చేస్తున్నామని..1000 కొత్త విమానాల కొనుగోలుకు ఆర్డర్ కూడా ఇచ్చామని ఆమె తెలిపారు. దేశంలోని మరిన్ని నగరాలకు మెట్రో రైళ్లు విస్తరించనున్నట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా కొత్త రోడ్, రైలు కారిడార్లను అందుబాటులోకి తెస్తున్నామని.. మూడు మేజర్ రైల్వే కారిడార్ల నిర్మాణం జరుగుతుందని మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. దేశంలో పర్యాటక కేంద్రాల అభివృద్ధిని వేగవంతం చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పర్యాటక రంగంలో అభివృద్ధి వేగవంతమవుతోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ క్రమంలో టైర్ 2, టైర్ 3 నగరాలను విమానాల ద్వారా అనుసంధానిస్తామని తెలిపారు. దీంతోపాటు లక్షద్వీప్‌లో కొత్త ప్రాజెక్టులు ప్రారంభమవుతాయని అన్నారు. భారతీయులు పెద్ద సంఖ్యలో వెళ్లే ద్వీప సమూహ దేశమైన మాల్దీవులతో దౌత్యపరమైన వివాదం తర్వాత చాలా మంది భారతీయులు లక్షద్వీప్‌ను ప్రత్యామ్నాయ గమ్యస్థానంగా చూస్తున్నారని గుర్తు చేశారు. ఈ క్రమంలో పర్యాటక రంగంలో విదేశీ పెట్టుబడులను ప్రోత్సహిస్తామన్నారు. 75 వేల కోట్ల రుణాన్ని వడ్డీ లేకుండా ఇచ్చామని ప్రస్తావించారు. ఎఫ్‌డీఐలు కూడా 2014 నుంచి 2023కి భారీగా పెరిగాయని అన్నారు.జీవ ఇంధనం కోసం ప్రత్యేక పథకాన్ని తీసుకొచ్చామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రజా రవాణా కోసం ఈ వాహనాలు అందుబాటులోకి వస్తాయి. రైల్వే సముద్ర మార్గాన్ని అనుసంధానం చేయడంపై కూడా దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో పూర్తి బ్జడెట్ జూలైలో వస్తుందని నిర్మల వెల్లడించారు. అభివృద్ధి చెందిన భారతదేశానికి సంబంధించిన రోడ్‌మ్యాప్‌ను ఇందులో ప్రదర్శించనున్నారు. మౌలిక సదుపాయాల కోసం 11 శాతం ఎక్కువగా ఖర్చు చేయనున్నారు. జనాభా పెరుగుదలపై కమిటీని ఏర్పాటు చేశారు.

## వృద్ధిని పెంచడానికి ఆర్థిక సంస్కరణలు అమలు

**మొదటిపేజీ తరువాయి..**

సీతారామన్ గురువారం పార్లమెంట్‌లో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్. కేంద్ర బడ్జెట్‌లో వివిధ శాఖలు, పథకాలకు కేటాయింపులు చేశారు. బడ్జెట్ పరిమాణం మొత్తం రూ.47.66లక్షల కోట్లు కాగా.. వివిధ మార్గాల ద్వారా ఆదాయం రూ.30.80లక్షల కోట్లుగా అంచనా వేశారు. బ్జడెట్ ప్రసంగం సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ గత 10 ఏళ్లలో ఆర్థిక వ్యవస్థలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోనే ఇది సాధ్యమైందన్నారు. ఆయన ప్రధాని అయ్యాక ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయని.. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ మంత్రంతో ప్రభుత్వం సవాళ్లను ఎదుర్కొన్నట్లు వివరించారు.


బడ్జెట్‌లో వివిధ శాఖలు.. పథకాలకు కేటాయింపుల ఇలా.. ఉన్నాయి.

- మౌలిక వసతుల రంగానికి రూ.11.11లక్షల కోట్లు
- రక్షణశాఖకు రూ.6.2లక్షల కోట్లు
- రైల్వే శాఖకు రూ.2.55లక్షల కోట్లు
- హోంశాఖకు రూ.2.03లక్షల కోట్లు
- వ్యవసాయం, రైతుల సంక్షేమానికి రూ.1.27లక్షల కోట్లు
- గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.1.77లక్షల కోట్లు
- ఉపరితల రవాణా, జాతీయ రహదారుల నిర్మాణానికి రూ.2.78లక్షలకోట్లు
- ఆహారం, ప్రజాపంపిణీ వ్యవస్థకు రూ.2.13లక్షల కోట్లు
- రసాయనాలు, ఎరువుల కోసం రూ.1.68లక్షలకోట్లు
- కమ్యూనికేషన్ రంగానికి రూ.1.37లక్షలకోట్లు
- గ్రామీణ ఉపాధిహామీ పథకానికి రూ.86వేలకోట్లు
- ఆయుష్మాన్ భారత్ పథకానికి రూ.7500కోట్లు
- పారిశ్రామిక ప్రోత్సాహకాలకు రూ.6,200కోట్లు
- సెమీ కండక్టర్లు, డిస్‌ప్లే ఎకో వ్యవస్థల తయారీకి రూ.6,903కోట్లు
- సోలార్ విద్యుత్ గ్రిడ్‌కు రూ.8500కోట్లు
- గ్రీన్ హైడ్రోజన్‌కు రూ.600కోట్లు

## కృష్ణా బోర్డు పరిధిలోకి ప్రాజెక్టుల ఆపరేషన్

### అంగీకరించిన ఉభయ తెలుగు రాష్ట్రాలు

హైదరాబాద్,ఫిబ్రవరి1(వెలుతురు): కృష్ణా బోర్డు పరిధిలోకి ప్రాజెక్టుల ఆపరేషన్‌కు ఏపీ, తెలంగాణ అంగీకారం తెలిపాయి. హైదరాబాద్‌లో కృష్ణా రివర్ బోర్డు సమావేశం గురువారం జరిగింది. అనంతరం మీడియాతో ఏపీఈఎన్‌సీ నారాయణరెడ్డి మాట్లాడుతూ, బోర్డు పరిధిలో మొత్తం 15 కాంపోనెంట్స్‌లో 9 తెలంగాణ, 6 ఆంధ్రప్రదేశ్‌వి ఉన్నాయని, కృష్ణా బోర్డుకు ప్రాజెక్టుల అప్పగింత పై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. 'ఆపరేషన్ కోసం ఇరు రాష్ట్రాల నుంచి స్టాఫ్ కేటాయింపు ఉంటుంది. వాటర్ కేటాయింపులపై త్రిసభ్య కమిటీ దే తుది నిర్ణయం. ప్రాజెక్టుల ఆపరేషనల్ ప్రోటోకాల్ త్రిసభ్య కమిటీ అప్పుడున్న పరిస్థితుల్లో తీసుకుంటారు. లెఫ్ట్ మెన్ కెనాల్ నుంచి రెండు టీఎంసీ, మార్చిలో రైట్ మెన్ కెనాల్ నుంచి మూడు టీఎంసీలు ఏపీకి విడుదలకు ఒప్పుకున్నారన్నారు. ఏప్రిల్ ఐదు టీఎంసీ లు ఏపీకి ముందుగానే ఉన్నాయి. ప్రాజెక్టుల ఆపరేషన్ కోసం తెలంగాణ ఒప్పుకుందని నారాయణరెడ్డి వెల్లడించారు. తెలంగాణ ఈఎన్‌సీ మురళీధర్ మాట్లాడుతూ, ప్రాజెక్టుల ఆపరేటింగ్ అంతా కేఆర్ఎంబీకి ఇచ్చామని, పవర్ స్టేషన్స్‌పై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. నాగార్జున సాగర్ తెలంగాణ, శ్రీశైలం ఏపీ చూసుకుంటుంది. ప్రాజెక్టులన్నీ ఇక నుంచి బోర్డు పరిధిలో నడుస్తాయి. మా డిమాండ్స్ అన్ని కేంద్రానికి లేఖలు రాశాం. ఇంకా అక్కడ నుంచి నిర్ణయం రాలేదు' అని ఆయన పేర్కొన్నారు. 'నీటి వాటాల పంపకంపై త్రిసభ్య కమిటీనే నిర్ణయం తీసుకుంటుంది. ప్రాజెక్టుల వద్ద భద్రత అనేది పరిస్థితిని బట్టి బోర్డు కనుసన్నల్లో జరుగుతుంది. కేఆర్ఎంబీ పరిధిలో ఉన్న 15 హౌలటెట్స్ బోర్డు పరిధిలోకి




వెళ్తాయి. ప్రాజెక్టులను పూర్తిగా అప్పగించలేదు ఆపరేషనల్, నీటి విడుదల బోర్డు చూసుకుంటుంది. సీఆర్‌పీఎఫ్ సైతం కృష్ణా బోర్డు పరిధిలోనే ఉంటాయి. నిర్వహణ కోసం స్టాఫ్ కేటాయింపు 40: 45 కావాలని అడుగుతున్నారు' అని మురళీధర్ వివరించారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నిర్వహణకు కేబీఆర్ఎంబీకి అప్పగిస్తూ ఏపీ, తెలంగాణ అంగీకరించాయి. ఈఎన్‌సీ మురళీధర్ మాట్లాడుతూ ప్రాజెక్టుల ఆపరేటింగ్ అంతా కేఆర్ఎంబీకి ఇచ్చినట్లు తెలిపారు. పవర్ స్టేషన్స్‌పై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. నాగార్జున సాగర్ తెలంగాణ, శ్రీశైలం ఏపీ చూసుకుంటుందని, ప్రాజెక్టులన్నీ ఇక నుంచి బోర్డు పరిధిలో నడుస్తాయని తెలిపారు. ప్రాజెక్టుల వద్ద భద్రత అనేది పరిస్థితిని బట్టి బోర్డు కనుసన్నల్లో జరుగుతుందన్నారు. కేఈఆర్ఎంబీ పరిధిలో ఉన్న 15 ప్రాజెక్టులన్నీ బోర్డు పరిధిలోకి వెళ్తాయన్నారు. ప్రాజెక్టులను పూర్తిగా అప్పగించలేదని.. ఆపరేషనల్, నీటి విడుదల బోర్డు చూసుకుంటుందన్నారు. సీఆర్‌పీఎఫ్ సైతం కృష్ణా బోర్డు పరిధిలోనే ఉంటాయన్నారు. నిర్వహణ కోసం సిబ్బందిని కేటాయింపు 40: 45 కావాలని కోరుతున్నట్లు తెలిపారు.

# ప్రజల సంక్షేమమే... బడ్జెట్ లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..**

ఎప్పటికప్పుడు పెంచుతున్నాం. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించారు.

పీఎం స్వానిధి ద్వారా 78 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు మంజూరు చేశాం. మరో 2.3 లక్షల మందికి కొత్త రుణాలు ఇవ్వనున్నాం. ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా జన్ ధన్ ఖాతాలకు రూ.34 లక్షల కోట్లు బదిలీ చేశాం. దీనివల్ల ప్రభుత్వానికి రూ.2.7లక్షల కోట్లు ఆదా అయ్యింది. స్కిల్ ఇండియా మిషన్ కింద 1.4 కోట్ల యువకులకు నైపుణ్య శిక్షణ అందించాం. పీఎం ముద్ర యోజన కింద రూ.22.5 లక్షల కోట్లు విలువ చేసే 43 కోట్ల రుణాలను మంజూరు చేశామని నిర్మల అన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా ఏటా 11.8 కోట్ల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సాయం అందిస్తున్నాం. పీఎం ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోంది. జాతీయ విద్యా విధానం ద్వారా అనేక మార్పులు తీసుకొచ్చాం. 3000 ఐటీఐలు, ఏడు ఐఐటీలు, 16 ఐఐఐటీలు, 15 ఎయిమ్స్‌లు, 390 విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేశాం. గత పదేళ్లలో ఉన్నత విద్యలో మహిళల నమోదు 28 శాతం పెరిగిందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను సంఘటితపర్చడానికి డిజిటల్ ఇండియా చాలా కీలకం. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడింది. మూలధన పెట్టుబడులకు 'గిఫ్ట్' ఒక ప్రధాన మార్గంగా అవతరించింది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చింది. సామరస్యంతో కూడిన ప్రకృతి, ఆధునిక మౌలిక సదుపాయాలే వికసిత్ భారత్ విజన్. ఆశావహ జిల్లాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సాయం అందిస్తుంది. భారత వృద్ధి పథంలో తూర్పు భాగంలోని రాష్ట్రాలు కీలక పాత్ర పోషించేలా కృషి చేస్తాం' అని సీతారామన్ తన బ్జడెట్ ప్రసంగంలో వెల్లడించారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే తమ లక్ష్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇటీవల భారత ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పులు వచ్చాయి. 2014లో ప్రధాని మోదీ అధికారం చేపట్టినప్పుడు అనేక సవాళ్లు ఎదురయ్యాయి. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించారు. అన్ని వర్గాలు, ప్రజలందరి సమ్మిళిత వృద్ధి, అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. 2047 నాటికి భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతాం.' అని పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బ్జడెట్‌ను రూపొందించడం జరిగిందన్నారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న ఆర్థిక మంత్రి.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయన్నారు. కరోనా సంక్షోభాన్ని దేశం అధిగమించిందని చెప్పారు. పాలనలో పారదర్శకత తీసుకువచ్చామన్నారు. చిన్న బ్జడెట్‌పై భారీగా అంచనాలు ఉన్నాయని, అన్నివర్గాల ప్రజల సంక్షేమమే బడ్జెట్ లక్ష్యం అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన నూతన సంస్కరణలతో కొత్త పారిశ్రామిక వేత్తలు పుట్టుకొచ్చారని అన్నారు.

పదేళ్లలో ఇళ్ల నిర్మాణానికి ఎంతో కృషిచేశామని చెప్పారు నిర్మలా సీతారామన్. పదేళ్లలో దేశ ఆర్థికస్థితి ఉన్నతస్థాయికి చేరుకుందన్నారు. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందని, సబ్ కా సాత్, సబ్ కా వికాస్ లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం సమ్మిళిత వృద్ధి ఆలోచనా విధానం గ్రామ స్థాయికి చేరి సక్సెస్ అయ్యిందన్నారు. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పారు. గతంలో సామాజిక న్యాయం అనేది



రాజకీయ నినాదదంగా ఉండేదని, ఇప్పుడు తమ ప్రభుత్వంలో సామాజిక న్యాయం అనేది పనితీరుగా మారిందన్నారు. పేద మహిళ, యువత, అన్నదాతల ఆశలు, ఆకాంక్షలు, సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చామని చెప్పుకొచ్చారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. పేదరికం నుంచి పదేళ్లలో 25 కోట్ల మందికి విముక్తి కల్పించామన్నారు. జన్‌ధన్ అకౌంట్ల ద్వారా రూ. 34 లక్షల కోట్లు అందించామన్నారు.అన్నదాతల సంక్షేమం కోసం 11.8 కోట్ల మందికి ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. 4 కోట్ల మంది రైతులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నామని వెల్లడించారు. 2014లో దేశం ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్న పరిస్థితుల నుంచి ఇప్పుడు ఎంతో మార్పు వచ్చిందన్నారు. సంస్కరణల పథంలో ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందన్నారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్' అనే ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ విజన్ గురించి వివరించారు. గత 10 సంవత్సరాలుగా పరివర్తన కాలం వచ్చిందని, భారత ఆర్థిక వ్యవస్థ చాలా వేగంగా పురోగమిస్తోందని అన్నారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. ఇటీవలి కాలంలో భారత ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పులు కనిపిస్తున్నాయని మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. 2014లో ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చాక ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి. ఆర్థిక వ్యవస్థ పటిష్టం కావడానికి, ఉపాధి పొందేందుకు వీలుగా ప్రజల ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించారు. సమ్మిళిత అభివృద్ధిపైనే ప్రభుత్వం దృష్టి సారించి, అన్ని వర్గాలకు, ప్రజలందరికీ అభివృద్ధి అనే చర్చ జరుగుతోంది. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతామన్నారు ఆర్థిక మంత్రి. 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేయడం లో మోదీ ప్రభుత్వం విజయవంతమైందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రభుత్వం సమ్మిళిత అభివృద్ధిపై దృష్టి సారించింది. పేదలు, మహిళలు, యువత, రైతుల సాధికారతపై మోదీ సర్కార్ దృష్టి పెడుతోందన్నారు. 4 కోట్ల మంది రైతులకు ఫసల్ ఇన్సూరెన్స్ స్కీమ్ ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. 78 లక్షల మంది విక్రేతలకు పీఎం స్వానిధి పథకం కింద సహాయం అందించడం జరిగిందన్నారు. జన్ ధన్ ద్వారా నేరుగా రూ.34 లక్షల కోట్ల నగదు బదిలీ అయిందన్నారు నిర్మలా సీతారామన్. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా 11.8 కోట్ల మంది రైతులకు ప్రభుత్వ సహాయం అందించామని, కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామని ఆర్థిక మంత్రి తెలిపారు. దేశంలోని అన్నదాత ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్నారు. ప్రధానమంత్రి ఫసల్ యోజన ప్రయోజనం 4 కోట్ల మంది రైతులకు అందించడం జరుగుతుంది. 300 యూనివర్సిటీలు స్థాపించి మూడో వంతు మహిళలకు రిజర్వేషన్ కల్పించామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. దేశ ప్రజలు భవిష్యత్తు వైపు చూస్తున్నారని నిర్మలా సీతారామన్ అన్నారు. మోదీ సర్కార్ పట్ల ఆశాజనకంగా ఉన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ముందుకు సాగుతున్నాం. ఆర్థిక వ్యవస్థలో సానుకూల మార్పులు కనిపిస్తున్నాయి. సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రతి ఇంటికి నీరు, అందరికీ విద్యుత్, గ్యాస్, ఆర్థిక సేవలు, బ్యాంకు ఖాతాలు తెరిపించేందుకు మా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఆహార ధాన్యాల సమస్యలను పరిష్కరించామని, 80 కోట్ల మందికి ఉచితంగా ఆహార ధాన్యాలు అందించామని ఆర్థిక మంత్రి తెలిపారు. ప్రాథమిక అవసరాలు నెరవేరాయి. దీని కారణంగా గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆదాయం పెరిగింది. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది, ప్రజలకు సాధికారత కల్పించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు.